అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 11-3-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 11 | Published from Karimnagar , Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

ఈడీకి మరిన్ని అధికారాలు

కొత్త నిబంధనలతో రెండు నోటిఫికేషన్లు జారీ

- రాజకీయ ప్రముఖులు, ఎన్జీవో సంస్థల 'నిర్వచనం'లో మార్పులు
- ఎప్పుడు కావాలంటే అప్పుడు..ఈడీకి సమాచారం
- సార్వత్రిక ఎన్నికలకు ముందు తాజా ఉత్తర్వులపై సర్వత్రా అనుమానాలు



న్యూఢిల్లీ : 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మోడీ సర్కార్ 'కేంద్ర దర్యాప్తు సంస్థ'లకు మరిన్ని అధికారాల్ని కట్టబెట్టింది. 'మనీ...5లో

తగ్గేదేలేదు..

ఈ దీక్ష ఆరంభం మాత్రమే

- దేశ వ్యాప్త ఉద్యమాలు చేస్తాం : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- మహిళలకు భాగస్వామ్యం లేకపోతే సమాజం ముందుకుపోదు : ఏచూరి



న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ల కోసం ఈ నిరాహార దీక్ష ఆరంభం మాత్రమేననీ, ఇకపై దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో పూర్తిస్థాయి మెజార్టీలో ఉన్న బీజేపీ సర్కార్ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టంగా తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరాహార దీక్షకు వచ్చిన మహిళల సంతకాలను సేకరించామనీ, సంతకాలతో కూడిన లేఖను ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి పంపిస్తామని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడిక్కడ జంతర్ మంతర్‌లో భారత జాగృతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవిత నిరాహారదీక్ష చేపట్టారు. ఉదయం 10:30 లకు జాతీయగీతంతో ప్రారంభమైన ఈ దీక్ష, సాయంత్రం 4 గంటలకు ముగిసింది. కవిత దీక్షను సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రారంభించగా, సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, బీఆర్ఎస్ ఎంపీ కె. కేశవరావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ 'ధరణిలో సగం, ఆకాశంలో సగం, అవకాశంలో సగం' అనేదే తమ నినాదమని అన్నారు. రాజకీయ క్షేత్రంలోనూ మహిళలకు భాగస్వామ్యం కోసం 33 శాతం రిజర్వేషన్లు తీసుకురావల్సి ఉందన్నారు. 1996 అప్పటి ప్రధాని దేవెగౌడ హయాంలో మహిళా బిల్లు పెట్టినా, అది చట్టం రూపం దాల్చలేదన్నారు. ఆ తరువాత మహిళా బిల్లు ఆమోదం కోసం అనేక పార్టీల మహిళా నేతలు ప్రయత్నాలు చేశారన్నారు. అందులో బృందాకరత్, సోనియా గాంధీ, జయంతి నటరాజన్, సుష్మా స్వరాజ్ ఇతర మహిళా నేతలు ఉన్నారనీ, వారు చేసిన పోరాటానికి సెల్యూట్ చేస్తున్నట్టు చెప్పారు. నాడు వారు చేసిన ప్రయత్నమే, నేడు మహిళా రిజర్వేషన్ల బిల్లు పోరాట పరంపరగా కొనసాగుతుందన్నారు.

మహిళా రిజర్వేషన్ల అంశం ఒక రాష్ట్రానికి సంబంధించినది కాదనీ, ఇది దేశానికి సంబంధించిన...2లో



ముందస్తు లేదు

షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు

- సర్వేలన్నీ మనకే అనుకూలం
- కొందరు ఎమ్మెల్యేల పనితీరు బాలేదు
- దళితబంధు నిధులు కాజేశారు..ఫిర్యాదులు అందాయి
- తీరు మార్చుకోండి..లేకుంటే మిమ్మల్నే మార్చాల్సి వస్తుంది
- కవితకు ఈడీ నోటీసు..భయపడేది లేదు
- న్యాయపోరాటం చేస్తాం
- బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

"రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఉండవు. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. సర్వేలన్నీ మనకే అనుకూలంగా ఉన్నాయి. కొందరు ఎమ్మెల్యేల వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తున్నది. వారు పద్ధతి మార్చుకోకుంటే, వచ్చే ఎన్నికలకు వారినే మార్చాల్సి ఉంటుంది. ఎమ్మెల్సీ కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ నోటీసులు రాజకీయ వేధింపుల్లో భాగంగా ఇచ్చినవే. ఎక్కడా బెదిరేది లేదు. అరెస్టు చేస్తే చేయనివ్వండి. న్యాయపోరాటం చేస్తాం" అని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అన్నారు. ఆయన అధ్యక్షతన శుక్రవారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది డిసెంబరులోపు అసెంబ్లీ ఎన్నికలు పూర్తి కావాల్సి ఉందనీ, ఈ నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా పార్టీ నేతలు, కార్యకర్తలు వ్యవహరించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా త్వరలో వరంగల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 103 సీట్లు వస్తాయని సర్వేలు చెబుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. 99 శాతం మంది సిట్టింగులకే మళ్లీ టికెట్లు ఇస్తామని చెప్పారు. పథకాల అమలు ప్రక్రియపై ఇంటెలిజెన్స్ నిఘా ఉందనీ, ఎవరైనా తప్పు చేస్తే టికెట్లు ఇవ్వబోనని హెచ్చరించారు. ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో కొందరు నేతలు, ఎమ్మెల్యేలపై ఆరోపణలు ఉన్నాయనీ, వారివల్ల పార్టీకి చెడ్డపేరు వస్తున్నదని హెచ్చరించారు. ఇప్పటికైనా తప్పులు చేసే ప్రజాప్రతినిధులు తమ పద్ధతి మార్చుకోవాలని హితవు చెప్పారు. కొందరు ప్రజాప్రతినిధులు దళితబంధు నిధులు కాజేసినట్టు తనకు ఫిర్యాదులు...2లో



కొత్త సచివాలయానికి కేసీఆర్

- పనుల పరిశీలన
- సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం
- అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపం సందర్శన

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, తెలంగాణ అమరవీరుల జ్యోతి నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు పరిశీలించారు. శుక్రవారం తొలుత సచివాలయానికి చేరుకున్న సీఎం...2లో

జిన్‌పింగ్‌కు మూడోసారి

అధ్యక్ష బాధ్యతలు

చైనా పార్లమెంట్ ఆమోదముద్ర



న్యూఢిల్లీ : చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. మూడోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టారు. మరో ఐదేండ్లపాటు జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ చైనా పార్లమెంట్ శుక్రవారం ఏకగ్రీవంగా తీర్మానించింది. గతేడాది అక్టోబరులో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) కాంగ్రెస్ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో 69ఏండ్ల జిన్‌పింగ్‌ను మరోసారి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. సీపీసీ వ్యవస్థాపకుడు మావో తర్వాత...5లో

గిరిజనులను గెంటేసేందుకే బీజేపీ కుట్ర..

అపాయంగా అటవీ పరిరక్షణ చట్టం -2022 నియమాలు

గుండుగుత్తుగా కార్పొరేట్లకు అడవులపై హక్కులు కల్పించడానికి మోడీ ప్రభుత్వం కుట్ర. వెయ్యి హెక్టార్లకు పైగా అటవీ భూమిని అటవీయేతర భూమిగా మార్చటానికి నిర్ణయం. అటవీ భూమిని ఇతర అవసరాలకు మళ్ళించాలంటే అటవీ హక్కుల గుర్తింపు చట్టం కింద అటవీ హక్కులను సంపూర్ణంగా అమలు జరపాలని 2009లో కేంద్ర ప్రభుత్వ అటవీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గ దర్శకాల్లో పేర్కొన్నది. అయితే ఈ అవసరం లేకుండానే ప్రభుత్వ ప్రయివేట్ కంపెనీలకు అటవీ భూమిని మళ్లించేందుకు నూతన అటవీ సంరక్షణ చట్టంలో వీలు కల్పిస్తున్నది. ఈ నియమాలు అమలైతే అడవి నుండి ఆదివాసీలు గెంటేయబడతారు.

- భూముల్ని లాక్కుంటే బతికేదెట్లా?
- ప్రమాదంలో పర్యావరణం
- నామ్‌కేవాస్తేగా అనుమతులు
- తూతూ మంత్రంగా పరిహారం..

ఎస్ వెంకన్న



రాష్ట్రంలో గిరిజనులు.. : రాష్ట్రంలో 32 గిరిజన తెగలున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 31.78లక్షలు కాగా, తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 36,02,288 మందిగా జనాభా ఉంది. రాష్ట్రంలో రాజ్యాంగం కల్పించిన ఐదో షెడ్యూల్ ప్రాంతం ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్‌లలోని తొమ్మిది జిల్లాల పరిధిలో 13,924.46 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 1174గ్రామాలున్నాయి.

అడవిలో ఖనిజ సంపద..

షెడ్యూల్డ్ ప్రాంతంలో బొగ్గు, విలువైన ఉక్కు, ముఖ్యంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ నల్లమల ప్రాంతంలో యురేనియం, ఇతర అటవీ ప్రాంతంలో రంగురాళ్లు, రాగి, తగరం, వనమూలికలు, జిగురు, అటవీ ఉత్పత్తులు తదితర విలువైన సంపద విస్తారంగా ఉన్నది.

వివరాలు 5లో..

గిరిజన హక్కులకు తిలోదకాలు..

పోరాడి సాధించుకున్న గిరిజన హక్కుల చట్టాలకు పాడెకట్టేందుకు బీజేపీ సర్కార్ సిద్ధమవుతున్నది. పర్యావరణాన్ని ప్రమాదంలోకి నెట్టేసి, కార్పొరేట్లకు అటవీ భూముల్ని కట్టబెట్టేందుకు నిర్ణయించుకున్నది. అడవుల్ని నమ్ముకుని బతుకుతున్న కోట్లాది మంది బతుకులు ఆగం చేసే నిర్ణయం మోడీ సర్కారు తీసుకున్నది. ఆదివాసీలు, గిరిజనుల అనుమతి అవసరం లేకుండా అటవీ భూముల్ని వివిధ ప్రాజెక్టులకు వినియోగించే ప్రక్రియకు పాల్పడుతున్నది. 'అటవీ పరిరక్షణ నియమావళి - 2022' తో..అటవీ హక్కుల చట్టానికి సమాధి కడుతున్నది.

తేజస్వీ యాదవ్ నివాసంలో

ఈడీ సోదాలు

యూపీ, బీహార్‌లోని 15 ప్రాంతాల్లో తనిఖీలు



న్యూఢిల్లీ : 'ల్యాండ్ ఫర్ జాబ్ కేసు'లో బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ నివాసంలో శుక్రవారం ఈడీ సోదాలు నిర్వహించింది. న్యూఢిల్లీలోని న్యూఫ్రెండ్స్ కాలనీలో ఉన్న ఆర్జేడీ నాయకుడి నివాసంతోపాటు ముంబయి, యూపీ, బీహార్‌లోని 15 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈడీ సోదాలు చేపట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని...5లో

మాణిక్‌రెడ్డికే మా మద్దతు

తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్నట్టు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ ప్రకటించారు. శుక్రవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల పోరాటాలకు టీఎస్‌యూటీఎఫ్ మద్దతుగా...5లో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఊహించని ట్విస్ట్

వాంగ్మూలాన్ని ఉపసంహరించుకున్న రామచంద్ర పిళ్లై



- సిసోడియాపై రిమాండ్ కోర్టులో విచారణ

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఎమ్మెల్సీ కవిత విచారణ నేడు (శనివారం) జరగాల్సి ఉంది. అయితే అరుణ్ రామచంద్ర పిళ్లై శుక్రవారం ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఇప్పటికే అరుణ్ రామచంద్ర పిళ్లై అరెస్ట్...5లో



మీ భూమి..మీ హక్కు

మా ప్రభుత్వంలో ధరణిని ఎత్తేస్తాం

- ఢిల్లీలో కవిత ధర్నాకు మా పార్టీ మద్దతు లేదు
- కాంగ్రెస్ జాతీయ నేత జైరాం రమేష్

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'మీ భూమి.. మీ హక్కు' నినాదంతో త్వరలోనే కార్యక్రమాన్ని చేపడతామని, తెలంగాణలో తమ సర్కారు రాగానే ధరణి పోర్టల్‌ను ఎత్తేస్తామని ఆ పార్టీ జాతీయ నేత జైరాంరమేష్ తెలిపారు. ఢిల్లీలో కవిత చేపట్టిన ధర్నాకు తమ పార్టీ మద్దతు లేదని, కనీసం పాలుపంచుకోదని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తానాపూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ధరణి అదాలత్ కార్యక్రమానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ధరణిలో దాదాపు 20లక్షల ఖాతాల్లో సమస్యలున్నాయని, ఎవరి భూములపై వారికే హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని చెప్పారు. తెలంగాణలో 15లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని, వారికి సర్కారు నుంచి ఎలాంటి సాయమూ అందడం లేదని తెలిపారు. ప్రస్తుతం భూములకు సంబంధించి 125 చట్టాలు.. 30వేల జీవోలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే వాటన్నింటినీ క్రోడీకరించి ఒకే చట్టం తీసుకొస్తామన్నారు. యజమాని అనుమతి లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ భూమి తీసుకునే హక్కు ప్రభుత్వానికి లేకుండా 2013లోనే కాంగ్రెస్ సర్కారు చట్టం తీసుకొచ్చిందని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. బలవంతపు భూసేకరణను నిషేధిస్తామని, ఆ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాణిక్ రావ్ ఠాక్రే, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, ఏఐసీసీ జాతీయ నాయకులు కొప్పుల రాజు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

దాచుకున్న డబ్బులేవి..!

ఏండ్ల కొద్ది నిరీక్షణ

- జనరల్ ప్రావిడెంట్ ఫండ్ కోసం ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూపు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 6 వేల పెండింగ్ దరఖాస్తులు
- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : ఉద్యోగ సంఘాలు



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

కొడుకు ఉన్నత చదువుల కోసం జనరల్ ప్రావిడెంట్ ఫండ్ కోసం గతేడాది దరఖాస్తు చేసుకున్నాను. ఏడాదిన్నర గడుస్తున్నప్పటికీ నాకు డబ్బులు రాకపోవడంతో కొడుకు చదువు అర్థాంతరంగా ఆగింది.

జిల్లా వైద్యశాఖలోని ఓ ఉద్యోగి ఆవేదన

బిడ్డ పెళ్ళి కోసం జనరల్ ప్రావిడెంట్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నా. ప్రావిడెంట్ ఫండ్ వస్తుందన్న ఆశతో పెండ్లి కుదుర్చుకున్నాం. కానీ సకాలంలో డబ్బులు అందకపోవడంతో అప్పులు చేసి కూతురు పెళ్ళి చేయాల్సి వచ్చింది.

ఓ మహిళా టీచర్ ఆవేదన

భవిష్యత్ అవసరాల కోసం రూపాయి.. రూపాయి జమ చేసి దాచుకున్న డబ్బులు తీసుకుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు జనరల్ ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు సకాలంలో అందడం లేదు. ఏండ్ల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి. పిల్లల చదువులు, శుభకార్యాలకు కూడా డబ్బులు అందడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జనరల్ ప్రావిడెంట్ ఫండ్ కోసం సుమారు ఆరు వేల మంది దరఖాస్తు చేశారు. ఇందులో రంగారెడ్డి జిల్లాలో నాలుగు వేల మంది, వికారాబాద్‌లో రెండు వేల మంది ఉన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌ను దరఖాస్తుదారుల ఖాతాలో జమ చేయాలని ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు సుమారు 29 వేల మంది ఉన్నారు. ఇందులో రంగారెడ్డి జిల్లాలో 17 వేల మంది ఉండగా వికారాబాద్ జిల్లాలో 12 వేల మంది ఉన్నట్టు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అయితే వీరు ప్రభుత్వ ఉద్యోగులుగా అపాయింట్ అయినప్పటి నుంచి తమ వేతనంలో కొంత డబ్బు 'జనరల్ ప్రావిడెంట్ ఫండ్' కింద జమ అవుతుంది. పిల్లల ఉన్నత చదువు కోసం, వైద్య ఖర్చులు, పిల్లల పెండ్లిల కోసం ఆ డబ్బులను తీసుకుంటారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో డబ్బులు తమ ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. కానీ ప్రస్తుతం రెండు, మూడేండ్లు అయినా జనరల్ ప్రావిడెంట్ ఫండ్ దరఖాస్తుదారుల ఖాతాలోకి డబ్బులు జమ కావడం లేదు. రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'ఈ కుబేరు' సంస్థను రెండేండ్ల క్రితం తీసుకొచ్చింది. ఇది ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు, ఆర్‌బీఐకి మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తోంది. జిల్లా ట్రెజరీ నుంచి పాస్ అయిన బిల్లులు నేరుగా 'ఈ కూబేరు'లో జమ అవుతాయి. ఇక్కడ పాస్ అయిన బిల్లులు ఆర్‌బీఐ నుంచి నేరుగా దరఖాస్తుదారుల ఖాతాల్లో...5లో

నేటితో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పూర్తి

- సోమవారం పోలింగ్ • జోరుగా ప్రచారం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరింది. శనివారంతో ముగియనుంది. నియోజకవర్గంలో దాదాపు 29,749 వేల మందికిపైగా ఉపాధ్యాయులు తమ ఓటును నమోదు చేసుకున్నారు. సుమారు 137 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటయ్యాయి. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యేందుకు 21 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. వచ్చే సోమవారం పోలింగ్ జరగనుంది. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తారు. అలాగే 16న కౌంటింగ్ నిర్వహిస్తారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఈనెల 21తో ముగుస్తుంది. ఇప్పటికే అభ్యర్థులంతా జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తొలిదశలో పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. మలిదశలో వ్యక్తిగతంగా ఇండ్లల్లోకి వెళ్లి ఓటర్లను కలిశారు. తుది దశలో ఆత్మీయ సమ్మేళనాలను చేపడుతున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లోనూ ఈ కార్యక్రమాలు వేగాన్నందుకున్నాయి. ఈ మారు పోటీ తీవ్రంగానే కనిపిస్తున్నది. మొత్తం 21 మంది అభ్యర్థుల్లో పోటీ ముగ్గురి మధ్యే ఉండే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు, ఉపాధ్యాయ నేతలు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సమర్థిస్తూ వారి అడుగులకు మడుగులొత్తే అభ్యర్థుల విషయంలో ఉపాధ్యాయ ఓటర్లు ఒకింత గుర్రుగా ఉన్నారనే ప్రచారమూ చోటుచేసుకుంటున్నది. దీంతో ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఎన్నికల్లోఎవరికి పట్టం కట్టబోతున్నారనే అంశంపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి.

మాణిక్‌రెడ్డివైపే చూపు..

దాదాపు 11 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా దిగిన టీఎస్‌యూటీఎఫ్ నేత పాపన్నగారి మాణిక్‌రెడ్డి వైపు ఉపాధ్యాయ ఓటర్లు మొగ్గు చూపుతున్నారనే ప్రచారం సాగుతున్నది. పోరాడే సంఘం నాయకుడిగా, ఉద్యమాలకు నాయకత్వం వహించిన నేతగా ఆయనకు మంచి పేరుందని ఆయా సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సంఘం మాణిక్‌రెడ్డికి బ్యాలెట్‌లో సీరియల్ నెంబరు 17ను కేటాయించిన విషయం విదితమే. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి. జంగయ్య, చావ రవి, ఉపాధ్యక్షురాలు సిహెచ్.దుర్గాభవాని, కార్యదర్శులు వి. శాంతికుమారి, వై.జ్ఞానమంజరి, వి.నాగమణి, లక్ష్మారెడ్డి, రాములు తోపాటు సీనియర్ నేతలంతా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పాఠశాలలకు వెళ్లడం, వ్యక్తిగతంగా కలవడం ఎక్కువగా చేశారు. ఇతర అభ్యర్థులు విందులు, వినోదాలతో ఉపాధ్యాయ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదనే వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడం, గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన వారు, ఆ సంఘం నేతలు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేయలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డివైపు ఉపాధ్యాయులు దృష్టిసారించారని అంటున్నవారూ లేకపోలేదు.

కొత్త సచివాలయానికి కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ చివరి దశకు చేరుకున్న ఎలివేషన్ పనులు, ఫౌంటేన్, గ్రీన్‌లాన్, టూంబ్ నిర్మాణం దానికి తుది దశలో అమరుస్తున్న స్టోన్ డిజైన్ తదితర పనుల పురోగతిని తనిఖీ చేశారు. సెక్రటేరియట్ ప్రధాన ద్వారం అత్యంత విశాలంగా నిర్మించిన తీరును, భోపాల్ నుంచి ప్రత్యేకంగా వుడ్ కార్వింగ్ చేసి తెప్పించి అమర్చిన ద్వారాన్ని పరిశీలించిన సీఎం సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం సీఎం చాంబర్ వుండే ఆరవ అంతస్తుకు చేరుకున్నారు. గత పర్యటన సందర్భంగా చేసిన సూచనల మేరకు వాల్ క్లాడింగ్, డెకరేషన్ తదితర తుదిమెరుగులనూ పరిశీలించారు. విశాలమైన కారిడార్లు, అంతే అందంగా తీర్చిదిద్దిన ఛాంబర్ల ద్వారాల పనితీరును పరిశీలించి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఐ.గణపతి రెడ్డి, అధికారులు, వర్క్ ఏజెన్సీని సీఎం అభినందించారు. సీఎం చాంబర్‌లోని సమావేశ మందిరాన్ని కూడా చూశారు. సీఎంవో సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఛాంబర్లు, అందులో అమరుస్తున్న ఫర్నీచర్‌ను తిలకించారు. ఏర్పాట్లన్నీ సిబ్బంది పనికి అనుకూలంగా వుండే విధంగా వున్నాయా ? లేవా ? అని ఆరా తీసారు. నలుమూలలా కలియతిరిగిన సీఎం కేసీఆర్, ముఖ్యమంత్రి కార్యదర్శులు, ఇతర సిబ్బంది కార్యాలయాలనూ చూశారు. జీఏడి ప్రోటోకాల్ సిబ్బందికోసం ఏర్పాటు చేసిన చాంబర్లను, కలెక్టర్ల కాన్ఫరెన్స్ హాల్, ప్రజాప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన వెయిటింగ్ లాంజ్, విఐపీల వెయిటింగ్ లాంజ్‌లను చూశారు. మంత్రులకు కేటాయించిన శాఖలు అన్నీ ఒక దగ్గరే ఉండేలా కార్యాలయాల కేటాయించాలని ఆదేశించారు. ఆయా శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్యకు అనుకూలంగా కార్యాలయాలు ఉండాలని కేసీఆర్ అధికారులకు సూచించారు. అనంతరం గ్రౌండు ఫ్లోర్‌కు చేరుకున్న సీఎం, దక్షిణ భాగం గుండా నడుచుకుంటూ అక్కడ నిర్మాణంలో వున్న పార్కింగ్ తదితర పనులను పరిశీలించారు. అనంతరం సెక్రటేరియట్ చుట్టూ తిరిగి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. తాను అనుకున్నట్టుగానే సచివాలయ నిర్మాణం పనులు పూర్తవుతున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారు.

అంబేద్కర్ విగ్రహం...

సచివాలయం నుంచి నిర్మాణంలో వున్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ పనుల పురోగతిని కూడా ఆయన చూశారు. అక్కడ మొదటి అంతస్తుకు చేరుకున్న సీఎం, అంబేద్కర్ విగ్రహం బేస్‌లో నిర్మిస్తున్న విశాలమైన హాళ్ళను, ఆడియో విజువల్ ప్రదర్శనకోసం నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు, బయట ఫౌంటేన్, లాండ్ స్కేపింగ్ తదితర పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణం పనుల పురోగతి గురించి మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను, వర్క్ ఏజెన్సీలు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యతలో ఏమాత్రం లోటు రావద్దని స్పష్టం చేశారు. చారిత్రకంగా నిర్మితమవుతున్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

అమరవీరులస్థూపం...

అక్కడినుంచి తెలంగాణ అమర వీరుల స్మారకార్థం నిర్మిస్తున్న అమరవీరుల జ్యోతి నిర్మాణ పనుల పురోగతిని సీఎం కేసీఆర్ పరిశీలించారు. మొదటి అంతస్తులో ఆడియో, వీడియో ప్రదర్శనల కోసం నిర్మిస్తున్న ఆడిటోరియం లేజర్ షో, ర్యాంప్, సెల్లార్ పార్కింగ్ పనులను పరిశీలించారు. నిర్మాణ పురోగతిని మ్యాపుల ద్వారా సీఎంకు ఇంజినీర్లు వివరించారు. పనుల గురించి సంతృప్తిని వ్యక్తం చేసిన సీఎం కేసీఆర్ కొన్నిసూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌తో మంత్రి వేములతోపాటు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు విప్ బాల్క సుమన్, ఎ. జీవన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి, కార్యదర్శి శ్రీనివాస్ రాజు, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఐ గణపతిరెడ్డి, ప్రభుత్వ నిర్మాణ సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, ఎస్సీ కార్పోరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తదితరులున్నారు.

ఇండోనేషియాలో విరిగిపడిన కొండచరియలు

- 30కి చేరిన మృతులు

జకార్తా : ఇండోనేషియాలో భారీ వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడి మరణించిన వారి సంఖ్య 30కి చేరుకుంది. ఎడతెరిపి లేని కుండపోత వర్షాల కారణంగా ఇండోనేషియాలోని సెరాసన్ ద్వీపంలో సోమవారం కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 30కి చేరుకుందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని శుక్రవారం అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరో 24 మంది ఆచూకీ ఇంకా దొరకలేదని తెలిపారు. కొండచరియలు విరిగిపడడం వల్ల గెంటింగ్ పట్టణంలో 4 మీటర్ల లోతులో 30 ఇళ్లు సమాధి అయ్యాయి. ఇక పంగల్కన్ గ్రామంలో సమాధి అయిన ఇళ్లలో 9 మృతదేహాలను గురువారం కనుగొన్నట్లు ప్రభుత్వ ప్రతినిధి మొహమ్మద్ మీడియాకు వెల్లడించారు.

ఈ ఘటనలో మరో 24 మంది గల్లంతయ్యారని మొహమ్మద్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ విద్యుత్ తీగలన్నీ తెగిపోయాయి. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత కమ్యూనికేషన్ లైన్లను పునరుద్ధరించనున్నట్లు మొహమ్మద్ పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో సమాధైన మృతదేహాల కోసం పోలీసులు, సైనిక సిబ్బందితోపాటు రెస్క్యూ సిబ్బంది దాదాపు 700 మంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదంతో నిరాశ్రయులైన 1300 మందిని సహాయక శిబిరాలకు తరలించినట్లు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ చీఫ్ సుహర్యాంటో తెలిపారు. ఇండోనేషియాలో లక్షలాది మంది ప్రజలు పర్వత ప్రాంతాల్లో లేదా.. నదులకు దగ్గరగా నివశిస్తుంటారు. దీంతో వర్షాకాలంలో భారీవర్షాలు వల్ల కొండచరియలు విరిగిపడే ప్రమాదం పొంచి ఉంటుంది.

తగ్గేదేలేదు..

(మొదటిపేజీ తరువాయి)

అంశమని కవిత స్పష్టం చేశారు. మహిళల భాగస్వామ్యం లేకపోతే, దేశం ఎలా ముందుకు వెళుతుందని ప్రశ్నించారు. 1992లో స్థానిక సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించారనీ, ఫలితంగా ప్రస్తుతం 21 రాష్ట్రాల్లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి పైగా మహిళా ప్రాతినిధ్యం ఉందని వివరించారు. కాబట్టి ఇప్పుడు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 10-20 ఏండ్ల తర్వాత పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళల ప్రాతినిధ్యం 50 శాతానికి పైగా పెరుగుతుందని అన్నారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాల్లో మహిళా బిల్లు పెట్టాలనీ, కేంద్రంపై ఒత్తిడి చేయాలని అన్నారు.

మహిళ బిల్లు అవసరం ఎంతో ఉంది :సీతారాం ఏచూరి

రాజకీయాల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే బిల్లు అవసరం ఎంతైనా ఉందనీ, మహిళలకు భాగస్వామ్యం లేనంతవరకూ సమాజం ముందుకు పోదని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నొక్కి చెప్పారు. దీక్షను ప్రారంభిస్తూ సీతారాం ఏచూరి మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందే వరకు వామపక్ష పార్టీల పోరాటం ఉంటుందని అన్నారు. ఎన్నో అడ్డంకుల తరువాత మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందనీ, కానీ లోక్‌సభ ఆమోదముద్ర వేయలేదని అన్నారు. సోమవారం నుంచి జరిగే రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదించాలని పట్టుబడతామని చెప్పారు. '30 దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉంది. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మహిళలకు సరియైన ప్రాతినిధ్యం లభించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకోసం మహిళా బిల్లు తప్పనిసరి అవసరం' అని పేర్కొన్నారు. గతంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోడీ కూడా మద్దతు తెలిపారని గుర్తు చేశారు. 2014, 2019 ఎన్నికల్లో ప్రధాని ఈ బిల్లు తెస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆయన ప్రధానమంత్రి అయి తొమ్మిదేండ్లు పూర్తయినా ఇప్పటివరకు లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టలేదని విమర్శించారు. కవితకు ఈ విషయములో అన్ని విధాలుగా మద్దతు ఇస్తామన్నారు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్య సభలో 11 శాతం మాత్రమే మహిళా సభ్యులు ఉన్నారన్నారు.

అనేక మంది మహిళల ఆక్రందన : సంజయ్ సింగ్

మహిళా బిల్లు అనేది సుదీర్ఘ కాలంగా అనేక మంది మహిళల ఆక్రందన అని ఆప్ రాజ్యసభ సభ్యులు సంజయ్ సింగ్ అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తున్నప్పుడు మహిళా బిల్లు ఎందుకు ఆమోదం పొందడం లేదో మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ వాగ్దానం చేసి తొమ్మిదేండ్లు అయిందని, ఇప్పుడు ఆ పార్టీ దీనిపై స్పందించడం లేదని విమర్శించారు. ఆమ్ ఆద్మీ పార్టీ మహిళ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తుందని, ఈ సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరాహారదీక్షలో దేశంలోని పలు రాజకీయ పార్టీలు, 29 రాష్ట్రాలకు చెందిన మహిళ హక్కుల పోరాట సంఘాలు, ఎన్జీఓలు, జేఎన్‌యూ, జామియా విద్యార్థులు, మహిళా ప్రతినిధులు మద్దతు తెలిపారు. సీతారాం ఏచూరి (సీపీఐ(ఎం)), కె.నారాయణ (సీపీఐ), సంజయ్ సింగ్, చిత్ర సర్వారా (ఆప్), నరేష్ గుజ్రాల్ (శిరోమణి అకాలీదళ్), పూజా శుక్లా (ఎస్పి), సీమా మాలిక్ (ఎన్సిపి), శ్యామ్ రజాక్ (ఆర్‌ఎల్డి), షమీమ్ ఫిర్దౌస్ (నేషనల్ కాన్ఫరెన్స్) మద్దతు పలికారు. ఆర్జేడీ, పీడీపీ, శివసేన నేతలు సంఘీభావం తెలిపారు. మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, ఎంపీలు కె. కేశవరావు, నామా నాగేశ్వర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, మాలోతు కవిత, వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు రేఖా శ్యాంనాయక్, పద్మా దేవేందర్ రెడ్డి, మహిళా ఆర్థిక సహకార సంస్థ చైర్ పర్సన్ ఆకుల లలితలతో పాటు పలువురు జెడ్పీచైర్మన్లు, బీఆర్ఎస్ శ్రేణులు, పెద్ద సంఖ్యలో మహిళలు దీక్షలో కూర్చున్నారు.

వంటనే కాదు... దేశాన్ని పాలించగలం

మహిళా రిజర్వేషన్ బిల్లుపై కవిత చేస్తోన్న దీక్ష అభినందనీయమని రాష్ట్ర మహిళా మంత్రులు అన్నారు. మహిళ లేనిదే ప్రపంచం లేదని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ, అధికారంలోకి రాగానే ఈ బిల్లును మరుగున పెట్టడం సరికాదన్నారు. బీజేపీ కళ్ళు తెరిచి బిల్లు పాస్ చేయాలన్నారు. మోడీని ప్రశ్నిస్తున్న పార్టీలు, రాజకీయ పార్టీల నేతల పై దర్యాప్తు సంస్థలను ఉసికొల్పుతున్నారని ఆరోపించారు. మహిళలకోసం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వల్ల దేశం మొత్తం కేసీఆర్ వైపు, తెలంగాణ వైపు చూస్తుందన్నారు. వంట చేయడం కాదు... దేశాన్ని పాలించడం మహిళలకు తెలుసునని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. భారత మాతా అంటే అందులోనూ అమ్మ ఉందనీ, ఆ అమ్మను మరవద్దని కోరారు.

ప్రతిపక్షాలపై బీజేపీ తీవ్ర దాడులు

- విపక్షాల గొంతు నొక్కుతున్న టీఎంసీ
- త్రిపురలో ఎన్నికల అనంతర అలర్లకు వ్యతిరేకంగా బెంగాల్‌లో లెఫ్ట్ సంఘీభావ ర్యాలీ
- హాజరైన పలువురు నాయకులు, వేలాది మంది కార్యకర్తలు

న్యూఢిల్లీ : త్రిపురలో లెఫ్ట్, ప్రతిపక్షాలపై బీజేపీ తీవ్ర దాడులను చేస్తున్నదని వామపక్ష కూటమి ఆరోపించింది. అలాగే, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తరహా విధానాన్ని అనుసరిస్తూ ప్రతిపక్షాల గొంతును అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ప్రభుత్వం నొక్కివేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈశాన్య రాష్ట్రం త్రిపురలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం చెలరేగిన హింసాత్మక అల్లర్లను నిరసిస్తూ పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష కూటమి సంఘీభావ ర్యాలీని నిర్వహించింది. ఈ ర్యాలీలో పాల్గొన్న నాయకులు బీజేపీ, టీఎంసీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "త్రిపురలో ఉక్కిరి బిక్కిరి చేసే వాతావరణం తయారైంది. ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన దాడుల్లో ముగ్గురు మృతి చెందారు. అనేక మంది గాయాలతో చికిత్స పొందుతున్నారు. 600కు పైగా దాడులు జరిగాయి. అనేక పార్టీల కార్యాలయాలకు నిప్పుపెట్టారు. ఒక భయానక వాతావరణం తయారైంది" అని కోల్‌కతాలో నిర్వహించిన సంఘీభావ ర్యాలీ ముగింపు సందర్భంగా బెంగాల్ వామపక్ష కూటమి చైర్మెన్ బిమన్ బోస్ అన్నారు. మార్చి 2న త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఆ రాష్ట్రంలో ప్రతిపక్షాలపై దాడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా, రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష కూటమి కార్యకర్తలు, మద్దతుదారులపై బీజేపీ దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడులకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఇప్పటికే దేశ వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన విషయం తెలి సిందే. కోల్‌కతాలో వామపక్ష కూటమి జరిపిన నిర సన ర్యాలీకి పలువురు వామపక్ష కూటమి నాయ కులు పాల్గొన్నారు. బీజేపీ తీరును ఖండించారు. అలాగే, వేలాది మంది కార్యకర్తలు వచ్చారు. ఇది త్రిపురకు అండగా నిలిచే ర్యాలీ అని మార్చ్ ప్రారం భానికి ముందు బిమన్ బోస్ అన్నారు.

నేరస్థుల చేతుల్లో సాధారణ ప్రజలు దారుణంగా దాడులకు గురవుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత ఇప్పటి వరకు ఆ రాష్ట్రంలో 668 హింసాత్మక ఘటనలు చోటు చేసు కున్నాయని వామపక్ష కూటమి తెలిపింది. కనీసం ముగ్గురు మృతి చెందగా వంద మందికి పైగా గాయాలపాలయ్యారు. ఈ హింసా త్మక ఘటనల్లో అనేక ఇండ్లు ధ్వంసమయ్యాయనీ, లూటీకి గురయ్యాయని వివరించింది.

ప్రకృతి వైపరీత్యాల నష్టాన్ని తగ్గించేందుకు భవిష్యత్ సాంకేతికతలను ఉపయోగించుకోవాలి

- ఎన్‌పిడిపిఆర్ సమావేశంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టం, విధ్వంసాలను తగ్గించేందుకు భవిష్యత్ సాంకేతికలను సమర్ధవంతంగా ఉపయోగించు కోవాలని, స్పందించడం కన్నా సానుకూలంగా ఆలోచించి, వ్యవహరించాలని ప్రధాని మోడీ పేర్కొన్నారు. నేషనల్ ప్లాట్‌ఫారం ఫర్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ (ఎన్‌పిడిఆర్‌ఆర్) మూడో సమావేశాన్ని ప్రధాని ఢిల్లీలో ప్రారంభించారు. "ప్రకృతి వైపరీత్యాలను మనం ఆపలేం. కానీ, వాటివల్ల కలిగే నష్టాలను మనం తగ్గించగలం. స్పందించడం కన్నా సానుకూలంగా వ్యవహరించాల్సి వుంది. సానుకూలంగా వ్యవహరించడానికి దేశంలో గతంలో నెలకొన్న పరిస్థితి ఏమిటి? ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి ఏమిటి? ఐదు దశాబ్దాల స్వాతంత్ర్యం అనంతరం కూడా ప్రకృతి విపత్తులను ఎదుర్కొనడానికి దేశంలో ఎలాంటి చట్టం లేదు." అని మోడీ పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లోని కచ్‌లో భూకంపం సంభవించిన తర్వాత విపత్తు నిర్వహణా చట్టం తీసుకువచ్చిన మొదటి రాష్ట్రం గుజరాత్ అని చెప్పారు. ఈ చట్టం ప్రాతిపదికనే, కేంద్రం కూడా 2005లో జాతీయ విపత్తు నిర్వహణా చట్టాన్ని తీసుకువచ్చిందని చెప్పారు. ఆ తర్వాత జాతీయ విపత్తు నిర్వహణా అథారిటీని ఏర్పాటు చేశామన్నారు. విపత్తులను మరింత సమర్ధవంతంగా, మెరుగైన రీతిలో ఎదుర్కొనాలంటే భవిష్యత్ సాంకేతికతలతో సాంప్రదాయ ఇళ్ళ నిర్మాణాన్ని, పట్టణ ప్రణాళికా క్రమాన్ని మరింత సుసంపన్నం చేయాల్సి వుందని అన్నారు. అలాగే వాస్తవ కాల అంచనాలతో కూడిన మౌలిక సదుపాయాలు కూడా తక్షణావసరమని అన్నారు. టర్కీ, సిరియాల్లో పెద్ద ఎత్తున భూకంపం సంభవించిన తర్వాత దేశ విపత్తు సహాయక చర్యలను యావత్ ప్రపంచం అభినందించిందని ఇది ప్రతి ఒక్క భారతీయుడికి గర్వకారణంగా వుండాల న్నారు. ఈ కార్యక్రమంలో హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, టర్కీ, సిరియాల్లో భారత్ చేపట్టిన సహాయక చర్యలను ప్రశంసించారు.

ముందస్తు లేదు

(మొదటిపేజీ తరువాయి)

అందాయనీ, వారిని ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుందని చెప్పారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా పార్టీ నాయకులకు ఆయన వివరించారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు, దళితబంధు, రెండో విడత గొర్రెల పంపిణీ సహా పలు ప్రభుత్వ పథకాలను వివరించి, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

అరెస్టు చేస్తే చేయనివ్వండి...

బీఆర్ఎస్ నేతల్ని బీజేపీ ఉద్దేశ్యపూర్వకంగానే వేధిస్తున్నదని సీఎం కేసీఆర్ చెప్పారు. మంత్రులు మల్లారెడ్డి, గంగుల కమలాకర్, ఎంపీ రవిచంద్రను ఇబ్బంది పెట్టారనీ, ఇప్పుడు ఎమ్మెల్సీ కవితకు నోటీసులు ఇచ్చారని చెప్పారు. ఇలాంటి వాటికి బెదరాల్సిన అవసరం లేదన్నారు. ఎమ్మెల్సీ కవిత విషయంలో ఏం చేస్తారో చూద్దాం. అరెస్టు చేస్తే చేసుకోనివ్వండి. న్యాయపోరాటం చేస్తాం అని స్పష్టంచేశారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై ఎక్కడా వెనక్కి తగ్గేదేలేదని తేల్చిచెప్పారు. వారి కుట్రల్ని ప్రజాస్వామ్యబద్ధంగా, న్యాయపరంగా ఎదుర్కొందామని నేతలకు దిశానిర్దేశం చేశారు.

బీఆర్ఎస్ ఆవిర్భావం రోజే ప్లీనరీ

ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ఆవిర్భావం సందర్భంగా పార్టీ ప్లీనరి నిర్వహిస్తున్నామనీ, ఇకముందు బీఆర్ఎస్ ఆవిర్భావం రోజే పార్టీ ప్లీనరీ నిర్వహించాలని యోచిస్తున్నామన్నారు. నాయకులు క్షేత్రస్థాయిలో పాదయాత్రలు, కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. బీజేపీ సభలకు కౌంటర్ సభలు పెట్టి, విమర్శల్ని బలంగా తిప్పికొట్టాలనీ, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని చెప్పారు. సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మెన్లు పాల్గొన్నారు.

ఇదీ షెడ్యూల్...

రాష్ట్ర ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల షెడ్యూల్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యవర్గ సమావేశంలో స్పష్టత ఇచ్చినట్టు సమాచారం.

- మార్చి 25 నుంచి నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు. 45 రోజులు వీటిని నిర్వహించాలి. పది గ్రామాలకు ఒక సమ్మేళనం పెట్టాలి.
- ఏప్రిల్ 14న హైదరాబాద్‌లో నిర్మిస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ. అదేరోజు ఎన్టీఆర్ స్టేడియంలో సభ నిర్వహణ.
- ఏప్రిల్ 25న అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణలు.
- ఏప్రిల్ 27న ఎల్‌బీ స్టేడియంలో బీఆర్ఎస్ ప్లీనరీ
- ఏప్రిల్ 30న నూతన సచివాలయ ప్రారంభం. ఆ ప్రాంగణంలోనే బహిరంగ సభ
- జూన్ 1న అమరవీరుల స్తూపం ఆవిష్కరణ

మే 14న టర్కీ పార్లమెంటరీ, అధ్యక్ష ఎన్నికలు

అంకారా : గత నెల్లో తీవ్ర భూకంపం సంభవించినప్పటికీ టర్కీలో షెడ్యూల్ కన్నా ఒక నెల ముందుగానే పార్లమెంటరీ, అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి. మే 14న ఈ ఎన్నికలు నిర్వహించడానికి శుక్రవారం అధ్యక్షుడు రెసెప్ తైయిప్ ఎర్డోగన్ ప్రకటించారు. రెండు దశాబ్దాల పాటు అధికారంలో వున్న ఎర్డోగన్ ఈసారి కూడా ఎన్నికవాలని భావిస్తున్నారు. దశాబ్దాల కాలంలో దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్నికలుగా వీటిని పరిగణిస్తున్నారు. మరింత ప్రజాస్వామ్య పంథాలో పయనించడమా లేక బలమైన నేత ఎర్డోగన్ నిర్దేశించిన నిరంకుశ పంథాలో ముందుకు సాగడమా అనేది ఈ ఎన్నికలు నిర్ణయించనున్నాయి. 2003 నుండి ఎర్డోగన్ టర్కీని పాలిస్తున్నారు. మొదటగా ప్రధానిగా వున్నారు. ఆ తర్వాత 2014 నుండి అధ్యక్షుడిగా వున్నారు. కానీ ఈసారి ఎన్నికలు ఆయనకు పెను సవాలుగా నిలిచే అవకాశాలు వున్నాయి. ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం వంటి సమస్యలతో టర్కీ పోరాడుతోంది.

ధరణితో భూ సమస్యలెదుర్కొంటున్న 9 లక్షల మంది

బరాబర్ ధరణిని రద్దు చేస్తాం

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో పరిష్కరిస్తాం
- ఈడీ, సీబీఐ బీజేపీ జేబు సంస్థలు : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్‌లో ధరణి అదాలత్‌తో గ్రామసభ



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / పెద్దపల్లి / ఎలిగేడు / జగిత్యాల

"ధరణితో 9 లక్షల మంది సమస్యలు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం. అంతేకాదు.. ధరణి పోర్టల్‌ను బరాబర్ రద్దు చేస్తాం.. ధరణితో వేలాది ఎకరాల అసైన్డ్, పట్టా భూములు కేసీఆర్ బంధువుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఆ భూములు తిరిగి పేదలకు పంచి వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతాం. ఈడీ, సీబీఐ బీజేపీ జేబు సంస్థలుగా మారాయి.. బండి సంజయ్, కిషన్ రెడ్డి పేపర్ పులుల్లా టీపీల ముందు రంకెలేయొద్దు" అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. యాత్ర ఫర్ ఛేంజ్ పేరుతో కాంగ్రెస్ చేపట్టిన పాదయాత్ర 24వ రోజు పెద్దపల్లి జిల్లా నుంచి జగిత్యాల జిల్లావరకు సాగింది. మధ్యలో ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్‌లో ధరణి అదాలత్ పేరుతో నిర్వహించిన సభలో రైతులతో వారి భూసమస్యలపై మాట్లాడించారు. అనంతరం అక్కడి నుంచి జగిత్యాల జిల్లాకు పయనమై కొత్తబస్టాండ్ చౌరస్తాలో స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఆయా చోట్ల రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పోరాటాలకు మూలం భూమి అని, పేదవాడి ఆత్మగౌరవం, జీవన విధానం కూడా అని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో భూములను సేకరించి 22లక్షల ఎకరాలను పేదలకు పంచామని చెప్పారు. 2006లో అటవీ హక్కుల చట్టం తెచ్చి ఆదివాసీ, గిరిజనులకు 10లక్షల ఎకరాలు పంపిణీ చేసిందని తెలిపారు. 2013 భూసేకరణ చట్టం తెచ్చి పేదలను ఆదుకుంది కాంగ్రెస్ పార్టీయేనని చెప్పుకొచ్చారు. తమ జాతీయ నాయకులు జైరాంరమేష్ రూపకల్పన చేసిన ఆ చట్టాలకు కేసీఆర్, మోడీ కలిసి తూట్లు పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రతి గ్రామంలో నూ 20 సమస్యలు ఉంటే.. కేసీఆర్ తెచ్చిన ధరణితో 200 సమస్యలు ఉత్పన్నమయ్యాయని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ధరణి విధానంలో లోపాలను సరి చేసి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ.. 'మీ భూ హక్కులకు మీకు తిరిగి కల్పించేందుకు కాంగ్రెస్ ఈ కార్యక్రమం చేపట్టింది' అన్నారు. పేదల భూములు వారికే చెందేలా చేసే వరకు 'ధరణి అదాలత్' కొనసాగిస్తామని చెప్పారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉత్పత్తి రంగం కొద్ది మంది చేతుల్లో ఉంటే.. మిగతా ప్రజలు వారిపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. గతంలో భూమి ఒక్కటే ఉత్పత్తి రంగంగా ఉన్నప్పుడు.. దేశంలోని పేదలకు భూమిని పంచిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. అనంతరం ధరణి లోక్‌అదాలత్‌లో భాగంగా ప్రజల నుంచి వినతులు తీసుకుని వారికి 'కాంగ్రెస్ హామీ పత్రాలు' అందించారు. యాత్రలో కాంగ్రెస్ జాతీయ నాయకులు కొప్పుల రాజు, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. నర్సింగాపూర్‌లో ఆత్మహత్య చేసుకున్న రైతు జలపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.లక్ష ఆర్థికసాయం చేశారు.

లిక్కర్ స్కాంలో ఈడీ వివరణ ఇవ్వలే..
యాత్ర ఫర్ ఛేంజ్‌లో మీడియాతో రేవంత్ వ్యాఖ్య

లిక్కర్ స్కాం కేసులో ఏం జరుగుతుందో ఈడీ అధికారులు ఇప్పటి వరకు వివరణ ఇవ్వలేదని, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా పట్ల వ్యవహరిం చనట్టు.. లిక్కర్ కేసులో కవిత పట్ల ఎందుకు వ్యవహ రించడం లేదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈడీ, సీబీఐ రెండూ బీజేపీ జేబు సంస్థలని వ్యాఖ్యానించారు.

అవినీతి ఆరోపణలు వచ్చిన రాజయ్యను బర్తరఫ్ చేసిన కేసీఆర్.. ఇన్ని ఆరోపణలు ఎదుర్కొం టున్న కవితపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతిపై తాను ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎందుకు విచారణ చేపట్టలేదన్నారు. కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని ప్రధాని, కేంద్ర మంత్రులు చెప్పారని, అయినా ఎందుకు విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ గురివిందగింజ చందంగా ఉన్నారని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం
కార్యనిర్వాహక ఇంజినీర్ కార్యాలయము సుల్తానాబాద్.
టెండర్ నోటీసు నెం.13 ... తేది:08-03-2023
... BCV 1 % ... 1770/- ... (CIVIL ...
... 18 03 2023, 11.00 AM ... 20 03 2023, 11.01 AM
... 13-03-2023 ... 11.01 AM ...
DIPR. R.O.No.13190-PP/CL/ADVT/1/2022-23

HDFC BANK
We understand your world

క్ర.సం.	రుణ ఖాతా నెంబర్	రుణగ్రహీత పేరు	... బాకీ పడ్డ మొత్తం	...
1	XXXX2719	[illegible]	2,37,748.81	[illegible]
2	XXXX4183	[illegible]	2,03,304.00	[illegible]
3	XXXX8300	[illegible]	710.02	[illegible]
4	XXXX5962	[illegible]	29,915.41	[illegible]
5	XXXX8461	[illegible]	9,09,912.73	[illegible]
6	XXXX7302	[illegible]	2,61,262.03	[illegible]
7	XXXX8732	[illegible]	1,191.00	[illegible]
8	XXXX4222	[illegible]	1,012.00	[illegible]
9	XXXX2429	[illegible]	20,619.57	[illegible]
10	XXXX8009	[illegible]	9,30,328.01	[illegible]
11	XXXX1508	[illegible]	2,50,13,703.00	[illegible]

తేది: 11 03 2023
ప్రదేశం: తెలంగాణ
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

విక్రయ నోటీసు
మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లాయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
ఇ-వేలం నోటీసు
దివాలా మరియు దివాలా కోడ్ 2016 కింద
www.bankauctions.in

...	...	...	వేలం యొక్క తేది మరియు సమయము	రిజర్వు ధర (ఐఎన్ఆర్)	...	ధరావతు ...
[illegible]	[illegible]	05 ఏప్రిల్, 2023 ...	12th April, 2023 11.00 AM to 1.00 PM	Rs. 14.25 Crs	10 ఏప్రిల్, 2023 ...	Rs. 10 Lakhs

... 9142000061, ... subbarao@bankauctions.in ...
తేది: 10.03.2023
ప్రదేశం: హైదరాబాద్
... IBBI/IPA-001/IP-P00363/2017-18/10621
... liquidator.srkal@gmail.com, ... +91 9848035125

మోడీ బినామీ అదానీ

లక్షల కోట్లను లూటీ చేసిన అదానీని ఎందుకు అరెస్టు చేయరు : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మోడీ బినామీ అదానీ అని, లక్షల కోట్ల దేశ సంపదను లూటీ చేసిన అదానీని ఎందుకు అరెస్టు చేయరని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. మోడీకి బినామీ ప్రముఖ వ్యాపారవేత్త అదానీ అని విమర్శించారు. ఈ దేశ ప్రజల సొత్తు లక్షల కోట్లను అప్పనంగా అదానీకి కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థనే ఛిన్నాభిన్నం చేసిన అదానీపై ప్రధాని మోడీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు చివరికి న్యాయ వ్యవస్థలు సైతం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయని చెప్పారు. చిన్న చిన్న విషయాల్లో హడావుడి చేస్తున్న బీజేపీ ప్రభుత్వం.. లక్షల కోట్ల ప్రజాధానాన్ని లూటీ చేసిన అదాని కేంద్రానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కర్నాటకలోని బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో నోట్ల కట్టలు బయట పడ్డాయన్నారు. అతడిని అరెస్టు చేయకముందే ముందస్తు బెయిల్ తీసుకోవడం వెనుక బీజేపీ హస్తం ఉందన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో దోషి అయిన సంతోష్‌కు కూడా కోర్టు బెయిల్ ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ నేతలు మతోన్మాదాన్ని రెచ్చగొట్టి దేశానికి నష్టం కల్గించేవిధంగా చేస్తున్నారని విమర్శించారు.

స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి లౌకిక వాదాన్ని ప్రచారం చేసిన గాంధీని చంపిన గాడ్సేకు గుడులు కట్టించే పాలకుల ఏలుబడిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటులో గాంధీ పక్కన మతవాది సావర్కర్ ఫొటోను పెట్టాలనుకోవడం దారుణమన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశంలో కుబేరుల సంఖ్య పెరుగుతుండగా.. మరోవైపు పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తున్న వారు ప్రతిపక్షాలైనా.. ప్రజా సంఘాల వారైనా.. మేధావులు ఎవరైనా అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫెడరల్ వ్యవస్థను మనం కాపాడుకోకపోతే మునుముందు మరింత గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగ ప్రజాస్వామ్య, లౌకికతత్వం, సామాజిక న్యాయాన్ని కాపాడుకోవడం కోసం.. ఈనెల 17 నుంచి 28 వరకు జన చైతన్య యాత్ర నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ జాతాలకు ప్రజలు, మేధావులు, ప్రజాసంఘాల వారు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, కార్మికులు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎ.రాములు, నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, గద్వాల జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్‌రామ్‌రెడి, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ , కడియాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఉమ్మడిగా ఉద్యమం....

- తెలంగాణ బచావో సదస్సు తీర్మానం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజాస్వామిక తెలంగాణ కోసం ఉమ్మడిగా ఉద్యమించాలని తెలంగాణ బచావో సదస్సు తీర్మానించింది. శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ జరిగి 12 ఏండ్లైన సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కన్నెగంటి రవి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. 'త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ సంక్షోభాల చౌరస్తాలో భవిష్యత్తు అగమ్యగోచరంగా మారి చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేసింది. ఉద్యమ పార్టీగా అవతరించి బీఆర్ఎస్‌గా మారిన టీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో ఉద్యమ ఆకాంక్షల స్ఫూర్తిని దెబ్బతీసిందని విమర్శించింది. రాష్ట్రం దివాళా తీసింది. లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నా...వాటిని భర్తీ చేయలేదు. ధరణి పోర్టల్‌తో సమస్యలను మరింత పెంచింది. దళిత బంధు పూర్తిస్థాయిలో అమలయ్యే పరిస్థితి లేదు. సమగ్ర వ్యవసాయ విధానం, శాస్త్రీయ పంటల ప్రణాళికా రూపొందించలేదు. విద్యారంగాన్ని ధ్వంసం చేసింది. వైద్యరంగం ప్రయివేటుపరమైంది. తీవ్రమైన ఆర్థిక దోపిడీకి సాగునీటి ప్రాజెక్టుల రీ డిజైన్ కేంద్రాలుగా మారాయి. పేదల కోసమంటూ నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు పైరవీలతో కొందరు దక్కించుకుంటున్నారు. రాష్ట్రంలో ఏకస్వామ్య, నిరంకుశ పాలన అమల్లో ఉంది. కేంద్రంలో బీజేపీ రాష్ట్ర ప్రజల హక్కులను కాలరాస్తున్నది. వాటి సాధనలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయడం లేదు...' అని సదస్సు తీర్మానించింది.

ఈ నేపథ్యంలో ప్రజల ఆకాంక్షలే ఎజెండాగా ఐక్య ఉద్యమాల నిర్మాణం జరగాలనీ, వాటి నిర్మాణ బాధ్యత రాష్ట్ర ప్రజలు, ఉద్యమ శక్తులపై ఉందని సదస్సు అభిప్రాయపడింది. ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణానికి ఆటంకంగా ఉన్న రాష్ట్రంలోని అవినీతికర పాలన కూలిపోక తప్పదని స్పష్టం చేసింది. నిజమైన ప్రజాస్వామిక శక్తులు ప్రజలను ముందుకు నడిపించి, విజయం సాధించాలని పిలుపునిచ్చింది.

సదస్సులో టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, ప్రధాన కార్యదర్శి బైరి రమేశ్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ యోగేంద్ర యాదవ్, వీక్షణం వేణుగోపాల్, ప్రజా గాయకులు గద్దర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గోవర్ధన్, పీఓడబ్ల్యూ నాయకురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆదర్శమూర్తి : ఎంసీపీఐ(యూ)



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భారత సమాజానికి సావిత్రిబాయి పూలే ఆదర్శమూర్తి అని ఎంసీపీఐ(యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మనువాదన్ని పెంచిపోషిస్తున్న బ్రాహ్మణిజానికి, ఆచారాలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే తెచ్చిన సంఘ సంస్కరణల అమలులో సావిత్రిబాయి పూలే పాత్ర గొప్పదన్నారు. మహిళలందరికీ విద్య అందాలనీ, మానవ వికాసం జరగాలని ఆమె తపించారని కొనియాడారు. భారత సమాజం మార్పు కోసం నడుం బిగించిందన్నారు. ఆమె స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కుంభం సుకన్య పూల మాల వేశారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, వి. తుకారాం నాయక్, కన్నం వెంకన్న, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పని దినాలు పెంచాలి

మనుస్మృతి అమలుకు బీజేపీ కుట్రలు

- ఎమ్మెల్సీ కవిత దీక్షకు ఐద్వా మద్దతు
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-బోధన్

ఉపాధి హామీలో సంవత్సరానికి 200 పనిదినాలు కల్పించి, ప్రతి రోజూ రూ.600 వేతనం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఉర్దూఘర్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో హామీలే తప్ప కార్యాచరణ ఏమి చేయలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో మహిళలు సమాన అవకాశాలు పొందలేకపోతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 33శాతం మహిళ రిజర్వేషన్ అమలుచేస్తే 180 మంది మహిళలకు చట్ట సభల్లో అవకాశం వస్తుందని అన్నారు. అలాగే 33శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న దీక్షకు ఐద్వా ఆధ్వర్యంలో మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ఆకలి సూచికలో భారతదేశం ప్రపంచ దేశాల్లో 112వ స్థానంలో ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వ పాలనలో నిత్యావసర ధరలు పెరగడం కాకుండా ప్రజలు ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మహిళలు పౌష్టికాహారం కరువై రక్తహీనతతో బాధపడుతున్నారని, కావున ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని తొలగించి దాని స్థానంలో దేశ వ్యాప్తంగా మనుస్మృతిని అమలు చేయడానికి బీజేపీ కుట్రలు చేస్తుందని విమర్శించారు.

మనుస్మృతి అమలయితే మహిళల హక్కులు లేకుండా పోతాయని, మహిళలు ఆంక్షలతో ఇంటికే పరిమితమవుతారని అన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో మహిళలకు భద్రత కొరవడిందని, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోయిందని అన్నారు. అలాగే రాష్ట్రంలో ఇండ్లు లేక గుడిసెలలో ఉన్న వారికి పట్టాలిచ్చి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో పారిశ్రామిక కేంద్రం ఏర్పాటు చేస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు.

అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెతో పాటు ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బని లత, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్‌ను నాయకులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధరప్పా, రైతు సంఘం జిల్లా నాయకులు గంగామణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు గంగాధర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జంగం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏకీభవించనోడి పీక నొక్కడమే ఫాసిజం

- ఐక్యఉద్యమాలతో బీజేపీని ఓడిద్దాం
- ప్రజాపంథా సభలో ప్రొఫెసర్ హరగోపాల్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఏకీభవించనోడి పీకనొక్కడమే ఫాసిజం సహజలక్షణమని ప్రొఫెసర్ హరగోపాల్ చెప్పారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాయలసుభాష్‌చంద్రబోస్(రవన్న) ఏడో వర్ధంతి సభను నిర్వహించారు. కె రమ అధ్యక్షతన జరిగిన సభలో హరగోపాల్ మాట్లాడుతూ సామాజిక పునాదిలో పురుషాధిపత్యం, కులం, మతం ఆవహించి ఉన్నాయని చెప్పారు.దీంతో మహిళలపై హింస,అణచివేత పెరిగిపోయిందన్నారు. స్త్రీని రెండో తరగతి పౌరురాలుగా చూస్తున్నారని చెప్పారు. క్రింది కులాలపై ఆధిపత్యం కొనసాగుతున్నదన్నారు.తద్వారా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. మధ్యస్థ కులాలు కిందివైపు వస్తే..మార్పు వస్తుందనీ, పై కులాల వైపు పోతే ఫాసిజం వస్తుందని చెప్పారు. 1992లో రథయాత్ర చేసి, మతకొట్లాటలు సృష్టించి వేలాదిమంది చావుకు కారణమయ్యారని చెప్పారు.'భారత దేశంలో ఫాసిజం-ఆర్థిక రాజకీయ కారణాలు' అనే అంశంపై వీక్షణం ఎడిటర్ ఎన్ వేణుగోపాల్, 'ఫాసిజం-దళితుల, మైనార్టీలపై దాడులు' అంశంపై ప్రముఖ రచయిత సతీష్‌చందర్, 'ఫాసిజం-మహిళలు'అంశంపై సామాజిక విశ్లేషకులు దేవి, ఫాసిస్టు వ్యతిరేక పోరాటాల అవశ్యకత'పై పోటు రంగారావు ప్రసంగించారు.భారత రాజ్యాంగంలో ఆమోదించిన కొద్దిపాటి హక్కులు కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం,పేదరికం, అసమానతలతోపాటు సకలరంగాల్లో సంక్షోభాలు ఎదురవుతున్నాయని చెప్పారు. మరో పక్క మత ఉన్మాదం, విద్వేషం,కట్టలు తెంచుకుని ప్రజలమీద స్వైర విహారం చేస్తున్నదని చెప్పారు. తిండిమీద, కట్టుబొట్లమీద, విశ్వాసాలమీద, స్వేచ్ఛాహక్కులమీద ఆంక్షలు విధిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్నే ధ్వంసం చేసి మనువాదరాజ్యాంగ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. దేశభక్తియుత శక్తులతో ప్రజాస్వామిక వాదులతో ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్, కె రంగయ్యాజి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఎం హన్మేష్, ఎస్ఎల్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 125 భూచట్టాలు... ఒకే చట్టం తీసుకొస్తాం

- పొత్తులుండవ్...ఒంటరిగానే పోటీ :

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులను ఇబ్బంది పెడుతున్నదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 125 భూచట్టాలు ఉన్నాయనీ, వీటిని ఒకే చట్టం కిందకు తీసుకొస్తామన్నారు. మీ భూమి...మీ హక్కు పేరిట కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. భూమి సమస్యల పరిష్కారానికి పంచ సూత్రాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 119 నియోజక వర్గాలలోని గ్రామాల్లో ధరణి అదాలత్ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్టు వివరించారు. వచ్చే ఎన్నికల్లో పొత్తులుండవనీ, ఒంటరిగానే బరిలోకి దిగుతామని వివరణ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. పాత పెన్షన్ విధానాన్ని ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, జాతీయ అధికార ప్రతినిధి పవన్ ఖేరా, జాతీయ కార్యదర్శులు నదీమ్ జావిద్, చల్లా వంశీచంద్ రెడ్డి, సుప్రియ, చామల కిరణ్‌రెడ్డి, పుష్పలీల తదితరులతో కలిసి జైరాం రమేష్ విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో 60 లక్షల మంది పట్టాదారులు ఉంటే, దాదాపు 20 లక్షల మంది రైతులకు సమస్యలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో సంపూర్ణ సమగ్ర భూసర్వే జరుపుతామని చెప్పారు.

యూనివర్సిటీల్లో కనీస వేతనాలు అమలు చేయాలి

యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వెంకటేష్



నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలో నాన్ టీచింగ్, డైలీ వేజ్, ఎన్.ఎం.ఆర్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ తదితర ఉద్యోగులకు జీవో 63 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవాధ్యక్షులు జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో గౌరవ అధ్యక్షులు జె.వెంకటేష్, రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 18 యూనివర్సిటీలలో సుమారు 10 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. వీరిలో టైం స్కేల్, డైలీ వేజ్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ తదితర పద్ధతుల్లో నియామకాలు జరుగుతున్నా యన్నారు అయితే, రాష్ట్రంలో ఏ యూనివర్సిటీలోనూ ఈ సిబ్బందికి జాబ్ చార్ట్ లేదని, వేతనాల్లో తీవ్ర వ్యత్యాసాలు ఉన్నాయని తెలిపారు. ఒక్కో యూనివర్సిటీకి ఒక్కో వేతన నిర్ణయం అమలు చేయడం అన్యాయమన్నారు. యూనివర్సిటీల్లో నిర్ణయించిన కనీస వేతనాలు అతి తక్కువ ఉండగా, అందులోను ఏజెన్సీలు కార్మికుల వేతానాల్లో ఎక్కువ కోతలు విధిస్తున్నాయని చెప్పారు. 10 గంటల పని విధానం అమలులో ఉండటం వల్ల పని భారం పెరుగుతుందన్నారు. అధికారుల వేధింపులు, మహిళా ఉద్యోగుల పట్ల వివక్ష కొనసాగుతున్నదని తెలిపారు. యూనివర్సిటీలో తప్పనిసరిగా జీవో 63 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాల సర్వీస్ దాటిన వారిని టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కాంట్రాక్టర్ మారితే సిబ్బందిని తొలగించే అన్ ఫెయిర్ లేబర్ ప్రాక్టీస్ మానుకోవాలని సూచించారు. రిటైర్ అయిన సిబ్బందికి రూ.5 లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐపీఎఫ్ అమలు చేసి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. బస్సు పాస్ సౌకర్యం కల్పించి మహిళా ఉద్యోగులకు ఆరు నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.మహేందర్, సమ్మయ్య, ఎస్కే ఆవుర్, చిరంజీవి మహమ్మద్ సల్లర్ తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
5-2-183/184, మోదీ స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి.రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ-500003

డిమాండ్ నోటీసు

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 3తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద) [illegible]

క్ర.సం.1: రుణగ్రహీత పేరు: 1. శ్రీ తుమ్మ రమేశ్ బాబు, తండ్రి శ్రీ తుమ్మ కనకామల్లు, నివాసం: ఇ.నం. 18-1-127, ఉర్సు కరీమాబాద్, వరంగల్, తెలంగాణ-506002. మరియు: శ్రీ తుమ్మ రమేశ్ బాబు, మెసర్స్ శ్రీ రాము మెడికల్ & జనరల్ స్టోర్స్, 17-10-86, ఉర్సు కరీమాబాద్, ఉర్సు ఖిలా, వరంగల్, తెలంగాణ-506002. 2. శ్రీమతి తుమ్మ ఉమా రాణి, భర్త తుమ్మ రమేశ్ బాబు, నివాసం: ఇ.నం. 18-1-127, ఉర్సు కరీమాబాద్, వరంగల్, తెలంగాణ-506002.

ఖాతా నం: 1) పిసిఆర్029206607027, 2) ఎల్‌టిఆర్029207086176., బకాయి మొత్తాలు: 1వ లోన్ కొరకు ఖాతా నంబరు పిసిఆర్029206607027 ఆధారంగా రూ.7,43,929/- [illegible] & 2వ లోన్ కొరకు ఖాతా నంబరు ఎల్‌టిఆర్029207086176 ఆధారంగా రూ.14,60,496/- [illegible] 03.12.2022 [illegible]

[illegible]

తేదీ: 09.03.2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032. [illegible] ఘన్సోలి, నవి ముంబయి-400710.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు

ఏదైతే, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుంచి రుణ సాయాన్ని పొందారు. (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమాల్గమేట్ అయ్యారు, దీని తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్‌ను శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది. [illegible]

క్ర.సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల యొక్క పేర్లు	ఎన్‌పిఎ తేది / రుణం మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి ఉన్న మొత్తం
1	[illegible]	31-03-2021 Rs. 50,00,000/-	02-07-2022 Rs. 1,08,99,761/-

[illegible]

తేదీ:10-03-2023, ప్రదేశం: వరంగల్ — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పోరేట్ కార్యాలయం: 1వ అంతస్తు, 'డేర్ హౌజ్', నం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై-600 001
శాఖ కార్యాలయం: మొదటి అంతస్తు, సర్వే నెం.256,257& 258, షాపు నెం.22, 23& 24, పాత బజార్, కరీంనగర్-505001.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 [illegible]

క్ర.సం.	రుణగ్రహీత పేరు మరియు చిరునామా & లోన్ నెంబర్	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి ఉన్న మొత్తం	స్థిరాస్తి సంబంధించిన వివరాలు	స్వాధీనం తేదీ
1	[illegible] (లోన్ అకౌంట్ నెంబర్ X0HERIM00003349543)	21-12-2022	[illegible]	[illegible]	09.03.2023

తేదీ:11-03-2023, ప్రదేశం: కరీంనగర్ — సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సంపాదకీయం


అబద్దాల 'కోర'లు

విభజన రాజకీయాలను తిరస్కరించకుంటే విద్వేషం పదే పదే దాడికి తెగబడుతూనే ఉంటుంది. చివరికది ప్రజల సామాజిక జీవితాన్నే విచ్ఛిన్నం చేస్తుంది. ఇలాంటి విఘాతాలకు కులోన్మాదం, మతోన్మాదం ఎలాంటి సాధనాలో ప్రాంతీయోన్మాదం కూడా అలాంటి సాధనమే. వీటన్నిటికీ అబద్ధమే పునాది. నిజం నిలకడమీద తెలుస్తుందన్న మాట నిజమేగానీ,

> భారత ప్రజలలో పరస్పర అనుమానాలు, ద్వేషాలు సృష్టించడం వీరికి కొత్తేమీ కాదు. ఇంకా చెప్పాలంటే అదే వీరి విధానం. కొద్ది రోజుల క్రితం సాక్షాత్తూ కేంద్ర హెూంమంత్రి వర్యులే కర్నాటకలో మాట్లాడిన మాటలు మనం విన్నాం.. "తమ పొరుగు రాష్ట్రమైన కేరళ పట్ల జాగ్రత్తగా ఉండాలం"టూ ఆయన కన్నడ ప్రజలల్లో అపోహలు రేకెత్తించడం గుర్తు తెచ్చుకుంటే ఈ కుతంత్రం ఎంత విస్తృతమైనదో మనకు మరింత బోధపడుతుంది.

ఆలోపు అబద్ధం సృష్టించే అనర్థం అంతా ఇంతా కాదు. కేవలం అపోహలకూ అంతఃకలహాలకే కాదు, ఒకోసారి అది క్రూరమైన హింసోన్మాదానికీ దారితీస్తుంది. ఈ విషయం విభజనవాదులకూ విద్వేషకారులకూ తెలిసినంతగా మరెవరికీ తెలియదంటే అతిశయోక్తి కాదు. అందువల్ల ఇప్పుడు తమిళనాడులో వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ దేశమంతటా కలకలం రేపిన అసత్య వార్తలూ బూటకపు వీడియోలు యాధృచ్ఛికమని ఎంతమాత్రమూ అనుకోలేం. సామరస్యానికి చిచ్చుబెట్టి, శాంతికి ఉచ్చుబిగించే ఈ "ఫేక్ న్యూస్" ఎంత ప్రమాదకరమైనదో, వీటి వెనుక ఎలాంటి శక్తులుంటాయో అర్థం చేసుకోవడానికి ఈ తమిళనాడు ఉదంతం ఓ తాజా ఉదాహరణ.

ఈ ఉదంతంలో చెలరేగిన విద్వేషానికి రెండు వీడియోలు కారకాలు. ఇందులో మొదటిది రెండు గ్యాంగ్‌ల మధ్య జరుగుతున్న హింసాత్మకమైన ఘటనకు సంబంధించినది కాగా, రెండవది ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణకు సంబంధించినది. ఈ రెండూ బీహార్‌కు చెందిన వలస కార్మికులపై తమిళనాడులో జరుగుతున్న దాడులుగా ప్రచారంలో కొచ్చాయి. ఇంకేముంది... తక్షణమే వీటిపై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై స్పందిస్తూ... "ఇది ఉత్తరాది కార్మికులపై ఊచకోత - దీనికి కారణం డీఎమ్‌కే హిందీ వ్యతిరేకత" అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు ట్వీట్ చేశారు. పనిలోపనిగా ఈ రెండు వీడియోలకు గతంలో తమిళనాడు మంత్రి ఒకరు హిందీ ఆధిపత్యాన్ని విమర్శించిన వీడియో ఒకటి జోడించారు. ఆ వెంటనే ఉత్తరప్రదేశ్ బీజేపీ అధికార ప్రతినిధి ప్రశాంత్ పటేల్ ఉమ్రావ్ రంగంలోకి దిగారు. ఆయన ఈ రెండు వీడియోలకు, గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ ఫొటోను జతచేసారు. "బీహారీలపై తమిళనాడులో ఊచకోత సాగుతున్నా, తేజస్వీ స్టాలిన్‌తో అంటకాగుతున్నాడు" అని వ్యాఖ్యానించాడు. ఇది బీహారీలకే అవమానమని రెచ్చిపోయాడు. ఆపైన ఆ ఉన్మాదం దేశమంతా అంటుకుంది. సామాజిక మాధ్యమాల్లో అట్టుడికింది.



అయితే ఈ వివాదానికి కేంద్రమైన ఈ రెండు వీడియోలు పచ్చి అబద్ధాలు కావడం విశేషం. మొదటిది వలస కార్మికులకు ఏ మాత్రం సంబంధంలేని రెండు ముఠాల ఘర్షణకు సంబంధించినది కాగా, రెండవది అసలు తమిళనాడుకే సంబంధంలేనిది. త్రిపురలో ఓ బిహారీవాలాకు ఓ జార్ఖండ్‌వాలాకు జరిగిన వ్యక్తిగత తగాదాకు సంబంధించినది. ఇది వెంటనే అప్రమత్తమైన తమిళనాడు ప్రభుత్వంతో పాటు, ఇలాంటి అసత్య వార్తలను ఛేదించే "ఆల్ట్‌న్యూస్"కి చెందిన జుబైర్ వంటి నిజపరిశీలనా నిపుణులు సైతం తేల్చి చెప్పిన సత్యం. ఈ దాడుల పుకార్లతో పాటు, రైల్వే స్టేషన్‌లలో నిండిన బీహారీ కార్మికులను చూపుతూ... "హింసకు భయపడి పారిపోతున్న వలస కార్మికులు" అని ప్రచారం చేసిన వార్తలు కూడా పచ్చి అబద్ధం. వారంతా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా హెూలీ పండగ కోసం ఇండ్లకు వెళుతున్నారన్నది అసలు నిజం. కాగా, ఈ తప్పుడు కథనాలను దేశమంతా వ్యాప్తి చేసినవారంతా కాషాయ శ్రేణులూ, వారి హిందూత్వ నెట్‌వర్క్‌లో భాగస్వాములైన వారే కావడం గమనార్హం. తక్షణమే అప్రమత్తమై ఈ గుట్టు రట్టు చేసిన తమిళనాడు ప్రభుత్వానికీ, జుబైర్ వంటి ఫేక్‌న్యూస్ ఛేదకులకూ మనం కృతజ్ఞతలు చెప్పుకోవాలి. లేదంటే ఇది దేశంలో ఎంత విద్వేషాన్ని రగిలించేదో, ఎంత హింసకు పురికొల్పేదో..!

పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా తమిళనాడు అభివృద్ధిలో ఉత్తరాది వలసకార్మికుల పాత్ర కాదనలేనిది. అలా ఉత్తరాదికి చెందిన లక్షలాది కుటుంబాలు అక్కడ స్థిరపడిపోయాయి. దీనిని ఆసరాగా చేసుకుని, ఈ కలహాలు సృష్టించడం ద్వారా తమిళనాడులో పాగా వేయడం, ఎనిమిదేండ్ల తమ విధ్వంసక పాలనలో ఉత్తరాదిన బలహీనపమవుతున్న తమ పునాదిని సంఘటితం చేసుకోవడం ఈ విద్వేష వ్యూహాల లక్ష్యంగా కనిపిస్తున్నది. ఇది పసిగట్టిన స్టాలిన్ "మా ఉత్పత్తిలో భాగస్వాములవుతున్న కార్మికులందరూ మావారే. వారి భద్రతకు మాది పూచీ" అంటూ భరోసానివ్వడం స్వాగతించదగినది. కానీ కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసం రెండు భాషల మధ్య, రెండు రాష్ట్రాల మధ్య, రెండు ప్రాంతాల మధ్య విద్వేషాలు రగిలించి, దేశాన్ని రెండు వ్యతిరేక శిబిరాలుగా విభజించే బీజేపీ కుట్రలనేమనాలి? అయినా భారత ప్రజలలో పరస్పర అనుమానాలు, ద్వేషాలు సృష్టించడం వీరికి కొత్తేమీ కాదు. ఇంకా చెప్పాలంటే అదే వీరి విధానం. కొద్ది రోజుల క్రితం సాక్షాత్తూ కేంద్ర హెూంమంత్రి వర్యులే కర్నాటకలో మాట్లాడిన మాటలు మనం విన్నాం.. "తమ పొరుగు రాష్ట్రమైన కేరళ పట్ల జాగ్రత్తగా ఉండాలం"టూ ఆయన కన్నడ ప్రజలల్లో అపోహలు రేకెత్తించడం గుర్తు తెచ్చుకుంటే... ఈ కుతంత్రం ఎంత విస్తృతమైనదో మనకు మరింత బోధపడుతుంది.



> రైతు సంఘాలకు సంబంధించినది కూడా. మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు జరిపిన విస్తృత నిరసనలకు మీడియా కవరేజ్ లభించింది. బహుశా, కార్మిక సంఘాల నుంచి కూడా ఇలాంటి నిరసనల కోసం మీడియా సంస్థలు ఎదురుచూస్తున్నాయి.

పత్రికా సమావేశం.. ఓ జర్నలిస్టు అనుభవం!

ఏ.ఎం.జిగీశ్

జాతీయ అధినాయకత్వానికి సంబంధించిన పత్రికా సమావేశానికి కేంద్ర కార్మిక సంఘం (సెంట్రల్ ట్రేడ్ యూనియన్) ఇటీవల నన్ను ఆహ్వానించింది. ప్రభుత్వరంగ సంస్థల(పీఎస్‌యూ) ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా యూనియన్ ఆందోళనను ప్రారంభిస్తున్నది. యూనియన్ కొన్ని అంశాల్లో ప్రభుత్వానుకూల వైఖరి తీసుకున్నందున, రాజకీయంగా కొన్ని ముఖ్యమైన అంశాలకు ఈ పత్రికా సమావేశం నాకు ఉపయోగపడుతుందని నేను అనుకున్నాను.

సమావేశానికి ఐదు నిమిషాల ముందే నేను అక్కడకు చేరుకున్నాను. కొంతసేపటి వరకు అక్కడ ఏమీ జరగలేదు. ఆలస్యం జరిగినందుకు క్షమాపణలు చెప్పడానికి యూనియన్ సిబ్బంది నా దగ్గరకు వచ్చింది. అర్ధగంట తర్వాత కూడా అక్కడ ఉన్న ఒక్కగానొక్క రిపోర్టర్‌ను నేనే. అయితే నిర్వాహకులు ఎలాగోలాగా చివరకు ఒక్క యూట్యూబర్‌ను సమావేశానికి రప్పించగలిగారు. నిరసన కార్యక్రమాలకు సంబంధించి జాతీయ కార్యదర్శి ప్రకటన చేశారు. పార్లమెంటుకు మార్చ్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు ఆ ప్రకటనలో ఉన్నాయి. నిరసనలకు సంబంధించి ఆయనను నేను కొన్ని ప్రశ్నలు అడిగాను కానీ... పత్రికా విలేకరులు, ఫొటోగ్రాఫర్ల కోసం ఏర్పాటు చేసిన స్నాక్స్, బంగ్లా స్వీట్లు, రెండు పెద్ద ఫ్లాస్కుల్లో టీ, కాఫీని యూనియన్ ఏం చేస్తుందన్న దాని గురించి మాత్రం నేను ఆయనను అడగలేదు. ఆ తర్వాత 25వేల మంది కార్మికులు (వీరిలో అధికం పీఎస్‌యూల నుంచి వచ్చినవారున్నారు) హాజరైన పార్లమెంటు మార్చ్‌ను నేను కవర్ చేశాను. ఇది కొత్తేం కాదు. సుదీర్ఘకాలంగా కార్మిక సంఘాలను నేను కవర్ చేస్తున్నాను. యూనియన్ల రాజకీయ అనుబంధాలతో సంబంధం లేకుండా... యూనియన్ కార్యక్రమాలకు హాజరయ్యే జర్నలిస్టుల హాజరు మాత్రం పేలవంగా ఉంటుంది. ప్రముఖ కార్మిక నాయకులు ఎం.కే పంధే ఒకసారి జర్నలిస్టు మిత్రులకు ఒక విషయం చెప్పారు. భారత్‌లో యూపీఏ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు పిలుపునిచ్చే సమ్మెలో ఎంత మంది కార్మికులు పాల్గొన్నారన్న దాని గురించి తాను బీబీసీ, ది గార్డియన్ వంటి విదేశీ మీడియా పబ్లికేషన్లపై ఆధారపడ్డానని అన్నారు.


12 కేంద్ర కార్మిక సంఘాలకు కలిపి దేశవ్యాప్తంగా ఆరు కోట్ల మందికి పైగా కార్మికుల సభ్యత్వం ఉన్నది. ఈ యూనియన్లు, ఫెడరేషన్ల సభ్యత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలిస్తాయి. కొన్నిసార్లు కేంద్ర ప్రభుత్వ వెరిఫికేషన్ ప్రక్రియ జరగలేదు. మిస్డ్‌కాల్స్‌తో సభ్యత్వ నమోదు జరిపే రాజకీయ పార్టీల్లా కాకుండా, ఈ యూనియన్ల సభ్యత్వానికి సంబంధించి ఆడిట్ జరుగుతుంది. రిజిస్ట్రార్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లకు కార్మిక సంఘాలు తమ రిటర్న్‌ను ఫైల్ చేస్తాయి. ఈ సమయంలో సభ్యత్వరశీదు తప్పనిసరి. ఈ యూనియన్లతో లక్షలాది మంది ప్రజలు మిళితమై ఉంటారు. కానీ, వారు వారికి సంబంధించిన సమస్యలు, అంశాలు మాత్రం నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.

కార్మికులు, రైతులు, నిరుద్యోగ యువత జీవనోపాధికి సంబంధించిన సమస్యలను ట్రేడ్ యూనియన్లు లేవనెత్తుతాయి. వాటి డిమాండ్లు పార్లమెంటులో ప్రతిధ్వనిస్తాయి. వాటి విధానానికి ఒక విలువ ఉంటుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సమావేశాల్లో అవి ప్రశంసలకు నోచుకుంటాయి. ఇటీవల సింగపూర్‌లో జరిగిన ఐఎల్ఓ సమావేశంలో ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల ప్రభుత్వాలు, పలు కంపెనీల యజమానులు, కార్మిక సంఘాలు భారత కార్మిక ప్రతినిధుల మాటలను చాలా శ్రద్ధతో ఆలకించారు. అయితే, భారత్‌లో మాత్రం కార్మిక సంఘాల కార్యకలాపాలు, డిమాండ్లు మాత్రం విస్తృతంగా మీడియాలో కవర్ కావడం లేదు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో పాలుపంచుకున్న కార్మిక సంఘం సీనియర్ నాయకులు అమర్‌జీత్ కౌర్ మాట్లాడుతూ... కార్మికుల సమస్యలకు సంబంధించిన నిష్పాక్షికత ప్రాథమిక సూత్రాన్ని అనేక మీడియా సంస్థలు మరిచిపోయాయి. "నయాఉదారవాదం అమలు తర్వాతే ట్రేడ్ యూనియన్లు, కార్మికులను విస్మరించే ట్రెండ్ ఊపందుకున్నది. కార్మిక సంఘాలు ఎల్లప్పుడూ అభివృద్ధికి వ్యతిరేకులుగా చిత్రీకరించబడ్డాయి. విధానకర్తలు, యజమానులకు అనుకూలంగా అనేక మీడియా సంస్థలు పక్షపాతంతో వ్యవహరిస్తున్నాయి. కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. కానీ దీనిని విస్మరించడమే సులువు అని మీడియా గుర్తించింది" అని ఆమె అన్నారు. "బీబీసీ, ఏఎఫ్‌పీ, ఇతరుల కవరేజీకి ధన్యవాదాలు. బ్రిటన్‌లో నర్సులు, ఫ్రాన్స్‌లో కార్మికుల సమ్మె గురించి తెలుసుకున్నాము. అయితే, జార్ఖండ్‌లో కోల్‌మైనర్ల సమ్మెగురించి మనలో ఎంత మందికి తెలుసు?" అని ప్రశ్నించారు.

ఈ అంశం రైతు సంఘాలకు సంబంధించినది కూడా. మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు జరిపిన విస్తృత నిరసనలకు మీడియా కవరేజ్ లభించింది. బహుశా, కార్మిక సంఘాల నుంచి కూడా ఇలాంటి నిరసనల కోసం మీడియా సంస్థలు ఎదురుచూస్తున్నాయి.

- 'ది హిందూ' సౌజన్యంతో
అనువాదం: గోవర్ధన్

బలమైన ప్రతిపక్షం అత్యావశ్యకం


దుష్యంత్ దవే

స్వాతంత్ర్యం సాధించి 75సంవత్సరాలు, రిపబ్లిక్ స్థాపన 74సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మన దేశం "ఆజాదీ కా అమృత మహెూత్సవ్"ను జరుపుకొని ఉండవచ్చు. కానీ దేశంలో ఇంకా చాలా తీవ్రమైన వైరుధ్యాలు ఉన్నాయి. దేశంలో దుర్భరమైన పేదరికం ప్రబలుతుంది. ధనికులు, పేదలకు మధ్య తీవ్రమైన విభజన ఏర్పడింది. సందిగ్ధమైన పరిస్థితులు చట్టబద్ధ పాలనపై ప్రభావం చూపుతాయి. అంతగా బాగాలేని పాలన ప్రజాస్వామ్యం, రిపబ్లిక్‌ల ఉనికికి తీవ్రమైన సవాళ్ళను సృష్టిస్తాయి.

కులం, మతాల ప్రాతిపదికన దేశంలో విభజన ఏర్పడిన ఫలితంగా శత్రుత్వం కాకపోయినా తీవ్ర అపనమ్మకం సృష్టించబడింది. ఒక శక్తివంతమైన ప్రజాస్వామ్యం కోసం, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్ష పార్టీకి ఒక్క అంగుళం మాత్రం అవకాశం కూడా ఇవ్వడానికి ఇష్టపడడం లేదు. మాటల దాడులు, ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల్లో రాజకీయ అస్థిరతతోపాటు రాజకీయ కుట్రలు, అనేక కేంద్ర సంస్థలతో "దాడులు", "తనిఖీలు" చేయించడం ద్వారా కేంద్రం నిరంతరం ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుంటుంది.

బలహీనమైన రాజ్యాంగ సంరక్షణా వ్యవస్థ, సంస్థల కారణంగా భారత సర్వోన్నత న్యాయస్థానంతో సహా న్యాయ వ్యవస్థ కూడా ఈ దాడుల్ని నిరోధించడంలో ఆలస్యం చేస్తుంది. ఉదాహరణకు న్యాయ వ్యవస్థ వర్తించే బల నిరూపణ, ప్రతిపక్ష పార్టీల పాలిత ప్రభుత్వాలను కూల్చడానికి, పాలకపార్టీ ప్రయత్నాలకు సహాయపడడానికి

> స్వాతంత్ర్యం సాధించిన తరువాత దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఈ దేశంలో ఆధిపత్యం చెలాయించిన కాంగ్రెస్ పార్టీ, ఆరోగ్యవంతమైన ప్రతిపక్షాన్ని అడ్డుకోవడం ద్వారా తన అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాలనే ప్రయత్నం చేసింది. ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రధానమైన ఆయుధంగా ఉండేది.అయినా, నేడు కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్ష పార్టీలు దేశంలో ప్రస్తుత ప్రజాస్వామ్యం పరిస్థితిపై ఫిర్యాదులు చేసే పరిస్థితికి నెట్టబడ్డాయి.

మాత్రమే దోహదం చేస్తున్నట్టు కనిపిస్తుంది. ఇది పూర్తిగా పనికిమాలిన న్యాయ సంబంధిత ఆయుధం. సర్ విన్సన్ చర్చిల్ పేర్కొన్నట్టు... ప్రజాస్వామ్యంలో "చిన్న వ్యక్తి" యొక్క అధికారాన్ని కాపాడేందుకు ఎన్నుకోబడిన ఎంఎల్‌ఏలు ప్రలోభాలకు గురి కాకుండా నిరోధించే నూతన మార్గాలను న్యాయవ్యవస్థ వెతకాల్సిన అవసరం ఇప్పుడు ఉంది.

కాబట్టి, 'అమృత్' ఎక్కడుంది? మన రాజ్యాంగ నిర్మాతలు ఒక భిన్నమైన భారతదేశాన్ని ఊహించినట్లు మన రాజ్యాంగ పరిషత్ చర్చలు తెలియజేస్తున్నాయి. నవంబర్ 5, 1948న హెచ్.వీ.కామత్ ఇలా పేర్కొన్నాడు... "రాజ్యం కోసం వ్యక్తి కంటే కూడా వ్యక్తి కోసమే రాజ్యం ఉనికిలో ఉండే 'రాజ్యం' కోసం ప్రయత్నం చేయడానికి భారతీయులమైన మనం ముందుకు సాగుతామని నేను ఆశిస్తున్నాను. కనీసం మనం ఈ స్ఫూర్తిని మన స్వంత రాజకీయ సంస్థల్లో తీసుకొని వచ్చే ప్రయత్నం చేద్దాం. మనం ఈ పని చేయకుంటే, నేడు రాజ్యాంగ పరిషత్‌లో చేస్తున్న మన ప్రయత్నం భారతీయ ప్రజల యొక్క రాజకీయ మేథోప్రతిభను ప్రతిబింబించదు. యుగాల నాటి భారతదేశం చనిపోదు లేదా తన చివరి సృజనాత్మక మాటను మాట్లాడలేదు. ఆమె జీవిస్తుంది, తన కోసం, మానవ కుటుంబం కోసం ఎంతో కొంత చేయాలని ఆమెకు ఉంది."

ఏడు దశాబ్దాలుగా మనం ఈ మార్గంలో పయనించామా? విభజన శాశ్వతంగా ఉండాలని కోరుకునే వారికి హెచ్.వీ.కామత్ వివరించిన సంఘటనే సమాధానం. 1927లో మద్రాస్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాన్ని గురించి ఇలా చెప్పాడు... "మీరు భారత రాజ్య కార్యదర్శి లేదా భారత ప్రభుత్వం నుండి ఎలాంటి రక్షణలు కావాలని" ముస్లింలను అడిగారు పండిట్ మదన్ మోహన్ మాలవ్య. మేము ఇక్కడే ఉన్నాం గదా, ఇంకా ఎలాంటి రక్షణలు మీరు కోరుతున్నారు? ఆ ఉపన్యాసం తరువాత, మౌలానా మొహమ్మద్ ఆలీ వేదిక మీదకు వెళ్ళి మాలవ్యను కౌగిలించుకొని ఇలా అన్నారు, "నేను ఏ రక్షణలూ కోరడం లేదు. మేము భారతీయ రాజకీయ సమూహంలో భారతీయులుగా జీవించాలని కోరుకుంటున్నాం. బ్రిటిష్ ప్రభుత్వం నుండి మేము ఎలాంటి రక్షణలను కోరుకోవడం లేదు. పండిట్ మాలవ్యా నే మాకు మంచి రక్షణ."

ప్రతిపక్షం, ఒక 'అవసరమైన చెడు'

రాజ్యాంగంలో చెప్పిన దానికి, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేయడంలో రాజ్యాంగబద్ధమైన, పరిపాలనా అధికారుల వైఫల్యం, భారతదేశం ఎంత అప్రజాస్వామికమైనదో తెలియజేస్తుంది. రాజ్యాంగ పరిషత్‌లో ప్రతిపక్ష సభ్యుల ప్రాముఖ్యతపై చర్చిస్తూ, మే 20, 1949న జెడ్.హెచ్.లారీ ఇలా పేర్కొన్నారు.... "అధికారం కలుషితం చేస్తుంది, సంపూర్ణమైన అధికారం పూర్తిగా కలుషితం చేస్తుందని ప్రతి ఒక్కరికీ తెలుసు. అధికారంలోకి వచ్చే ప్రతీ రాజకీయ పార్టీ తన పట్టును శాశ్వతంగా నిలిపి ఉంచుకునేందుకు ప్రయత్నం చేసే మాట యదార్థం. పాలక పార్టీ ప్రభుత్వం నిరంకుశంగా దిగజారకుండా తనిఖీ చేసేది ఇతర పార్టీల ఉనికి మాత్రమే. పాలక పార్టీ మంత్రివర్గం, పాలక పార్టీ చర్యలపై కఠినమైన నిఘా పెంచడం ద్వారా పార్టీ ప్రభుత్వం నిరంకుశ పాలన వైపు దిగజారిపోకుండా ఈ ఇతర పార్టీలు అడ్డుకుంటాయి. దీనితో పాటు, ప్రభుత్వాన్ని నడిపే పార్టీ చర్యలపై స్థిరమైన విమర్శలు లేకుంటే పార్టీ ప్రభుత్వ పనితీరు సరియైన రీతిలో ఉండదు."

"ఒకవేళ ప్రతిపక్ష నాయకునికి జీతం చెల్లించే విధానం ప్రతిపక్షం సృష్టిని, ఆరోగ్యవంతమైన ప్రతిపక్ష పార్టీ సృష్టిని ప్రోత్సహిస్తే, ప్రతిపక్ష నాయకునికి జీతం చెల్లించాలనే జెడ్.హెచ్. లారీ సూచనను, భవిష్యత్ పార్లమెంట్, ఈ దేశానికి బాధ్యత వహించే వారు దృష్టిలో ఉంచుకుంటారు అనే విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదని" టీ.టీ.కృష్ణమాచారి అన్నాడు.

"ఒక ఆరోగ్యకరమైన ప్రతిపక్షం కచ్చితంగా ఉండాలి అనే దానిని నేను అంగీకరిస్తాను. ఈ ఆరోగ్యకరమైన ప్రతిపక్షంలోని ముఖ్యమైన వ్యక్తికి మంచి అవకాశం వచ్చింది. ఆయన ప్రతిపక్షాన్ని ఎందుకు ప్రారంభించలేదో నాకు తెలియదు. ఇదంతా చూస్తే నాకు ఆశ్చర్యం వేసింది. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలకు మించి దేశ సంక్షేమాన్ని మెరుగుపరిచే విధంగా ఉన్నాయా వారి చర్యలు?" అని ఎం.ఏ.అయ్యంగార్ అన్నారు. "ప్రతిపక్షం ఒక అవసరమైన చెడు అనీ, అధికారంలో ఉన్న పార్టీకి పూర్తి స్థాయిలో పని ఇవ్వడమే ప్రతిపక్షం యొక్క విధి" అని బిశ్వనాథ్ దాస్ అభిప్రాయపడ్డారు.

స్వాతంత్ర్యం సాధించిన తరువాత దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఈ దేశంలో ఆధిపత్యం చెలాయించిన కాంగ్రెస్ పార్టీ, ఆరోగ్యవంతమైన ప్రతిపక్షాన్ని అడ్డుకోవడం ద్వారా తన అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాలనే



ప్రయత్నం చేసింది. ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రధానమైన ఆయుధంగా ఉండేది.అయినా, నేడు కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్ష పార్టీలు దేశంలో ప్రస్తుత ప్రజాస్వామ్యం పరిస్థితిపై ఫిర్యాదులు చేసే పరిస్థితికి నెట్టబడ్డాయి.

కానీ వారంతా సమిష్టిగా ఆరోగ్యకరమైన ఒకే ప్రతిపక్షంగా ఉన్నారా? వారి మాటలు, చేతలు అన్నీ దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. వారి చర్యలు ఈ దేశ సంక్షేమాన్ని మెరుగు పరిచేందుకు ఉద్దేశించినవేనా? వారు ఒకే గొంతుకతో మాట్లాడక పోవడం అనేది పాలక పార్టీ ప్రతీ ఎన్నికలో విజయం సాధించేందుకు మార్గం సుగమం చేస్తుంది.

> ప్రస్తుత పాలక పార్టీ, ఒకప్పుడు రామ్‌నారాయణ్ సింగ్ చెప్పిన ఈ మాటలను గుర్తుంచుకోవాలి... "ఈ దేశంలో మనం ఇప్పడే స్వేచ్ఛను సాధించుకున్నాం. మన స్వంత పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షం అనేది లేదు. ఇక్కడ పరిస్థితులు ఎలా మారుతున్నాయో నేను చూస్తూనే ఉన్నాను. కాబట్టి మన చర్యల్ని విమర్శించి, సమీక్షించే ఒక బలమైన ప్రతిపక్షం ఉండాలని నేను అభిప్రాయపడుతున్నాను. ప్రతిపక్షం అంటే ఇష్టం లేని, నిత్యం అధికారంలోనే ఉండాలని కోరుకునే ప్రభుత్వం దేశభక్తియుత ప్రభుత్వం కాదు, అది దేశద్రోహపూరిత ప్రభుత్వం అవుతుంది."

మన రాజ్యాంగాన్ని సంరక్షించడంలో దేశ పౌరుల కర్తవ్యాల పై అవగాహన కల్పించడం ఎలా అన్నదే మన దేశం ముందున్న సవాల్. స్వేచ్ఛను అసంబద్ధం చేస్తున్న రాజకీయ వర్గం ముందు ఇప్పుడు ప్రజలు ప్రేక్షకపాత్రను పోషిస్తున్నారు. ఇజ్రాయిల్‌లో న్యాయ వ్యవస్థను బలహీనపరచడానికి ప్రధాని, బెంజమిన్ నేతన్యాహూ తయారుచేసిన ప్రతిపాదనలను అక్కడి ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. కానీ నేడు మన దేశంలో మనకు ఏముంది?

ఒక బలమైన, ఆరోగ్యవంతమైన ప్రతిపక్షాన్ని కలిగి ఉండడంలో పొందిన వైఫల్యం, అధికార పార్టీ నిరంకుశ ధోరణితో తన స్థానాన్ని శాశ్వతం చేసుకోవడానికి కారణభూతమవుతుంది. భారత సుప్రీంకోర్టుపై మంత్రులు, ఇతరులు నిరంతరం చేస్తున్న దాడులు, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం పట్ల అంతగా గౌరవం చూపడం లేదని రుజువు చేస్తున్నాయి. ప్రస్తుత పాలక పార్టీ, ఒకప్పుడు రామ్‌నారాయణ్ సింగ్ చెప్పిన ఈ మాటలను గుర్తుంచుకోవాలి... "ఈ దేశంలో మనం ఇప్పుడే స్వేచ్ఛను సాధించుకున్నాం. మన స్వంత పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్షం అనేది లేదు. ఇక్కడ పరిస్థితులు ఎలా మారుతున్నాయో నేను చూస్తూనే ఉన్నాను. కాబట్టి మన చర్యల్ని విమర్శించి, సమీక్షించే ఒక బలమైన ప్రతిపక్షం ఉండాలని నేను అభిప్రాయ పడుతున్నాను. ప్రతిపక్షం అంటే ఇష్టం లేని, నిత్యం అధికారంలోనే ఉండాలని కోరుకునే ప్రభుత్వం దేశభక్తియుత ప్రభుత్వం కాదు, అది దేశద్రోహపూరిత ప్రభుత్వం అవుతుంది." అధికారంలో ఉన్న పార్టీ, ప్రతిపక్ష పార్టీ రాజ్యాంగం పట్ల వాటి విధులను, బాధ్యతలను గుర్తించి, రాజ్యాంగ నిర్మాతల ఆశలను, ఆశయాలను గౌరవించి, భారతదేశ ప్రజల సంక్షేమం కోసం పని చేస్తాయని ఆశిద్దాం.

("ది హిందూ" సౌజన్యంతో)
అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు వరమా? శాపమా?

సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం పారంభిం చింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోక పోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు.


ఫిరోజ్ ఖాన్
9640466464

బ్యాటరీ తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల కనుగొన్నట్టు కేంద్ర గనుల శాఖ ప్రకటించింది. 59లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్టు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండో స్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఏపీ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార్ఖండ్, కర్నాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో ఐదు బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయా ప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది.

పర్యావరణంపై తీవ్ర ప్రభావం

లిథియమ్ అయినా ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికి తీయాలంటే ప్రకృతి, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికి తీయడానికి ప్రయత్నిస్తే 'జోషి మఠ్' లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూ ఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బన ఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభనష్టాలను బేరీజు వేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలీవియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనుల శాఖ అంచనా వేసినట్టు జమ్మూకాశ్మీర్‌లో 59 లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభా వంతో వాటిని వెలికితీసినా... అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏ మేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురు నిల్వలను కనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్ పాట్ కొట్టినట్టే భారతదేశ పరిస్థితి ఉండబోతున్నదనే వాదనా ఉన్నది.

చరిత్రను పరిశీలిస్తే...

ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్ద ఎత్తున సహజ నిక్షేపాలను కనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్ని చూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సష్టించుకొని



అభివృద్ధి దిశలో పయనించగా, సరైన ప్రణాళికలు లేకుండా మరికొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేక రంగాల్లో వెనకబాటుకు గురయ్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే ఆస్ట్రేలియా, రువాండా లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కనుగొన్నారు. వీటి వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో వీటికి భిన్నమైన ఉదాహరణలు సైతం మనకు కనిపిస్తాయి.

'డచ్ డిసీజ్' ఒక ఉదాహరణ

సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. అక్కడ ఇతర రంగాలు అభివద్ధి చెందకపోవడం, అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ 'ఆయిల్' రంగం వైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి.

ఇతర దేశాలను పరిశీలిస్తే...

గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తి స్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో

> ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా..పూర్తి స్థాయిలో వాటిపై ఆధారపడక పోవడమే మంచిది. ఆ నిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుండా... సరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి లాభాలను విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి. అంతేకాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపర్చాలి. అవినీతికి ఆస్కారం ఇవ్వొద్దు.

'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులు రాకుండా తప్పించు కోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యుఎఇ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్‌లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి.

ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా..పూర్తి స్థాయిలో వాటిపై ఆధారపడక పోవడమే మంచిది. ఆ నిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుండా... సరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి లాభాలను విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో ఖర్చు చేయాలి. అంతేకాకుండా వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను వైవిధ్యపర్చాలి. అవినీతికి ఆస్కారం ఇవ్వొద్దు. అప్పుడే అన్ని పరిస్థితులను ఎదుర్కొనేలా దేశ ఆర్థిక వ్యవస్థను తయారు చేయవచ్చు. లేకుంటే ఆ సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలే దేశానికి శాపంగా మారుతాయి.

ఎదురైన సమస్యల్ని ఇతర ఉద్యోగులతో పంచుకోవడం, వారి ప్రవర్తన గురించి అసహనం వ్యక్తం చేయడం వంటివి చేస్తుంటారు. అయితే దీనికి బదులు మీకు ఎవరితోనైతే సమస్య ఎదురైందో ఆ విషయం గురించి వారితోనే నేరుగా మాట్లాడడం మంచిది.



కెరీర్‌లో ఎదగాలంటే..?

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా, ఉద్యోగాల్లో ఉన్నత పదవుల్ని అధిరోహిస్తున్నా జీతభత్యాలు, అవకాశాలు.. వంటి విషయాల్లో ఇప్పటికీ కొన్నిచోట్ల సమస్యలు తప్పడం లేదు. మరి పని ప్రదేశంలో నెలకొన్న ఇలాంటి పురుషాధిక్య ధోరణి నుంచి బయటపడాలంటే కొన్ని అంశాల్ని దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో మనమూ తెలుసుకుందాం...

ఆఫీసుల్లో జరిగే మీటింగుల్లో మాట్లాడడానికి, తమ అభిప్రాయాల్ని వెల్లడించడానికి పురుషుల కంటే మహిళలు తక్కువ ఆసక్తి కనబరుస్తున్నారని ఓ అధ్యయనంలో తేలింది. అయితే ఒకవేళ మహిళలు సమావేశాల్లో మాట్లాడినప్పటికీ ఇతరులు మధ్యలో కలగజేసుకుని డిస్టర్బ్ చేయడానికి ప్రయత్నిస్తారట. మహిళలు చెప్పేది అంత విలువైన విషయం కాదని వారు భావించడమే అందుకు కారణంగా భావిస్తారని ఈ అధ్యయనం చెబుతుంది. దాంతో మహిళలు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్నారు. కాబట్టి మన అభిప్రాయాలను విలువైనవిగా గుర్తించి వాటిని ఆఫీసు మీటింగుల్లో నిర్భయంగా, నిస్సందేహంగా వ్యక్తపరచాలని సూచిస్తున్నారు నిపుణులు. ఇలా మనం మన అభిప్రాయాల్ని పంచుకోవడం మొదలుపెట్టి దాన్నే కొనసాగించడం వల్ల వినేవారు కూడా మరింత శ్రద్ధ, ఆసక్తిని కనబరిచే అవకాశం ఉంది. దాంతో మనలో ఆత్మవిశ్వాసం మరింతగా రెట్టింపవుతుంది. అది మనం చేసే పనిపై సానుకూల ప్రభావం చూపి మనల్ని మరింత ముందుకు తీసుకెళ్తుందనడంలో సందేహం లేదు.

నేరుగా వారితోనే...

పని ప్రదేశాల్లో అటు బాస్‌తోనైనా, ఇటు ఇతర ఉద్యోగులతోనైనా అప్పుడప్పుడు చిన్న చిన్న ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అయితే ఇలాంటప్పుడు కొందరు ఫలానా వారి నుంచి వారికి ఎదురైన సమస్యల్ని ఇతర ఉద్యోగులతో పంచుకోవడం, వారి ప్రవర్తన గురించి అసహనం వ్యక్తం చేయడం వంటివి చేస్తుంటారు. అయితే దీనికి బదులు మీకు ఎవరితోనైతే సమస్య ఎదురైందో ఆ విషయం గురించి వారితోనే నేరుగా మాట్లాడడం మంచిది. దాంతో మీ సమస్యకు పరిష్కారం దొరకడంతో పాటు మీలో ఉన్న ధైర్యం గురించి కూడా వారికి తెలుస్తుంది. మీవైపు నుంచి ఎలాంటి తప్పు లేకుండా ఉంటే మీ ఈ ప్రవర్తన మిమ్మల్ని మరింత ముందుకు వెళ్లేందుకు దోహదం చేస్తుందే తప్ప మీ పురోగతిపై ఎలాంటి ప్రతికూలత చూపదు.

ప్రశంసలు స్వీకరించండి

ఒక ప్రాజెక్ట్ పైన పని చేస్తున్నప్పుడు అది విజయవంతం కావడానికి సర్వశక్తులూ ధారపోస్తాం. మన ప్రయత్నంలో విజయం సాధించినప్పుడు పైఅధికారులు మన పనిని మెచ్చుకోవడం సహజమే. ఇలాంటి సందర్భాలలో కొంతమంది 'ఇందులో నాదేం లేదు..' అంటూ ఆ ప్రాజెక్ట్ కోసం తాము ఎంతగా కష్టపడిందీ చెప్పుకోరు. ఇలా చేయడం వల్ల వారే ఆ పనిని పూర్తిచేయడంలో ముఖ్య భూమిక పోషించినప్పటికీ వారి ప్రతిభ, శక్తియుక్తుల గురించి ఇతరులకు తెలియకపోవచ్చు. కాబట్టి మీరు చేసిన పనికి పైఅధికారుల నుంచి అందిన ప్రశంసల్ని హుందాగా స్వీకరించండి. తద్వారా మీలో ఆత్మవిశ్వాసం, పని పట్ల మక్కువ పెరగడంతో పాటు కెరీర్‌లోనూ పురోగతి సాధించవచ్చు.

నాయకులు మీరే...

పని ప్రదేశంలో మహిళలు పురుషుల కంటే మెరుగ్గా రాణిస్తున్నప్పటికీ, తమ సృజనాత్మక ఆలోచనల్ని వ్యక్తపరుస్తున్నప్పటికీ ఒక్కోసారి కెరీర్‌లో ఎదగలేకపోతుంటారు. కారణం.. అసమానత. మీరూ ఇలాంటి వారిలో ఒకరా? అయితే బాధపడాల్సిన పనిలేదంటున్నారు నిపుణులు. మీ అందరికీ ఒక టీమ్ లీడర్ ఉన్నప్పటికీ మీకు మీరే నాయకురాలిగా భావించాలి. మీరు చేసే పనిలో నాణ్యత, మీ సృజనాత్మకతను సందర్భం వచ్చినప్పుడల్లా బయటపెట్టాలి. మీకు వచ్చిన ఆలోచనల్ని మీలోనే దాచుకోకుండా మీరేం చేయాలనుకుంటున్నారో అందరి ముందు ధైర్యంగా చెప్పగలగాలి. అప్పుడే మీలోని నాయకురాలి గురించి అందరికీ తెలుస్తుంది. ఇలా మీరు చూపిన ధైర్యాన్నే మార్గదర్శకంగా తీసుకొని మరింతమంది ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారందరికీ మీరే లీడర్ అవుతారు. దాంతో మీరు అంచెలంచెలుగా ఎదుగుతూ కెరీర్‌లో ఉన్నతి సాధిస్తారనడంలో సందేహం లేదు.



అందుకు భయమెందుకు?

మనకు అప్పగించిన బాధ్యతల విషయంలో ఎంతటి ప్రతిభ కనబరుస్తున్నప్పటికీ కొంతమంది తగిన పదోన్నతులు అందుకోలేకపోతుంటారు. తమ ప్రతిభ గురించి ఉన్నతాధికారులతో స్పష్టంగా మాట్లాడకపోవడమే ఇందుకు కారణం అంటున్నారు నిపుణులు. 'నేను సమర్థంగా పనిచేస్తున్నాను..' అని మీరు పూర్తి విశ్వాసంగా ఉన్నట్లయితే మీ పనికి తగిన గుర్తింపు లభించట్లేదని మీ పైఅధికారులతో నిర్భయంగా మాట్లాడండి. మీరు చేసే పనికి తగిన జీతం లభించట్లేదని కూడా వారితో చర్చించండి. అప్పుడు వారు మీ ధైర్యాన్ని గ్రహించడంతో పాటు మీ పని గురించి సమీక్షించి మీరు అర్హులైతే మీకు ప్రమోషన్ ఇవ్వడం, జీతభత్యాలు పెంచడం.. వంటివి చేస్తారు. దాంతో మీలో ఆత్మవిశ్వాసం, పని పట్ల మక్కువ మరింత పెరుగుతాయి. అలా కాకుండా ఎంత పని చేస్తున్నా ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉన్నట్లయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మీరు మీ ఉద్యోగంలో ఎదగలేరు. ఉన్నత స్థానాల్ని అధిరోహించలేరు.

పిల్లలు పరీక్షలకు సిద్ధమవుతుంటే..?



పిల్లలకు పరీక్షలు. చదివినవన్నీ జ్ఞాపకం ఉండాలిలి.. చదవడానికి ఓపిక ఉండాలంటే పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలంటున్నారు నిపుణులు.

- పరీక్షలప్పుడు పిల్లల్లో సాధారణంగానే ఆందోళన, ఒత్తిడి మొదలవుతుంది. ఇవి కూడా శరీరంలోని శక్తిని హరిస్తాయి. నిస్సత్తువగా మారుస్తాయి. ఆరోగ్యంతోపాటు జీవక్రియలు సమన్వయం చేయగల శక్తి పిల్లలకు ఉండాలంటే పోషక విలువలున్న బ్యాలెన్స్‌డ్ డైట్ ద్వారానే వీలవుతుంది.
- శరీరం డీహైడ్రేట్ కాకుండా మంచినీళ్లను తాగించాలి. శారీరకంతోపాటు శ్వాస సంబంధిత వ్యాయామాలను చేయిస్తే తగినంత ఆక్సిజన్ అంది, శరీరం శక్తిమంతమవుతుంది.
- కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లుసహా పాల ఉత్పత్తులు, తాజా కూరగాయలు, పండ్లు వంటివి రోజువారీ ఆహారంలో ఉండాలి. కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని తీసుకుంటే నిద్ర వస్తుందని కొందరు భావిస్తారు. కానీ వీటిలో పీచు, చక్కెర స్థాయులు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచడమే కాకుండా శరీరాన్ని శక్తిమంతంగా మారుస్తాయి.
- అన్నం, గోధుమ, బీన్స్, అరటిపండ్లు వంటివి జీర్ణమవడానికి కొంత సమయం పడుతుంది. దీంతో కాస్తంత మందంగా అనిపించే అవకాశం మాత్రమే ఉంటుంది. అయితే వీటిని పిల్లలకు అందించడం తప్పనిసరి. అలాగే పండ్లు, పాల ఉత్పత్తుల్లోని కార్బొహైడ్రేట్లు, కాల్షియం వంటివి పిల్లలను ఒత్తిడికి దూరంగా ఉంచుతాయి. పండ్లతో చేసే స్మూతీలు రుచికరంగానూ ఉంటాయి. చదువుపై ఏకాగ్రతను పెంచుతాయి.
- మూడుపూట్ల కడుపునిండా తినిపించాలి అనుకోవద్దు. కాస్త వెలితిగానే పెట్టండి. అయితే అన్నిరకాల ప్రయోజనాలూ అందేలా చూడాలి. ఉదయం ఇడ్లీ, దోశ, ఉడికించిన గుడ్లు, పండ్లు, టోస్ట్, కూరగాయల ముక్కలు, మొలకలు ఉంచిన శాండ్‌విచ్ వంటివి కడుపు నిండేలా ఇవ్వాలి.
- మధ్యాహ్నభోజనం తేలికగా అరిగేలా ఉండాలి. ఇందులో తక్కువ మోతాదులో గింజధాన్యాలు, విత్తనాలు వంటివి మంచిది. ఇవి విటమిన్ ఈ, అసంతృప్త కొవ్వులు, ప్రొటీన్లను పుష్కలంగా శరీరానికి అందిస్తాయి. కార్బొహైడ్రేట్లను సమన్వయం చేస్తాయి. ఈ పోషకాలన్నీ మెదడు పనితీరును ఆరోగ్యంగా ఉంచి జ్ఞాపకశక్తిని పెంచుతాయి.
- సాయంకాలం స్నాక్స్‌గా చేప లేదా చికెన్‌ను నూనెతోకాకుండా ఎయిర్‌ఫ్రై చేసి ఇస్తే మంచిది. అలాగే డిన్నర్ తక్కువగా తేలికగా జీర్ణమయ్యేలా క్రీంలేని వెజిటబుల్ లేదా ప్రొటీన్లుండేలా సూప్స్ ఇవ్వాలి.

ఒత్తిడిని మాయం చేస్తాయి

వ్యక్తిగత లేదా వృత్తిపరమైన జీవితాల్లో భాగంగా మనకు అప్పుడప్పుడూ ఎదురయ్యే సమస్యలు మనలో మానసిక ఒత్తిడి, ఆందోళనను కలిగిస్తుంటాయి. ఇలాంటి పరిస్థితులు ప్రస్తుతం అందరి జీవితాల్లోనూ సర్వసాధారణంగా మారిపోయాయి. అందుకే వీటి నుంచి బయటపడడానికి చాలామంది వ్యాయామం, ధ్యానం.. వంటివి చేయడంతో పాటు వారికి నచ్చిన పనులు చేయడం.. వంటి ప్రత్యామ్నాయ మార్గాల్ని కూడా అనుసరిస్తున్నారు. అయితే ఇంట్లో మనం ఎంతో ఇష్టంగా పెంచుకునే కొన్ని మొక్కలు కూడా మనలో ఉండే మానసిక ఆందోళనల్ని దూరం చేస్తాయి. కొన్ని మొక్కలు మన మూడ్‌ని ప్రభావితం చేయడమే కాదు.. ఒత్తిడి, ఆందోళనల్ని తగ్గించి తిరిగి మనల్ని ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. ఇంతకీ ఆ మొక్కలేంటో తెలుసుకుందాం...



తులసి: మన చుట్టూ ఉండే ఆకుపచ్చని మొక్కలు కంటికి ఇంపుగా కనిపించడమే కాదు.. వాటి నుంచి వెదజల్లే సువాసనలూ మనలోని ఒత్తిడిని దూరం చేస్తాయి. అలాంటి వాటిలో తులసి కూడా ఒకటి. దీనిలో ఉండే లినాలూల్ అనే సమ్మేళనం సువాసనల్ని వెదజల్లుతుంటుంది. దీన్ని పీల్చడం వల్ల ఎంత ఒత్తిడిలో ఉన్నా సరే ఉపశమనం కలుగుతుందట. ఇలా తులసి ఒత్తిడి, ఆందోళనల్ని దూరం చేసి మనసుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది.



రోజ్‌మేరీ: ఇంటీరియర్ డిజైనింగ్‌లో భాగంగా చాలామంది దీన్ని ఇంటి అలంకరణకు ఉపయోగిస్తుంటారు. ఇలా ఇంటి అందాన్ని రెట్టింపు చేసే ఈ మొక్క మానసిక సమస్యల్ని సైతం దూరం చేసి సానుకూల దృక్పథాన్ని పెంచుతుంది. కారణం దీన్నుంచి వెలువడే సువాసనే. అంతేకాదు దీని నుంచి తయారుచేసిన నూనెను సౌందర్యపరంగా ఉపయోగించడం, వంటకాల్లో వాడడం వంటివి మనకు తెలిసిందే. ఇలా ఇటు ఆరోగ్యాన్నీ, అటు అందాన్ని కూడా పెంపొందిస్తుందీ మొక్క.

గులాబీ: గులాబీ మొక్కతో మనలోని ఒత్తిడి, ఆందోళనలు దూరమవుతాయి. ఓ అధ్యయనం ప్రకారం.. ఒత్తిడితో సతమతమవుతున్న వారు ఈ పూల మొక్క వైపు కాసేపు తదేకంగా చూస్తే చాలు వారి ఒత్తిళ్లన్నీ మాయమై మనసంతా సంతోషంతో నిండిపోతుందట. మరి మీ మూడ్ కూడా సంతోషంగా మారిపోవాలంటే గులాబీ మొక్కపై మీరూ ఓ లుక్కేయండి.



లావెండర్: పర్పుల్ కలర్‌లో కంటికి ఇంపుగా కనిపించే పూల మొక్క లావెండర్. చాలా అరుదుగా కనిపించే ఈ మొక్క ఖరీదు కూడా చాలా ఎక్కువే. ఇది వెదజల్లే సువాసనలు మనలోని మానసిక ఆందోళనల్ని దూరం చేసి మనసుకు ప్రశాంతతను చేకూరుస్తాయి. కాబట్టి ఇంత ఖరీదైన మొక్కను ఇంట్లో పెంచుకునే అవకాశం లేనప్పుడు లావెండర్ ఫ్లేవర్‌తో తయారుచేసిన సెంటెడ్ క్యాండిల్స్, రూమ్ ఫ్రెషనర్స్.. మొదలైన వాటిని ఇంట్లో భాగం చేసుకోవాలి. దాంతో కూడా ఆందోళనగా ఉన్నప్పుడు మన మూడ్‌ని సంతోషంగా మార్చుకునే వీలు ఉంటుంది.

గిరిజనులను గెంటేసేందుకే బీజేపీ కుట్ర..

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేట్ల కోసమే.. : ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న అటవీ భూముల్లో బహుళ జాతి కంపెనీల ప్రవేశానికి అటవీ చట్టాలు అడ్డంకిగా వున్నాయి. విలువైన సహజ వనరులు, ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు ఆటంకంగా వున్న చట్టాలను వారికి అనుకూలంగా సవరించే పని మోడీ ప్రభుత్వం నెత్తినెత్తుకుంది. అందుకు కొత్త నియమ నిబంధనలు ప్రతిపాదించింది. అటవీ ప్రాంతంలో లీనియర్ ప్రాజెక్టులను (జాతీయ రహదారులు, పైపులైన్లు, ట్రాన్స్‌మిషన్...) ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలు నిర్మిస్తున్నాయి. లీనియర్ ప్రాజెక్టుల నిర్మాణానికి గిరిజన గ్రామసభ అనుమతి అక్కర్లేదని 2013లో కేంద్ర అటవీ మంత్రిత్వశాఖ జారీ చేసిన ఉత్తర్వులను 2019లో ఎ.పి హైకోర్టు కొట్టేసింది. గిరిజన గ్రామసభకు వున్న విస్తృత అధికారాన్ని న్యాయస్థానం గుర్తించడంతో, ముసాయిదా బిల్లులో గ్రామసభను సంప్రదించాలని మాత్రమే కేంద్ర బీజేపీ ప్రభుత్వం పేర్కొన్నది.

నిబంధనలకు పాతర..

అటవీ సంరక్షణ చట్టం 1980 ప్రకారం అటవీ భూమిని ఇతర ప్రయోజనాలకు వినియోగించాల్సి వచ్చినప్పుడు తప్పనిసరిగా చట్టంలోని నిబంధనలు పాటించాలి. 1. ముందుస్తు గ్రామసభ అనుమతి తీసుకోవాలి. 2. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి. 3. అడవులు పెంచడానికి ప్రత్యేక భూమి కేటాయించాలి. ఈ నిబంధనలు కార్పొరేట్ శక్తులకు అడ్డుగా వుండడంతో వీటికి సవరణ పేరుతో పాతరేసింది. మైనింగ్ కోసం ఐదు హెక్టార్ల భూమిని డి-రిజర్వ్ చేయడానికి, ఆక్రమణ భూమిని క్రమబద్ధీకరించడానికి కేంద్ర ప్రభుత్వ సలహా కమిటీ సిఫార్సు అవసర మనీ, 2003లో జారీ చేసిన నియమాలను పక్కనబెట్టి, మోడీ సర్కారు కొత్త నియమాలు తీసుకొచ్చింది. క్లాజ్ 9(బి)-1 ప్రకారం గ్రామసభ లేదా హక్కుల పరిష్కార ప్రస్తావన లేదు. క్లాజ్ 9(బి)-2 ప్రకారం డి-రిజర్వుడు ఆర్డర్‌ను జారీ చేయడానికి గ్రామసభకు వున్న అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం బలవంతంగా లాక్కొన్నది. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే ఆదివాసుల హక్కులు హరించబడతాయి.



సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా..

కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును కూడా పరిగణలోకి తీసుకోవటం లేదు. ఆదివాసుల సాంప్రదాయ హక్కులతో ముడిపడిన హక్కుల నిర్ధారణ తర్వాతే... అటవీ భూమి మళ్లింపు అనుమతులను పరిశీలించాలని ఒడిశా మైనింగ్ కార్పొరేషన్‌కు కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖకు మధ్య నడిచిన కేసులో...2013 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అటవీ హక్కుల అమలు విషయంలో గ్రామసభ పాత్రను, అటవీ భూమి మళ్లింపు విషయంలో వాటి అనుమతి అవసరాన్ని తీర్పులో స్పష్టం చేసింది. అయినా మోడీ సర్కారు మొండిగా గ్రామసభ, అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వులను లెక్క చేయకుండా రాజ్యాంగ హక్కులను హరిస్తున్నది.

ఉద్యమమే..

అటవీ భూముల వాడకంపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమని పలువురు రాజకీయ, పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రబాద్ నల్లమల ప్రాంతంలో యురేనియం తవ్వకాలకు కేంద్రం సిద్ధపడితే..గిరిజనులు, ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. దీంతో తాత్కాలికంగా వెనక్కి తగ్గింది. ఈ తరహాలోనే కేంద్రం తెస్తున్న నియమాలను నిలవరించేందుకు తగిన విధంగా ఉద్యమాలను నిర్మించటమొక్కటే మార్గమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రయివేటు డెవలపర్స్‌కు అన్ని అనుమతులు కేంద్రమే ఇచ్చిన తర్వాత..ఇక కలెక్టర్లతో పనేముంటుందని వారు ప్రశ్నిస్తున్నారు. గిరిజనుల హక్కులు,పరిరక్షణ, అంతా తూతూమంత్రంగా చేయటం తగదని వారు హితవు పలుకుతున్నారు.

మాణిక్‌రెడ్డికే మా మద్దతు

(మొదటిపేజీ తరువాయి)

నిలిచిందని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కూడా తమ సమస్యలపై పోరాడుతున్నారని తెలిపారు. తమ పోరాటాలకు మద్దతుగా నిలుస్తున్న, సమస్యల పరిష్కారం కోసం కొట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు.

ఈడీకి మరిన్ని అధికారాలు

(మొదటిపేజీ తరువాయి)

లాండరింగ్ చట్ట' (పీఎంఎల్‌ఏ) పరిధిని మరింత విస్తరిస్తూ, 'ఎన్‌ఫోర్స్‌మేంట్ డైరెక్టరేట్'ను రాజకీయ ఆయుధంగా మార్చుతోంది. ప్రతి రాష్ట్రంలో రాజకీయ నాయకుల్ని, ఎన్జీవో సంస్థల్ని 'ఈడీ' టార్గెట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్షాల ప్రభుత్వాల్ని కూల్చడానికి ఈడీ సోదాలు, సీబీఐ కేసులు, ఐటీ దాడుల్ని...మోడీ సర్కార్ ప్రయోగిస్తూ వస్తోంది. తద్వారా ప్రతిపక్షాల్ని బలహీనపరుస్తూ ఆయా రాష్ట్రాల్లో రాజకీయ లక్ష్యాల్ని సాధించుకుంటోందన్న విమర్శలున్నాయి. మరికొద్ది నెలల్లో దేశమంతటా సార్వత్రిక ఎన్నికల వేడి ఏర్పడనున్నది. ఈ నేపథ్యంలో 'ఈడీ' అధికారాల్ని విస్తరిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ తాజాగా రెండు నోటిఫికేషన్లు జారీచేయటం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఏమిటా మార్పులు?

రాజకీయ నాయకులు, ప్రముఖులు, రాష్ట్రాల సీఎంలు, రాష్ట్ర ప్రభుత్వ అధిపతులు, సీనియర్ నాయకులు, సైనిక అధికారులు, న్యాయ వ్యవస్థ, మిలటరీ ఉన్నతాధికారులు, రాష్ట్రాల కార్పొరేషన్ అధిపతులు, ప్రముఖ రాజకీయ పార్టీల ప్రతినిధులు..వీరందర్నీ 'పొలిటికల్లీ ఎక్స్‌పోజ్డ్ పర్సన్స్'గా (పీఈపీ) నోటిఫికేషన్ పేర్కొన్నది. ఈ నోటిఫికేషన్ ప్రకారం, వీరి ఆర్థిక లావాదేవీల్ని ప్రత్యేకంగా వర్గీకరిస్తూ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఇకపై ఆ సమాచారాన్ని నిల్వ చేయాల్సి ఉంటుంది. ఈడీ ఎప్పుడు కావాలంటే, అప్పుడు ఆ సమాచారం పొందే అధికారముంది. ఎన్జీవో సంస్థల నగదు లావాదేవీల్ని బ్యాంకులు ప్రత్యేకంగా వర్గీకరిస్తాయి. తమ క్లయింట్స్ వివరాల్ని 'నిటి ఆయోగ్'కు తెలపాల్సి ఉంటుంది. ఆర్థిక లావాదేవీల చరిత్ర అంతా ఈడీకి అందుబాటులో ఉంచుతాయి. ఆర్థిక సమాచారాన్ని బ్యాంకులు ఎలా అందజేయాలి, ఎంతకాలం పాటు ఆ సమాచారాన్ని నిల్వ ఉంచాలి? అన్నది వివరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే..దేశంలోని ప్రతిఒక్క రాజకీయ ప్రముఖుడి ఆర్థిక సమాచారం ఇకపై ఈడీకి అందుబాటులో రానున్నది.

121 మందిపై ఈడీ దాడులు

ఈ ఏడాది రాజస్థాన్, తెలంగాణ, కర్నాటక సహా కీలక రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2024 మే తర్వాత సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయి. పలు రాష్ట్రాల్లో రాజకీయ ప్రత్యర్థులపైకి కేంద్ర దర్యాప్తు సంస్థల్ని మోడీ సర్కార్ ఉసిగొల్పుతోంది. కేసుల పేరుతో వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతోంది. 2014 తర్వాత ప్రతిపక్షాలకు చెందిన 121మంది రాజకీయ నాయకులపై ఈడీ దాడులు జరిగాయి. బీహార్‌లో ఆర్జేడీ నేతలపై గతకొన్ని రోజులుగా ఈడీ దాడులు చేస్తోంది. దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్జీవోలను కేంద్రం టార్గెట్ చేస్తోంది. ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనల్ని కఠినతరం చేసి విదేశాల నుంచి ఎన్జీవో సంస్థలు విరాళాలు స్వీకరించకుండా చేసింది.

దాచుకున్న డబ్బులేవి..!

(మొదటిపేజీ తరువాయి)

జమ అవుతాయి. కానీ "ప్రభుత్వ అనుమతి కోసం" అని దరఖాస్తుదారులకు సమాధానం వస్తోంది. ఏండ్లకొద్ది బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కారణం ప్రభుత్వం వద్ద నిధుల్లేకేనని కార్మిక సంఘాలు చెప్తున్నాయి. ప్రభుత్వం తమ సమస్యలు గుర్తించి సకాలంలో డబ్బులు జమ అయ్యేట్టు చూడాలని ఉద్యోగులు కోరుతున్నారు.

ఆర్‌బీఐ నుంచి ఖాతాలో జమ అవుతాయి

జనరల్ ప్రావిడెంట్ ఫండ్ కోసం వచ్చిన దరఖాస్తులు జిల్లాలో సుమారు నాలుగు వేల వరకు ఉంటాయి. ఇక్కడి నుంచి ప్రభుత్వానికి పంపించాం. ఈ కుబేరు నుంచి ఆర్‌బీఐకి వెళ్తుంది. ఆర్‌బీఐ నుంచి డబ్బులు నేరుగా దరఖాస్తుదారుల ఖాతాల్లో జమ అవుతాయి.

- వెంకట్‌రెడ్డి , రంగారెడ్డి జిల్లా డీటీవో

తేజస్వీ యాదవ్ నివాసంలో ఈడీ సోదాలు

(మొదటిపేజీ తరువాయి)

ఘజియాబాద్‌లోని సమాజ్‌వాదీ పార్టీ నేత జితేంద్ర యాదవ్ నివాసానికి కూడా ఈడీ అధికారులు చేరుకున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రాగిణి భర్త జితేంద్ర యాదవ్. ఉద్యోగాలు ఇప్పించేందుకు కొంతమంది అభ్యర్థుల నుంచి ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం భూములు తీసుకుందని 'ల్యాండ్ ఫర్ జాబ్' కేసులో అభియోగాలు నమోదయ్యాయి. లాలూ, ఆయన భార్య రబ్రీదేవిని కొద్ది రోజుల క్రితం సీబీఐ ప్రశ్నించింది. తాజా తనిఖీల్లో ఆయన కుమారుడు, బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ ఢిల్లీ నివాసం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. బీహార్, ఉత్తరప్రదేశ్, ముంబయిలోని ఆయన కుటుంబానికి చెందిన పదులకుపైగా ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. లాలూ సన్నిహితుడు, ఎమ్మెల్యే అబూ దోజానా ఇంట్లో తనిఖీలు చేపట్టారు. మనీలాండరింగ్ కేసులో భాగంగా ఆధారాలను గుర్తించేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్టు ఈడీ సంబంధిత వర్గాలు వెల్లడించాయి. 2004 నుంచి 2009 వరకు కేంద్రలో యూపీఏ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలోనే 2008-09 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా..కొందరు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు వారి నుంచి లాలూ కుటుంబం భూములు, ఇతర ఆస్తులను లంచంగా తీసుకున్నట్టు వచ్చిన ఆరోపణలపై సీబీఐ విచారిస్తోంది. ఇప్పుడు మనీలాండరింగ్ విచారణలో భాగంగా ఈడీ సోదాలు నిర్వహించింది.

జిన్‌పింగ్‌కు మూడోసారి అధ్యక్ష బాధ్యతలు

(మొదటిపేజీ తరువాయి)

మూడోసారి పార్టీ పగ్గాలు అందుకున్న తొలినేతగా జిన్‌పింగ్ ఘనత సాధించారు. మొత్తం 2950మందికిపైగా సభ్యులు జిన్‌పింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక తర్వాత జిన్‌పింగ్ రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. హన్ జెంగ్‌ను దేశ ఉపాధ్యక్షుడిగా పార్లమెంట్ ఎన్నుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యంగా గుర్తింపు తెచ్చుకున్న 'పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ'కి నాయకత్వం వహించే 'కేంద్ర మిలటరీ కమిషన్' చైర్మెన్‌గా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ఎన్నుకుంటూ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ శుక్రవారం తీర్మానించింది.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఊహించని ట్విస్ట్

(మొదటిపేజీ తరువాయి)

అయ్యారు. ఆయన శుక్రవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఉపసంహరించుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ కోర్టులో దరఖాస్తు చేశారు. పిళ్లై దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు.. ఈడీకి నోటీసులు పంపించింది. శనివారం రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారంగానే కవితను విచారించేందుకు ఈడీ సిద్ధమవుతున్నది. నిజానికి 9న ఆమెను విచారించాల్సి ఉంది. అయితే ఆమె ముందుగానే ఖరారైన షెడ్యూల్ కారణంగా విచారణకు హాజరు కాలేకపోతున్నానని.. 11న విచారణకు హాజరవుతానని ఈడీకి తెలిపారు. ఈ నేపథ్యంలో అరుణ్ రామచంద్ర పిళ్లై ట్విస్ట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.

ఇప్పటికే పిళ్లై తన వాంగ్మూలంలో తను కవిత బినామీనని చెప్పారు. అలాగే ఆమె చెప్పినందునే తన ఖాతాలోకి రూ.32 కోట్లు వచ్చాయని ఈడీకి తెలిపారు. అలాగే కోటి రూపాయలు సైతం ఆయన సొంత అకౌంట్‌లో పడ్డాయి. అలాగే ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్‌నకు 32.5 శాతం వాటాలున్నాయి. వీటిలో సైతం కవితకు వాటాలందాయని ఈడీ చెబుతోంది. రేపు కవితను అరుణ్ రామచంద్ర పిళ్లై సమక్షంలోనే విచారించనున్నారు.

మనీశ్ సిసోడియాకు వారం రోజులు కస్టడీ పొడిగింపు

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు మరో వారం రోజుల ఈడీ కస్టడి పొడిగించింది. అంతకు ముందు సిసోడియాను 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో ఈడీ కోరింది. ఇప్పటివరకూ ఆయన సీబీఐ రిమాండ్‌లో ఉన్నారు. సీబీఐ రిమాండ్‌పై విచారణ ఇప్పటికే ఈనెల 21కి వాయిదా పడగా తాజాగా న్యాయస్థానం ఆయనను వారం రోజుల ఈడీ కస్టడీకి అప్పగించింది. మనీశ్ సిసోడియాతో పాటు కలిపి విచారించేందుకు ఇప్పటికే ఏడుగురికి నోటీసులు జారీ చేశామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తెలిపారు.

శ్రమ జీవుల సంస్కృతిని సర్వనాశనం చేస్తున్న మనువాదం

- దాన్ని ప్రతిఘటించాలి
- ప్రొఫెసర్ కంచ ఐలయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

శ్రమ జీవుల పోరాటాలను, సంస్కృతిని, వేల సంవత్సరాలుగా దేశనిర్మాణం కోసం చేసిన మహత్తర ప్రక్రియను సర్వనాశనం చేస్తున్న మనువాదాన్ని ప్రతిఘటించాలని ప్రొఫెసర్ కంచ ఐలయ్య అన్నారు. సావిత్రి బాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో స్వేచ్ఛ జేఏసీ అధ్వర్యంలో సావిత్రి బాయి యాదిలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, మతోన్మాదం, మనువాదాన్ని వ్యతిరేకిద్దాం అంటూ సాంస్కృతికోత్సవాలు ఆటపాట నిర్వహించారు. ఈ సందర్భంగా కంచ ఐలయ్య మాట్లాడుతూ.. విభిన్న సంస్కృతుల మధ్య జరుగుతున్న పోరాటలపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి పాటలు, నాటికలు, పాటలు రాయాలన్నారు. జేఏసీ కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ.. మనువాదుల దాడులను ప్రతిఘటించడానికి, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాటానికి స్వేచ్ఛ జేఏసీ ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా కవి జయరాజ్, అరుణోదయ గాయకులు విమలక్క, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు, కళాకారులు మష్టార్జీ, పులి కల్పన, భాస్కర్, స్వేచ్ఛ జేఏసీ భాగస్వామ్య సంస్థల నాయకులు కొల జనార్ధన్, జిడి సారయ్య, సంధ్య, ఝాన్సీ, వరలక్ష్మి, పి.శంకర్, తదితరులు ప్రసంగించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



నవతెలంగాణ - చొప్పదండి : విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ అన్నారు. మండలంలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్లో 2023 పదవ తరగతి ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హాజరై మాట్లాడారు. టాలెంట్ ఒక్కరి సొత్తు కాదని, ప్రతి వారిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందన్నారు. దానిని మనకు మనం గుర్తుంచుకొని పెద్దలు చెప్పిన విషయాలు గ్రహించుకొని ముందుకు సాగాలని సూచించారు. తాను చిన్నతనంలో చదువుకున్న తెలుగు వాచక పుస్తకంలో(ఎనిమిదవ తరగతి) వరదరాజులు పాఠాన్ని గుర్తుచేసుకొని దానిలోని నీతిని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్‌ను జ్ఞాపికను ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, సింగల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, ప్రిన్సిపాల్ రమేష్, సర్పంచులు చిలుక లింగయ్య, లావణ్య పెద్ది శంకర్, రామకృష్ణ, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కట్టెకోల లక్ష్మణ్, అజయ్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

బహ్రెన్‌లోని మీట్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-జగిత్యాల : బహ్రెన్‌లోని అడ్లియలో తెలుగు కళా సమితి, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ, భారత జాగతి ఆధ్వర్యంలో తెలుగు కళా సమితిలో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో డాక్టర్ సంజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బహ్రెయిన్‌లోని జగిత్యాల జిల్లాకి చెందిన కార్మికులను, ఉద్యోగులను కలిసి ఆప్యాయంగా పలకరించారు. బాగోగులు తెలుసుకొని, నియోజకవర్గ పరిధిలో వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. అనంతరం తెలుగు కళా సమితి, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ, భారత జాగృతి శాఖ ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, మురళి, హరిప్రసాద్, పనిభూషణ్ రెడ్డి, హనుమంతరావు, వంశీ,విజేందర్ రెడ్డి, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి
సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్



నవతెలంగాణ - హుజూరాబాద్ : మహిళా సాధి,కారత తోనే సమాజం అబి వృద్ధి చెందుతుం దని సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్ అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కరీంనగర్ జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో ఒక రోజు మహిళా సాధికారత శిక్షణ, అవగాహన సదస్సును ఎంపీడీవో ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కరీంనగర్ సీనియర్ సివిల్ జడ్జి బి సుజయ్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సీడీపీఓ భాగ్యలక్ష్మి, ఇన్‌చార్జి డీసీపీవో శాంత పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో పొలంలో రైతు మృతి



నవతెలంగాణ - మెట్‌పల్లి రూరల్ : కరెంట్ షాక్‌తో పొలంలోనే రైతు మృతి చెందిన ఘటన మెట్‌పల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల లింగం(55) తన పొలానికి ఎరువులు వేయడానికి ఉదయం వెళ్లాడు. కరెంటు తీగ తెగిపడి ఉండడానికి గమనించని లింగం పొలంలో అడుగుపెట్టగానే కరెంటు వైర్ కాలుకు తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉంది. ఈ కుటుంబం పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఘటనా స్థలాని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెట్‌పల్లి ప్రభుత్వాస్పత్రి మార్చురికీ తరలించినట్టు తెలిపారు.

17నుంచి అంగారిక టౌన్‌షిప్‌లో ప్లాట్ల వేలం



మాట్లాడుతున్న ఆర్డీవో

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలోని అంగారిక టౌన్షిప్ లోని157 ప్లాట్లకు వేలం వేయానున్నట్లు కరీంనగర్ ఆర్డీఓ ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం, నుస్తులాపూర్ గ్రామము లోగల రైతు వేదిక లో అంగారిక టౌన్షిప్ ప్రీ బీడ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ అంగారిక టౌన్షిప్ వేలం పాటలో పాల్గొనేవారు రూ.10వేలు డిస్టిక్ కలెక్టర్ కరీంనగర్ రాజీవ్ స్వగృహ పేరిట డీడీ తీసి సుడా కార్యాలయంలో అందజేసి టోకెన్ పొందాలన్నారు. వారు ఈ నెల 17,18,19 తేదీలలో జరిగే వేలంపాటలో పాల్గొనవచ్చన్నారు. పాత రాజీవ్ స్వగృహ అప్లికేంట్స్ వద్ద ఉన్న ఒరిజినల్ ఈ సేవ (5000, 3000) రసీదుతోపాటు ఏవైనా రెండు ఐడెంటి ప్రూఫ్‌ను సుడా కార్యాలయంలో సమర్పించి టోకెన్ తీసుకోవాలని తెలిపారు. ఎటువంటి చిక్కులు లేని డీటీపీసీ అనుమతి పొందిన ప్లాట్‌లను వేలం వేస్తున్నామని, అధిక సంఖ్యలో ఆశావాహులు, ఔ త్సహికులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల రమేష్, ఎంపిపిసి కొత్త తిరుపతి రెడ్డి, తిమ్మాపూర్ తహసీల్దార్ కనకయ్య , స్వగృహ ఏ ఈ చిరంజీవి, సుడా సీపీవో, డీటీసీపీవో ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యేలకు దళిత సంఘం నాయకుల పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆ మహనీయుని జయంతి ఏప్రిల్ 14న ప్రారంభిస్తున్నట్లు క్యాబినెట్ తీర్మానం చేయడాన్ని హర్షిస్తూ బీఆర్ఎస్ పార్టీ దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రసమయిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దళిత సంఘ సీనియర్ నాయకులు, సర్పంచ్ బోయిని కొమురయ్య ,నగునూరి బాబు, వంతడుపుల సంపత్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, కోయడ మురళి, గంగిపెల్లి సంపత్, పారునంది జలపతి,దుర్గం అశోక్, తూర్పాటి అజయ్,గాజా సాగర్,రోడ్డ రమేష్, అలువాల సంపత్, తాటిపెల్లి సంపత్,కిన్నెర అంజి, డప్పు తిరుపతి, కామేర ప్రభాకర్, సముద్రాల ఆనందం, ఎల్కపెల్లి లక్ష్మణ్, ఉప్పులేటి శంకర్ తాళ్లపల్లి నందకిషోర్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలం లోని మహాత్మ నగర్ గ్రామానికి చెందిన అడిశర్ల సత్తవ్వకు,కపపర్తి ప్రకాష్ కూతురు కు ముఖ్యమంత్రి మంజూరైన చెక్కులను రూ.60వేల,20వేల చెక్కులను బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అడిచర్ల సత్యానారాయణ, ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జక్కని రవీందర్ అందజేశారు. నిరుపేద ప్రజలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తాటి చెట్టు నుంచి గీత కారికుడికి గాయాలు

నవతెలంగాణ - శంకరపట్నం : తాటి చెట్టు నుంచి పడిన గీత కార్మికుడికి గాయాలైన ఘటన శంకటరపట్నం మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. కేశవపట్నం గ్రామానికి చెందిన మార్క లింగయ్య గౌడ్ శుక్రవారం తాటి చెట్టు పై నుండి ప్రమాదవ శాత్తు పడిపోయాడు. పక్కనే ఉన్న మరో గీత కార్మికులు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు వెంటనే హుజరాబాద్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. లింగయ్యగౌడ్‌ను పరిశీలించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం జమ్మికుంట ఆసుపత్రికి సిఫారసు చేశారు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం శనివారం శస్త్ర చికిత్స జరుపనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి



నవతెలంగాణ-కరీంనగర్ : హార్ట్‌ఎటాక్, కార్డియాక్ అరెస్ట్ అయిన వారికి తక్షణ సహకారాన్ని అందించడంలో ప్రధానంగా నిలిచే సీపీఆర్ విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. సీపీఆర్ విధానం, గర్భిణీల నమోదు, ఆస్పత్రిలో ప్రసవాలు, సీజనల్ వ్యాధులు, కంటివెలుగు క్యాంపుల నిర్వహణ, ఆరోగ్య మహిళ కార్యక్రమం అమలు, అసంక్రమిత వ్యాధులు, ఉచిత ల్యాబ్ పరీక్షలు, ఇతర ఆరోగ్య కార్యక్రమాల అమలుపై శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా వైద్యాధికారి జువేరియా, స్త్రీ శిశు సంక్షేమ అధికారి సబితా కుమారి, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి
ఉద్యమ కేంద్రంగా సీఐటీయూ కార్యాలయం

- కేంద్రం పెట్టుబడీదారులు, కార్పొరేట్లకు కొమ్ముకాస్తోంది
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్
- సీఐటీయూ హుజూరాబాద్ మండలం కార్యాలయం ప్రారంభం



సీఐటీయూ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్

నవతెలంగాణ - హుజురాబాద్ : మండల కేంద్రంలోని కార్మిక వర్గానికి, వారి సమస్యల పరిష్కారానికి, కార్మిక వర్గాన్ని చైతన్యం చేసేందుకు సీఐటీయూ కార్యాలయం వేదిక కావాలని, వేలాది మంది కార్మిక వర్గానికి ఏ సమస్య వచ్చినా మండలంలో సీఐటీయూ కార్యాలయం పోరాటాలకు అండగా ఉంటుందని కార్మికవర్గం ఐక్యంచేసి వారి సమస్యల పరిష్కారానికి దీనిని ఉద్యమ కేంద్రంగా తయారు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో సీఐటీయూ మండల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను మోడీ సర్కారు రద్దు చేస్తూ పెట్టుబడీదారులకు, కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందన్నారు. 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి కార్మిక వర్గ భవిష్యత్‌ను కార్పొరేట్, దోపిడీదారులకు తాకట్టు పెడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా కార్పొరేట్లకు అమ్మి వేస్తుందన్నారు. దేశ ప్రకృతి సంపదలన్నింటినీ కొల్లగొడుతూ భవిష్యత్ తరాలకు మనుగడ లేకుండా చేస్తున్న బీజేపీని కార్మిక వర్గం చైతన్యంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ సమస్యల పరిష్కారానికి పోరాటాలను రూపొందించాలని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గిట్ల ముకుంద రెడ్డి, కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డి, సహాయ కార్యదర్శి గుండేటి వాసుదేవ్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, జనగాం రాజమల్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, మండల కార్యదర్శి ఎండి అజ్జు, అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి, బిల్డింగ్ సంఘం జిల్లా అధ్యక్షులు కదిరి రమేష్, రాజకుమారి, హమాలి నాయకులు కొంకట, చంద్రయ్య ప్రభాకర్ ,రచపల్లి శంకర్, రైస్ మిల్ నాయకులు ప్రతాప శ్రీనివాస్, దాసరి మొగిలి రాచపల్లి లింగయ్య జంబుకం ఎంకన్న పళ్ళ తిరుపతి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్లు సహకరించాలి

- నిర్దేశిత లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్ల సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. డిసెంబర్ 2022కు సంబంధించిన త్రైమాసిక సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హులైన లబ్దిదారులకు తక్షణం రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు డిసెంబర్ 31నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ శుక్రవారం సంబంధిత బ్యాంకు అధికారులు, సంబంధిత ఏజెన్సీ సంస్థలతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు. జిల్లా వ్యవసాయ రుణాలకు సంబంధించి రూ.1176కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలు రూ.732 కోట్లు మంజూరు చేస్తూ, వార్షిక రుణ ప్రణాళిక కింద మొత్తం రూ.2320కోట్ల రుణాల్ని మంజూరు చేశామని వివరించారు. అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి రెండవ విడతలో 4710 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు. అలాగే సూక్ష్మ చిన్న, మధ్యతరహా రుణాల కింద రూ.217 కోట్లు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 195 మందికి మంజూరు చేశామని తెలిపారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వశక్తి సంఘాలకు రూ.376 కోట్లు, పట్టణ ప్రాంత సంఘాలకు రూ.37.5 కోట్లు అందించామని తెలిపారు. జిల్లాలో ప్రయివేటు బ్యాంకులు కొన్ని స్కీంలలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాంకర్లు స్టాండప్ ఇండియా స్కీం, డైరీ ఫార్మ్ ఫిషరీస్ పశుసంవర్థక పథకాలపై ఎక్కువ శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి, ఆర్బీఐ ఎల్‌డీఓ అనిల్ కుమార్, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ వంశీ కృష్ణ, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఫణి శ్రీనివాసులు, ఎఫ్ ఎల్ సీ. కోట మధు సూదన్ తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలి

అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్



నవతెలంగాణ -కరీంనగర్ : మార్చి 15నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని 51 సెంటర్లలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలు సజావుగా జరిగేలా చూడడంతో పాటు సకాలంలో పరీక్షా కేంద్రం లోపల విద్యార్థులు ఉండేలా చూడాలని, పరీక్షకు ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించ కూడదని తెలిపారు. పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే స్పందించేలా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ ఆర్డీఓ హరిసింగ్, డీఐఈఓ రాజ్యలక్ష్మి, జిల్లా ఫైర్ అధికారి టి.వెంకన్న, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, డిప్యూటి ఆర్ఎం ఎస్.చందర్ రావు, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వారాల జ్యోతి



పూలమాల వేస్తున్న డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

నవతెలంగాణ-కరీంనగర్ : నగరంలోని స్థానిక పద్మావతి కల్యాణ మండపంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిభాయిపూలే చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వారాల జ్యోతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్, దుప్పటపల్లి మురళి, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి గంగిపల్లి అరుణ, అధికార ప్రతినిధి సొల్ల స్వరూపరాణి, నాయకులు పాల్గొన్నారు.

30శాతం రిజర్వేషన్ సాధనకై పోరాడుదాం

విద్యార్థినులు, యువతులు, మహిళలు సావిత్రిభాయి స్ఫూర్తితో విద్య, మహిళలకు రిజర్వేషన్ సాధన కోసం పోరాటాలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి పిలుపునిచ్చారు. నగరంలోని స్థానిక జిల్లా కార్యాలయంలో సావిత్రిభాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్ పటేల్, తిరుపతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్ కో కన్వీనర్ నీరజ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మౌనిక, సంధ్య, నవీన పాల్గొన్నారు.

జోష్ నింపిన ఆల్ఫోర్స్ 'బ్లిస్'



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కార్పోరేటర్ భూమాగౌడ్, చైర్మెన్ నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కరీంనగర్ : సంస్కృతి సాంప్రదాయాలకు భారతదేశం గొప్ప నిలయమని, సమాజంలో ప్రతి ఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటించి ఆదర్శవంతంగా ఉండాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని స్థానిక వావిలాలపల్లిలో గల ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ మైదానంలో ప్రైమరీ బ్లాక్ 'బ్లిస్' పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ కోటగిరి భూమాగౌడ్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిలు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతీ మాత విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ.. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా అత్యాధునిక సౌకర్యాలతో విద్యనందిస్తూ సమాజానికి దిక్సూచిగా నిలవడం చాలా శుభపరిణామమని కొనియాడారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ప్రయత్నించాలని సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ట్వింకిల్..టాట్స్ ట్వింకిల్, ఓమై బటర్లై-అయామ్ విత్ు, హమారా దేశ ధర్త్ నృత్యాలు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. సుమారు 200 మంది విద్యార్థులు వివిధ పండ్లు, పూలు, రాష్ట్రాల సాంప్రదాయాలు దుస్తులతో విచ్చేసి వేడుకకు మరింత వన్నె తెచ్చారు.

హాల్‌టికెట్స్ వెబ్‌సైట్‌లో ఉంచాలి
ఇంటర్ బోర్డ్ అధికారికి వినతి పత్రం



నవతెలంగాణ-కరీంనగర్ : ఈనెల 15 నుంచి ఇంటర్ వార్షిక ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు జూనియర్ కాలేజీలతో సంబంధం లేకుండా విద్యార్థులకు హాల్‌టికెట్లను బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఇంటర్మీడియట్ జిల్లా అధికారికి సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. జిల్లా ఇంటర్ అధికారి టి.రాజ్యలక్ష్మీ శనివారం నుంచి హాల్ టికెట్లను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకునేలా ఏర్పాటు చేస్తామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బియ్యానీ తిరుపతి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధికార ప్రతినిధి బోయిని ప్రశాంత్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

మంత్రాల నెపంతో వృద్ధురాలిపై దాడి



నవతెలంగాణ - మల్యాల : మంత్రాలు చేయడంతో తన కుటుంబం అనారోగ్యం పాలవుతోందని పాశవికంగా వృద్ధురాలిపై దాడి చేశారు. ఈ ఘటన జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ చిరంజీవి కథనం ప్రకారం.. బల్వంతాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు బండారి లచ్చవ్వ ఇంటి పక్కన దస్తగిరి అనే వ్యక్తి ఉంటున్నారు. లచ్చవ్వ మంత్రాలు చేయడంతో కొంతకాలంగా తన కుటుంబం అనారోగ్యం బారిన పడుతున్నదని ఆమెతో గొడవలకు దిగారు. గతంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పంచాయితీ కూడా నిర్వహించారు. ఈ క్రమంలో శుక్రవారం లచ్చవ్వ తన సొంత పని నిమిత్తం గ్రామంలోకి రాగా దస్తగిరి, అతని కుమారుడు ఇబ్రహీం కలిసి కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో లచ్చవ్వ తలకు బలమైన గాయమైంది. సమాచారం తెలుసుకున్న లచ్చవ్వ కూతురు పద్మ, కొడుకు గంగయ్య ఘటన స్థలానికి చేరుకోగా వారిపై కూడా దుర్భాషలాడుతూ దాడి చేసినట్టు బాధితులు తెలిపారు. స్థానికులు వెంటనే లచ్చవ్వను ఆస్పత్రికి తరలించారు. తలకు కుట్లు పడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కొడుకు గంగయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతు జలపతి రెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-జగిత్యాల : రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. నెల రోజుల కిందట ఇద్దరు కూతుర్లతో సహా ఆత్మహత్య చేసుకున్న రైతు జలపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-జగిత్యాల: నేడు ఉదయం 9.30 గంటల నుంచి 11గంటల వరకు 33/11 కేవీ జగిత్యాల విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా పట్టణంలోని జగిత్యాలటౌన్-1, సెక్షన్ పరిధిలోని రాంబజార్, పురాణిపేట, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్, కృష్ణనగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టకాసంధి, సాయిరాం నగర్, గోవింద్‌పల్లి, శ్రీరాంనగర్, వెంకటాద్రినగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. వినియోగదారులు సహకరించాలని కె. అశోక్ అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

నవతెలంగాణ - రాయికల్ : 33కేవీ లైన్ విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని మైతాపూర్, కుమ్మరిపెల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఏడిఈ హరీష్,ఏఈ అర్జున్ శుక్రవారం తెలిపారు.శనివారం 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్తు అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు.విద్యుత్తు మరమ్మతుల సమయంలో రైతులు,వినియోగదారులు విద్యుత్తు అధికారుల పర్యవేక్షణ లేకుండా ఏలాంటి విద్యుత్తు పనులను చేపట్టరాదన్నారు.

నవతెలంగాణ-మానకొండూర్ : మండలంలోని మానకొండూర్, చెంజర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో మరమ్మతులు చేపట్టనున్న కారణంగా విద్యుత్ సరఫరాలో నేడు (శనివారం) అంతరాయం ఏర్పడనుందని మానకొండూర్, చెంజర్ల విద్యుత్ శాఖ ఏఈ లు ఫసి అహ్మద్, ఎం. రమేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. మానకొండూర్, వెల్ది, లింగాపూర్, పోచంపల్లి, ఊటూర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుంది. చెంజర్ల, గట్టుదుద్దేనపల్లి, గంగిపల్లి, కొండపల్కల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడనున్న అంతరాయనికి వినియోగదారులు సహకరించాలని ఏఈ లు కోరారు.

పదో తరగతి ప్రత్యేక తరగతుల పరిశీలన

నవతెలంగాణ - పెగడపల్లి : విద్యార్థుల్లో కనీస విద్యాసామర్థ్యాలపై, పదవ తరగతి పరీక్ష విధానం, పటిష్ట ప్రణాళికపై జిల్లా పర్యవేక్షణ బృందం శుక్రవారం పెగడపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల సందర్శించింది. పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులు, సాయంత్రం అల్పాహారం, పరీక్ష విధానం, అభ్యాస దీపికల వినియోగం, పటిష్ట ప్రణాళికతోనే ముందుకు వెళితే 100శాతం ఉత్తీర్ణత సాధించవచ్చునని పరీక్షలంటే భయం వీడి కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ అమలును ,ఉపాధ్యాయుల పాఠ్యాంశ బోధన స్థితిగతులను ,పరిశీలించి సంతప్తి వ్యక్తం చేస్తూ పలు సూచనలు చేశారు.

మైనార్టీ కార్పొరేషన్ లబ్దిదారుల ఎంపిక

నవతెలంగాణ - ఇబ్రహీంపట్నం : మండల పరిధిలో మైనార్టీ కార్పొరేషన్ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ చేసుకున్న లబ్ధిదారులు 32 మందికి ఇద్దరు మినహా 30మంది అర్హులుగా ఎంపికయ్యారు. లక్ష రూపాయల యూనిట్‌లు 2 కి గాను 17 మందిని. రెండు లక్షల యూనిట్ 1 కి గాను 13 మందిని డ్రా ద్వారా అందరి సమక్షంలో ఎంపిక చేశారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షురాలు జాజల భీమేశ్వరి, మండల అభివృద్ధి అధికారి కటుకం ప్రభు, మండల పంచాయతీ అధికారి దొండ కపాకర్,మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు పొనకంటి వెంకట్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన శాస్త్రం మానవ జీవితంతో ముడిపడి ఉంది
భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్

నవతెలంగాణ - మల్లాపూర్ : విజ్ఞాన శాస్త్రం మానవ జీవితంతో ముడిపడి ఉందని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు.మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ అలీమెద్దీన్ అధ్యక్షతన విద్య అవశ్యకత -మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహాత్మ సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోనే స్త్రీ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సైన్స్ మ్యాజిక్ షో ద్వారా మూఢ నమ్మకాలను కాకుండా సైన్స్‌ను మాత్రమే విద్యార్థులు నమ్మాలని వివరించారు. ఈ కార్యకమంలో వర్ధిని, అధ్యాపక బృందం పాల్గొంది.

ఎమ్మార్పీఎస్ కొత్తపేట గ్రామశాఖ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - రాయికల్: రాయికల్ మండలం కొత్తపేట ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నూతన కమిటీని శుక్రవారం ఏర్పాటు చేసినట్లు రాయికల్ మండల కన్వీనర్ మారంపెల్లి రాజేందర్ పేర్కొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా దరూరి శంకర్,ఉపాధ్యక్షులుగా కట్కూరి మల్లేష్,కార్యదర్శిగా అందె సంతోష్ (లక్ష్మన్), ప్రధానకార్యదర్శిగా జంగిలి చందు, కార్యవర్గసభ్యులుగా ఆంద్ర శ్రీనివాస్,నక్క రమేష్, లింగన్న లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

మొక్కలు ఎండిపోకుండా నీరు అందించాలి
మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్



పనులు పరిశీలిస్తున్న కమిషనర్

నవతెలంగాణ - రాయికల్ : వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపున నాటిన మొక్కలు ఎండిపోకుండా నీరు అందించాలని మున్సిపల్ కమిషనర్ గంగుల సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని ప్రకృతి వనం,నర్సరీ, పారిశుధ్య పనులను పరిశీలించారు.మురికి కాలువల్లో చెత్త పేరుకోకుండా శుభ్రం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ నీరు రాకుంటే తమకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. విలువెంట మున్సిపల్ మేనేజర్ వెంకట్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ 7
కరీంనగర్-జగిత్యాల
శనివారం 11 మార్చి 2023

మంత్రికి నాయకుల స్వాగతం

నవతెలంగాణ - వెల్గటూర్ : పది రోజుల అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని శుక్రవారం స్వదేశానికి విచ్చేసిన రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. వెల్గటూర్ ఎండపల్లి మండలాల అధ్యక్షులు చల్లూరి రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్, హైదరాబాద్‌లోని మంత్రి హెడ్ క్వాటర్స్‌లో కలిసి పుష్పగుచ్ఛము అందించి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, సోషల్ మీడియా వారియర్స్ చొప్పదండి సురేందర్, సంజీవ్ వెల్గటూరు మాజీ ఏఎంసీ చైర్మన్ ఏలేటి కష్టారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గూడ రామ్ రెడ్డి, సప్ప తిరుపతి, ఆగండ్ల గంగయ్య పాల్గొన్నారు.



విమానాశ్రయంలో

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-వీణవంక : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లూర్‌లో శుక్రవారం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు రిటైర్డ్ టీచర్ హుజురాబాద్ నివాసి గంగిశెట్టి జగదీశ్వర్ తన తల్లి జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు ఎంఈవో విడపు శ్రీనివాస్, హెచ్ఎం ముల్కల చంద్రకళ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాల్య దశలోనే విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరచుకుని, పట్టుదల, దృఢ సంకల్పంతో, నిర్విరామకృషితో ప్రయత్నిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తార న్నారు. హెచ్ఎం చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక స్పృహను అలవర్చుకొని, ఉన్నత స్థాయిలలో స్థిరపడ్డ అనంతరం, మధురమ్మ మెమోరియల్ ట్రస్టు వలె సమాజ హిత కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థులకు సూచించారు. కరీంనగర్, సిద్దిపేట జిల్లాలలోని పలు పాఠశాలల్లో ఇప్పటికే మధురమ్మ ట్రస్ట్ పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిందని, ట్రస్ట్ సేవలను అభినందించారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్



నవతెలంగాణ - జగిత్యాలటౌన్ : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ శుక్రవారం ప్రారంభించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు ప్రారంభించిదని, ఈ శిబిరాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో రెండు రోజులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ అవసరమని, ముఖ్యంగా కంటి సమస్యల పట్ల అశ్రద్ధ వహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రకాష్, రవీంద్ర కుమార్, డీఎంహెచ్‌వో శ్రీధర్, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎస్బీ, డీసీఆర్‌బీ, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్లు రాజశేకర్ రాజు, మల్లయ్య, సరిలాల్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వామనమూర్తి, నవీన్, పోలీస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామా వీఎల్ఎస్ థియేటర్ లో 'నేడే విడుదల' సినిమా విడుదల




నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పన్నాల రాంరెడ్డి దర్శకత్వం వహించి, నిర్మాతగా రూపొందించిన చిత్రం 'నేడే విడుదల' సినిమా శ్రీరామా థియేటర్‌లో విడుదలైంది. బీజేపి నాయకులు పడాల తిరుపతి రెడ్డి, గ్రామస్తులు, రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు థియేటర్ వద్ద బాండ్ మేళాతో పటాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ సినిమా చూడాలని కోరారు.

నేడు కోరుట్లలో నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి 'యాత్ర'

నవతెలంగాణ - కోరుట్ల : నేడు కోరుట్ల నియోజక వర్గానికి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రానున్నట్టు నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుడు కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలుపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో యాత్రకు కొనసాగింపుగా కోరుట్ల నియోజక వర్గంలో ముత్యంపేట శుగర్ ఫ్యాక్టరీని సందర్శించి అక్కడి నుండి మెట్‌పెల్లి మార్కెట్ యార్డును, ఐలపుర్ నుండి పాద యాత్ర చేస్తూ కోరుట్ల పట్టణంలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారని తెలిపారు.

నవతెలంగాణ - మల్లాపూర్ : నేడు కోరుట్ల నియోజకవర్గంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరగనున్న హాత్సేహత్ జూడో పాదయాత్ర విజయవంతం చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ సభ్యులు సత్యమ్మ, మల్లయ్య పాల్గొన్నారు.


కిసాన్ షాపింగ్‌మాల్ ప్రారంభం



నవతెలంగాణ - కోరుట్ల : పట్టణంలోని కిసాన్ షాపింగ్ మాల్ ను డీజే టిల్లు ఫేమ్ నేహాశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా పడాల నారాయణ గౌడ్, ఉదయ్ మాట్లాడుతూ అతి తక్కువ ధరలో అన్ని రకాల పండుగులకు, పెండ్లిలకు సరసమైన ధరలో లభిస్తాయని, అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పాల్గొన్నారు


బాలల ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యం

బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు శోభారాణి



నవతెలంగాణ - శంకరపట్నం : అంగన్‌వాడీల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అదించి బాలల ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు హనుమండ్ల శోభారాణి అన్నారు. శంకరపట్నం మండల పరిధిలోని కేశవపట్నం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చిన్నారులకు స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహిళలు కుట్టిన దుస్తులను, కిడ్స్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శోభారాణి హాజరై దుస్తులు అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వము బాలలకు మహిళలకు పౌష్టిక ఆహారం అందిస్తుందని, చంటి పిల్లల తల్లులు, గర్భిణులు, చిన్నారులు, మహిళలు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారి స్వప్న- తిరుపతి, ఎంపీటీసీ బొజ్జ కవిత -కోటిలింగం, డిడబ్ల్యూఓ సబిత, ఏసీడిపిఓ అరవింద, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్రవంతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విట్స్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన



నవతెలంగాణ-కరీంనగర్: వివేకానంద ఇంజనీరింగ్ కళాశాలలో టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ రఘురాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, బాల్‌నగర్, పవర్‌టెక్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను సందర్శించారు. ఈ కంపెనీలో అధునాతన పరికరాలను ఉపయోగించి నిర్మాణాలు చేపట్టడం అనే వివిధ అంశాలపై విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి సందర్శనలతో విద్యార్థులు నిజమైన నిర్మాణాల పట్ల మంచి అవగాహన కలిగి ఉంచి కొత్త నిర్మాణాలకు బాటలు వేసేందుకు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మురళీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వైస్ చైర్మెన్ మేచినేని అరవింద్, అడిషనల్ డైరెక్టర్ గోవిందరావు, ఏఓ సాగి సుధాకర్ రావు లు అభినందించారు. ఈ సందర్శనలో ఎలక్ట్రికల్ విభాగం హెచ్ఓడీ మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ డిమాండ్

నవతెలంగాణ - గంగాధర : మాదిగల ఏబీసీడీ ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను దగా చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైకరిని నిరసిస్తూ ఎమార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర శుక్రవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాకు చేరింది. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెజ్జంకి అనిల్ మాట్లాడుతూ రిజర్వేషన్ల అమల కోసం నిరీక్షిస్తున్న ఎస్సీ సామాజిక వర్గంలోని అనేక ఉప కులాలకు బీజేపీ ద్రోహం చేస్తుందన్నారు. అనేక ఉప కులాలతో కలిసి ఉన్న ఎస్సీ రిజర్వేషన్లలో ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ చేస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించిన బీజేపీ కేంద్రంలో అధికారంలోకి రాగానే మాట మార్చిందని, చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను దగా చేస్తున్నదన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటిస్తున్నా కేంద్రంలోని బీజేపీ పాలకులు చట్టబద్ధత కల్పించడంలేదన్నారు. బడా బాబులు, దోపిడీదారులకు కొమ్ము కాస్తున్న కేంద్రంలోని బీజేపీ తక్షణమే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడానికి పార్లమెంట్‌లో బిల్లు పెట్టకపోతే రాజకీయంగా బొందపెట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ మెడలు వంచేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఎస్సీ సామాజిక వర్గాన్ని చైతన్య పరుస్తున్నారన్నారు. కృష్ణమాదిగ పిలుపు మేరకు చొప్పదండి నియోజక వర్గంలో చేపట్టిన మాదిగల సంగ్రామయాత్ర 10 రోజులుగా కొనసాగుతున్నదన్నారు. తాను తన సామాజిక వర్గం నేతలు చేపట్టిన ఈ సంగ్రామ యాత్ర ద్వారా మాదిగలను చైతన్య పరుస్తూ ఏప్రిల్ 4 న మాదిగలతో హైదరాబాద్‌ను ముట్టడిస్తామని వివరించారు. ఈ పాదయాత్రలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు మామిడి ప్రశాంత్, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ చిలుముల రాజయ్య, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు కొత్తూరి రాజన్న, దండు అంజయ్య, గంగాధర రఘు, గుంటుకు జితేందర్, నేరెళ్ల సౌమ్య, తడగొండ శంకర్, కొమ్ముల రాజమల్లన్న, నక్క లక్ష్మణ్, తిరుపతితోపాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.




మధురానగర్ చౌరస్తాకు చేరిన ఎమ్మార్పీఎస్ మాదిగ సంగ్రామ యాత్ర

సావిత్రి భాయి పూలే ఆశయాలను సాధిద్దాం

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ


చిత్రపటానికి పూలమాల వేస్తున్న రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ




చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ - కరీంనగర్ : సావిత్రి భాయి పూలే ఆశయాలను సాధిద్దామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గర్ల్స్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ మాట్లాడుతూ.. దేశంలో మహిళలకు రక్షణ కల్పించేలా ఆమె స్ఫూర్తితో పోరాటాలు చేస్తామన్నారు. దేశంలోని మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలోని మహిళలకు రక్షణ కల్పించే విధంగా ఎస్ఎఫ్ఐగా పోరాటాలు కొనసాగిస్తామని, సావిత్రిబాయి పూలే వారసత్వాన్ని ఎస్ఎఫ్ఐగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతి, సంధ్య, రమ్య భాగ్యరేఖ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మహిళలకు రక్షణ కల్పించాలి

నగరంలోని స్థానిక మంకమ్మ తోటలో గల జిల్లా కార్యాలయంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ..దేశంలోని మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, ఉపాధ్యక్షురాలు వినీషా, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, శ్రీవాణి, నాయకురాలు ప్రవీణ, సాహిత్య, సోనీ, సోనియా తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ - హుజురాబాద్ : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతిని హుజు రాబాద్‌లోని



పూలే చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మెన్ గందే రాధిక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మెన్ ఎడవెళ్లి కొండల్‌రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు విద్యావంతులు, యువకులు హాజరై సావిత్రి బాయి పూలేకు ఘన నివాళులు అర్పించారు.

ఎండపల్లి జెడ్‌పీహెచ్‌ఎస్‌కు లేజర్ ప్రింటర్ వితరణ

నవతెలంగాణ - వెల్గటూర్ : ఎండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1983- 84 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాలపై మమకారాన్ని కనబరిచారు. విద్యాబుద్ధులు నేర్చుకున్న అట్టి పాఠశాలకు బహుమానం ఇవ్వాలని సంకల్పించిన వారు తమకు తోచిన బహుమతిని పాఠశాలకు అందించి వారి సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ పాఠశాలలో 1983 -84 టెన్త్ బ్యాచ్ లో 63 మంది విద్యార్థులు అభ్యసించారు. అనంతరం ఈ పాఠశాలను వీడిన తర్వాత అప్పటి పూర్వ విద్యార్థులు ఎప్పుడు కూడా కలుసుకున్న సందర్భాలు లేవు. ఈ క్రమంలో విద్యార్థులు అంతా కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించాలని సంకల్పించుకున్నారు. ఫిబ్రవరి 26న ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని కనీవినీ ఎరగని రీతిలో వైభవంగా నిర్వహించి అప్పటి పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు. ఆ సమయంలోనే పాఠశాలకు అవసరమైన వస్తువును సమకూర్చాలనికున్నారు. ఈ క్రమంలో పూర్వ విద్యార్థులంతా తమ వంతుగా విరాళాలు ప్రోగు చేసుకొని రూ.20,600 విలువైన హెచ్ పి లేజర్ ప్రింటర్ మిషన్ ను కొనుగోలు చేసి శుక్రవారం ఆ పాఠశాలకు వెళ్లి హెడ్మాస్టర్ శ్రీనివాస్‌కు అందజేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి సహకరించిన సందర్భానికి కతజ్ఞతగా హెడ్మాస్టర్ శ్రీనివాస్, సమ్మేళన కార్యక్రమానికి యాంకర్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు గణేష్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు గడ్డం నందిరెడ్డి, గుర్రం శంకరయ్య, సింహరాజు శ్రీనివాస్, పొట్లపల్లి శ్రీనివాసరావు, తోడేటి మల్లేశం, సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గుంత సదాశివ్, దేవి రాజ మల్లయ్య, తోడేటి మురళి, జైన రాజు, వైద్య వెంకటేశ్వర్లు, బద్దెనపల్లి లచ్చయ్య, గుర్రం జనార్ధన్ పాల్గొన్నారు.



1983 -84 పూర్వ విద్యార్థుల మమకారం

తెలంగాణకు తీరని కష్టం కలిగించారు..

- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం
- మంత్రి గంగులకు అవార్డు ఇవ్వాలి
- నగర మేయర్ యాదగిరి సునీల్ రావు


నవతెలంగాణ - కరీంనగర్ : ఆంధ్రా పాలకుల మోచేతి నీళ్లు తాగి సొంత ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రాంతానికి కాంగ్రెస్ నాయకులు తీరని నష్టాన్ని కలిగించారని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు మండిపడ్డారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఎస్వీఎస్ ఫంక్షన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కరీంనగర్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మండిపడ్డారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ..తుపాకులు పట్టుకొని తిరిగే పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. 2001లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి సింహ గర్జనతో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయ్యే వరకు అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప సంకల్పంతో ఎన్నో ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గుర్తుచేశారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతానికి తీరని నష్టం కలిగించి రాష్ట్ర అభివృద్ధిని వెనకు నెట్టివేసిందన్నారు. 2009లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసి 2014వరకు తెలంగాణ బిల్లు ఆమోదం పేరుతో కాలాయాపన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా పని చేసిన రేవంత్ రెడ్డి ఇంత అజ్ఞానిగా మాట్లాడటం విడ్డూరమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే మిడ్ మానేరు ప్రాజెక్టు పూర్తయింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. 2014 వరకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కరీంనగర్ అభివృద్ధి విషయంలో ఎక్కడ పోయారని ప్రశ్నించారు. వందల కోట్ల రూపాయల ఇసుక ఆదాయాన్ని జేబుల్లో వేసుకుంది ఎవరని జీవన్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సమాధానం చెప్పాలని సవాల్ చేశారు. ప్రస్తుతం ఇసుకతో ప్రభుత్వానికి వందల కోట్ల ఆదాయం వస్తుంటే కాంగ్రెస్ పాలనలో ఈ ఆదాయం ఎవరి జేబుల్లోకి పోయిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాకు సాగునీటి సౌకర్యం కల్పించింది మంత్రి గంగుల కమలాకర్, ఆనాటి ఎంపీ వినోద్ కుమార్, కేసీఆర్, కొప్పుల ఈశ్వర్ లాంటి బీఆర్ఎస్ నాయకులన్నారు. కరీంనగర్ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్‌కు చార్జ్‌షీట్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి లాంటి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమని, చార్జ్‌షీట్ అంటే తెలియని రేవంత్‌రెడ్డి చార్జ్‌షీట్ గురించి మాట్లాడటం చాలా విడ్డూరమన్నారు. కరీంనగర్ అభివృద్ధి విషయంలో మంత్రి గంగుల కమలాకర్‌కు ఇవ్వాల్సింది చార్జ్‌షీట్ కాదని, అవార్డు ఇవ్వాలని, ఆ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ బగేల్‌తో గంటల తరబడి కూర్చున్నా కాంగ్రెస్ నాయకుల కళ్లకు కనబడకుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగులో పరీక్షలు చేయించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, గంగుల కమలాకర్, వినోద్ కుమార్ లపై విమర్శలు చేసే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మరని, మరోసారి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతు పొలాల సందర్శన

నవతెలంగాణ-మల్యాల : మల్యాల మండలంలోని రైతుల పొలాలను సందర్శించడం జరుగుతుందని, శుక్రవారం మల్యాల గ్రామంలో వరి క్షేత్రాలను సందర్శించినట్లు మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాండం తొలుచు పురుగు, రెక్కల పురుగు, అగ్గి తెగులు, బాక్టీరియా ఆకు ఎండు తెగులు గమనించినట్టు తెలిపారు. పొట్ట దశలో ఉన్న వరి పొలాల్లో కాండం తొలుచు పురుగు యొక్క రెక్కల పురుగు అక్కడక్కడా గుడ్ల సముదాయం పెడుతున్నట్లు గమనించామన్నారు. దీని నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 75 ఎస్‌జీ 2గ్రాము లేదా ఇమమక్టిన్ బెంజోయేట్ 0.25గ్రాము లేదా క్లోరంత్రనిలిప్రోల్ 0.3మి.లీ., వేప నూనె 1500 పీపీఎం 5మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. అగ్గితెగులు నివారణకు ఐసోప్రోథయోలేన్ 300మి.లీ లేదా ట్రైసైక్లోజోల్ 120 గ్రాము లేదా కాసుగామైసిన్ 500 మి. ఎకరాకు పిచికారి చేయాలని వివరించారు. బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు ప్లాంటమైసైన్ 0.6 గ్రాము లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.

కార్మికులకు మనోధైర్యం..


కార్మికులతో మాట్లాడుతున్న ఎస్ఐ

నవతెలంగాణ-మల్యాల : మండలంలోని రాజారాం గ్రామ శివారులో బోధాసు అంజయ్యకు చెందిన ఇటుక బట్టిలలో ఒడిస్సాకు చెందిన కార్మికులు పని చేస్తున్నారు. ఇటుక బట్టిల యజమాని వారిని వేధింపులకు గురిచేస్తూ రాత్రి వేళల్లో నిర్బంధం చేయడం జరుగుతుందని కలెక్టర్‌కి సమాచారం అందగా డీఎస్పీ ప్రకాష్, ఆర్డీఓ మాధురి, జిల్లా లేబర్ అధికారి, తహసీల్దార్ సుజాత, ఎస్ఐలు ఇటుక బట్టి ప్రాంతాన్ని సందర్శించారు. కార్మికులకు మనోధైర్యం కలిగించి, యజమానిపై చర్యలు తీసుకున్నారు.

కొత్తపల్లి మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీలత మహేష్

నవతెలంగాణ - కొత్తపల్లి : ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ అధ్యక్షతన శుక్రవారం కొత్తపల్లి మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీపీ పిల్లి శ్రీలంతా మహేష్ మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పిట్ల కరుణా రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు తిరుపతి నాయక్, మంద రమేష్, దావ కమల మనోహర్, వట్టెం శారద లక్ష్మీనారాయణ, పండుగ గంగవ్వ నరసయ్య సర్పంచ్ జింక సంపత్, మండల కో ఆప్షన్ షరీఫ్, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏఈ రమణారెడ్డి పాల్గొన్నారు.

గీతా పారిశ్రామిక నూతన కార్యవర్గం ఎన్నిక


నవతెలంగాణ - మెట్‌పల్లి రూరల్ : మెట్‌పల్లి మండలం వేంపేట్ గ్రామంలో గీత పారిశ్రామిక కార్మిక సంఘం నూతన కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గీత కార్మికుల సమస్యలపై సంఘ సభ్యులతో చర్చించారు.కార్యవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో ఎలక్షన్ ఆఫీసర్ ఇవి శివ నాగేందర్ రెడ్డి అసిస్టెంట్ రిజిస్టర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిలువేరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా మారంపల్లి గణేష్, కార్యదర్శి వుల్ల భాస్కర్ గౌడ్, డైరెక్టర్లు పల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి రాజా గంగారం, బండారి రాములు, గన్నారపు గోపి, నక్కల అంజమ్మ, మారంపల్లి లక్ష్మి ఎన్నికయ్యారు.

ముగ్గుల పోటీలు




నవతెలంగాణ - చొప్పదండి : మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణంలోని మహిళలు, మెప్మా ఆర్పీలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి ప్రశాంత్ కుమార్, ఏడిఎంసి మానస, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో డ్రోన్‌ల వినియోగంపై అవగాహన




నవతెలంగాణ - సైదాపూర్ : మండలంలోని జాగిరిపల్లి గ్రామంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సాగులో డ్రోన్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాగిరిపల్లి గ్రామంలో 30ఎకరాలలో డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి చేశారు. వ్యవసాయంలో డ్రోన్ల వాడకం వల్ల సమయం ఖర్చు ఆదా అవుతుందని కేవీకే శాస్త్రవేత్తలు విజయ్, మహేష్ మండల వ్యవసాయ అధికారి వైదేహి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొంట కాంత, ఉప సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ ఓదెలు, ఏఈఓ నిఖిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన


ఉచిత వైద్య శిబిరానికి హాజరైన జనం

నవతెలంగాణ - గంగాధర : రేకుర్తి కంటి ఆసుప్రతి సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గంగాధర (మధురానగర్) చౌరస్తాలో నిర్వహించిన ఉచిత వైద్య కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. రేకుర్తి కంటి వైద్య బృందం.. 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 36 మందికి మోతె బిందు ఉన్నట్టు గుర్తించి రేకుర్తి ఆసుపత్రిలో ఆపరేషన్‌కు తీసుకెళ్లారు. చిన్న చిన్న దృష్టి లోపం సమస్యలతో బాధపడుతున్న రోగులకు మందులు అందించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వారిలో లయన్స్ క్లబ్ చైర్మెన్ గుర్రం బాపురెడ్డి, కోశాధికారి గుడి అనంతరెడ్డి, పీజడ్‌సీలు పర్రెం లక్ష్మారెడ్డి, వడ్లకొండ రవీందర్, లయన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు

నవతెలంగాణ - గంగాధర : మండలంలోని చర్లపల్లి(ఆర్) గ్రామానికి చెందిన ఎట్టెపు రాజు అనే ఆర్ఎంపీ వైద్యుడు ఇటీవల అనారోగ్యంలో మరణించగా, అతని కుటుంబానికి గంగాధర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన రూ.11500 అందించారు. తమ వెల్ఫేర్ అసోసియేషన్‌లో చురుకైన సభ్యుడిగా కొనసాగిన రాజు మరణం బాధాకరమని ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి సంపత్, ప్రధాన కార్యదర్శి సుంకనపెల్లి రమేశ్ అన్నారు. రాజు కుటుంబానికి వైద్య పరంగా తమ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో అసోసియేషన్ కోశాధికారి కామ శ్రీధర్, ఉపాధ్యక్షుడు రాజేశం, సహాయ కార్యదర్శి దేవదాసు సత్యం, భూషణం ఉన్నారు.

కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా..

సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సుదర్శన్


దాతలను సన్మానిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-మల్యాల : మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్ తెలిపారు. ఆయన సోదరుడు ఆధ్యాత్మిక వేత్త, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి మిట్టపల్లి లక్ష్మీనారాయణ కుమారుడు మిట్టపల్లి సంతోష్ విద్యార్థుల సౌకర్యార్థం 30 డెస్క్ బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..కళాశాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తొందరలోనే పనులు జరిగేలా చూస్తానన్నారు. దాదాపు ఒక లక్ష 10వేల విలువ గల డెస్క్ బెంచీలు డొనేట్ చేసినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మిట్టపల్లి విమల, గాజుల మల్లేశం, కుర్రె శంకర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ - మల్యాల : మండలానికి చెందిన చేటిపెల్లి విద్యాసాగర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా నిమ్స్‌లో చికిత్స నిమిత్తం రూ. 2లక్షల విలువ గల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సూచనల మేరకు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపెల్లి సుదర్శన్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE (MACT) JAGTIAL
I.A.No. of 2022
In
O.P. NO. 51 of 2021

Between:-
Kalleda Chinna Gangaram, S/o.Gangaram, Age: 45 years, Caste: Goondla, Occ: Wood Cutter and business, R/o. Vempelli village of Mallapur mandal of Jagtial District.
... Petitioner/Petitioner.
And
2. Naveen Reddy Muduganti, S/o.Ram Reddy, Age: not known to petitioner, Occ: Owner of Maruthi Wagon-R Car bearing No.AP-15- AR-3132, R/o.H.No. 1-5-50, Aravindanagar, Jagtial town and district.
....Respondents/Respondents.

NOTICE

Whereas the above named petitioner has filed petition u/S.166(1)(C) of MVAct for compensation of Rs.5,00,000/- on account of injuries sustained by him in the accident and the same is posted to 04.04.2023.

That you the Respondent No.2 is avoiding to take notice, as such the Hon'ble Court was ordered to issue publication of notice addressed to you.

Therefore, you are hereby called upon through this notice to attend before this Court on the date above mentioned on 04.04.2023 at 10.00 a.m. either in person or through a pleader failing which the matter will be decided ex parte.

//By order of the Court//
Sd/-
P.LAXMINARAYANA.
ADVOCATE, JAGTIAL.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళ వారోత్సవాల్లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాలు, మహిళల కుటుంబ సమస్యల గురించి మహిళలకు ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీరాజం, న్యాయవాదులు ఆడేపు వేణు, సల్లూరి పుష్పలత, అరుణ, కుంట శ్రీనివాస్, పసుల కృష్ణ, తిరుపతి, ఉచ్చిడి శరత్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రామరావు పాల్గొన్నారు.

10జీపీఏ లక్ష్యంగా విద్యార్థులు సన్నద్ధం కావాలి

పెద్దపల్లి డీఈఓ మాధవి



నవతెలంగాణ - మంథని : పదోతరగతి విద్యార్థులు 10 జీపీఏ లక్ష్యంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని పెద్దపల్లి డీఈఓ మాధవి సూచించారు. శుక్రవారం మంథని మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజియోలాజికల్, మోటివేషన్ క్లాసెస్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లా సైకాలజీ రిసోర్స్‌పర్సన్స్ మాల మహేందర్‌రెడ్డి, బొట్ల రామస్వామి, ఎంఈఓ దాసరి లక్ష్మి ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

శాత్రాజుపల్లిని టేకుమట్ల మండలంలో కలిపే ందుకు కుట్ర

మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావు

నవతెలంగాణ - ముత్తారం



ముత్తారం మండలంలోని శాత్రాజుపల్లి రెవెన్యూ గ్రామాన్ని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి తన స్వార్థం కోసం భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో కలపాలని ప్రయత్నాలు చేస్తున్నాడని మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావు ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. భూ దందా కోసం శాత్రాజుపల్లి శివారులోని పరంపోగు భూముల 500 ఎకరాలు అక్రమంగా స్వాధీనం చేసుకొని నిరుపేదల పొట్ట కొట్టడానికి కుటీల ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. 500 ఎకరాల పరంపోగు భూములు మొత్తం సోలార్ పవర్ ప్లాంట్ కోసం ప్రభుత్వంతొ కేటాయించుకొని నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బిసి రైతులను వెళ్లగొట్టే కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. ముత్తారం, పారుపల్లి, శాత్రాజుపల్లి, ఓడేడుకు చెందిన వందలాది మంది రైతులు మానేరు నుంచి పైప్‌లైన్ వేసుకొని 30 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటున్నారని, ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే రమణారెడ్డి తన వ్యక్తిగత స్వార్థంలో సోలార్ పవర్ ప్లాంట్ కోసం మండలానికి చెందిన మూడు గ్రామాల రైతుల నోట్లలో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ కుటీల ప్రయత్నాలను తిప్పి కొడుతామని, ఎంత వరకు అయినా కోట్లాడుతామని, ప్రజాప్రతినిధులు దీనిపై స్పందించాలని అన్నారు.

ఐఎన్‌టియుసి గుర్తింపు సంఘంగా అనేక హక్కులు సాధించాం

యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్

నవతెలంగాణ - గోదావరిఖని



సింగరేణిలో ఐఎన్‌టియుసి గుర్తింపు సంఘంగా అనేక హక్కులు సాధించామని యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1 సిఎస్‌పి నుంచి ఐఎన్‌టియుసి సెంట్రల్ సెక్రటరీ పోచయ్య ఆధ్వర్యంలో దాదాపు 30 మంది కార్మికులు ఐఎన్‌టియుసిలో చేరారు. ఈ మేరకు శుక్రవారం వారికి యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అన్ని ఏరియాలలో నుండి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నుండి ప్రవాహంలా ఐఎన్‌టియుసిలో చేరుతున్నారని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా వివిధ డిపార్ట్మెంట్‌లలో ఉన్న సర్ఫేస్ ఖాళీలను గుర్తించి శాశ్వతంగా భర్తీ చేయాలని, 3 నెలలు, 6 నెలల డిప్యూటేషన్ వల్ల అధికార గుర్తింపు సంఘం నాయకులు చేతివాటం చూపుతున్నారని, దాని వల్ల కార్మికులు చాలా నష్టపోతున్నారని అన్నారు. ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, ధర్మపురి, గుమ్మడి కుమారస్వామి, వంగ లక్ష్మీపతిగౌడ్, వికాస్ కుమార్, తదితరులున్నారు.

ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా టిఎన్జిఓ అధ్యక్షుడు బోంకూరి శంకర్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ పరశురాంగౌడ్, జిల్లా కార్యదర్శి దుర్గం రాజయ్య, సహధ్యక్షుడు జంపయ్య, కోశాధికారి అఫ్రోజ్ ఖాన్, పబ్లిసిటి సెక్రెటరీ ఆడెపు హనుమంతు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జక్కుల తిరుపతి, సభ్యులు పాల్గొన్నారు.

దేవి లక్ష్మినర్సయ్యకు స్ఫూర్తి పురస్కారం

నవతెలంగాణ - గోదావరిఖని



సామాజిక వేత్త దేవి లక్ష్మీ నర్సయ్యను స్ఫూర్తి పురస్కారం వరించింది. వసుంధర విజ్ఞాన వికాస మండలి 30వ వార్షికోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న పలువురుని గుర్తించి స్ఫూర్తి పురస్కారాలతో సత్కరించనున్నది. దీనిలో భాగంగా గోదావరిఖనికి చెందిన దేవి లక్ష్మీనరసయ్యను స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లు వసుంధర విజ్ఞాన వికాస మండలి ప్రతినిధులు ప్రకటించారు. ఈనెల 12వ తేదీన హైదరాబాదులో నిర్వహించే వార్షికోత్సవ వేడుకల్లో పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.


నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ - గోదావరిఖని

నేడు గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో గల 33/11కెవి పిజి సెంటర్, రాంమందిర్, గౌతమీనగర్, జనగామ, అల్లూర్ సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టిఎస్ఎన్‌పిడిసిఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్స్ అడిచర్ల శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రశంశా పత్రం అందుకున్న మంథని ఎస్సై వెంకటేశ్వర్

నవతెలంగాణ - మంథని



రామగుండం ఎన్టిపిసి మిలీనియం హాల్లో బెస్ట్ వర్టికల్ ఫంక్షనింగ్ జనవరి నెలకు సంబంధించి రివార్డు మేళా కార్యక్రమం నిర్వహించారు. రామగుండం సీపీ రెమా రాజేశ్వరి చేతుల మీదుగా ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్(ఎస్‌హెచ్‌ఓ)ఫంక్షనల్ వర్టికల్ విభాగంలో మంథని ఎస్సై వెంకటేశ్వర్, రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ మేరకు మంథని సీఐ సతీష్, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం



మాట్లాడుతున్న సీపీ రెమా రాజేశ్వరి

పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి సూచించారు. ఎన్టీపీసీలోని మిలీనియం హాల్‌లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్, మంచిర్యాల జోన్ డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లలతో శుక్రవారం నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. చట్టపరంగా, న్యాయపరమైన ఫిర్యాదులపై అధికారులు కేసుల నమోదు చేయడం ద్వారా ఫిర్యాదుదారులకు పోలీసులపై నమ్మకం కలుగుతుందని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల డిసిపి లకు వారి వారి జోన్ల పరిధిలో ఉన్న కళాశాల, స్కూల్స్ లిస్టు తయారు చేసుకుని సైబర్ క్రైమ్స్, విమెన్ సేఫ్టీ, విద్యార్థిని విద్యార్థులకు యుక్త వయసులో తాత్కాలిక ఆనందాల కోసం ఆకర్షణ, ప్రలోభాలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని,చైతన్య పరుస్తూ తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం ఫంక్షన్ వర్టికల్స్, విధులలో ప్రతిభ కనబరచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. సమావేశంలో పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్, గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్, మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి, జైపూర్ ఏసీపీ నరేందర్, బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మోహన్, ఏసీపీ ట్రాఫిక్ బాలరాజ్, సీసీఎస్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఉపేందర్, కమిషనరేట్ పరిధిలోని సీఐలు, సీపీఓ, సిబ్బంది, సిసి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

మహిళా పొదుపు సంఘాలకు రుణ పత్రాలు అందజేత

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



ప్రొసిడింగ్ కాపీలను అందించిన జడ్పీటీసి, ఎంపిపి


అంతార్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాలలోని 1017 పొదుపు సంఘాలకు మంజూరైన రూ.2కోట్లా 26లక్షలా 30వేలా 946 2018-19, 2019-20 సంవత్సరాల పావులా వడ్డీ ఖాతాల్లో జమ చేశారని ఎల్లారెడ్డిపేట ఎంపిపి పిల్లి రేణుక కిషన్ ప్రకటించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీశక్తి భవన్‌లో సమావేశం ప్రారంభానికి ముందు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 1017 పొదుపు సంఘాలకు ప్రభుత్వ నుండి మంజురైన 2కోట్ల 26 లక్షల 30వేల 946 రూపాయలు పావులా వడ్డీ ప్రొసిడింగ్ కాపీలను వివో అధ్యక్షులకు, వివోఏలకు ఎంపిపి పిల్లి రేణుకకిషన్, జడ్పీటిసి చీటి లక్ష్మణ్‌రావు, ఏపిఎం మల్లేశం, ఎల్లారెడ్డిపేట మండల కావేరి మండల సమైక్య అధ్యక్షురాలు బైరి జ్యోతితో కలిసి అందజేశారు. వీఓ అధ్యక్షులును, వివోఏలను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, కావేరి మండల సమైక్య కార్యదర్శి గడ్డం లావణ్య, సర్పంచ్ పెంటయ్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండారి బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. పార్వతీరాజేశుల కల్యాణం

రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

సామాన్య భక్తులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ - వేములవాడ



తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారి కల్యాణమండపంలో అభిజిత్ లగ్న సుముహూర్తాన కన్నుల పండువగా ఆదిదంపతులు శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. రాజన్న



కల్యాణం సందర్భంగా తెల్లవారుజామునుంచి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి బాసింగాలతో ముస్తాబుచేశారు. ఆలయం ముందు భాగం నుంచి ఎదుర్కోళ్ల కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున పాల్గొన్న శివపార్వతులు ఉత్సాహంగా ఓం నమోశివాయః నామస్మరణలతో అక్షింతలు చల్లారు. శివకల్యాణం సందర్భంగా లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయంలో భక్తులకు లఘుదర్శనం కల్పించారు. కోడెమొక్కుల సమర్పణను నిలిపివేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శివపార్వతులు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

భక్తులకు తప్పని తిప్పలు

రాజన్న కల్యాణోత్సవంలో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులు నిరాశతోనే వెనుదిరిగారు. కల్యాణమండపంలోకి కేవలం వీఐపీలను మాత్రమే అనుమతించడంతో సామాన్య భక్తులు లోనికి వెళ్లలేకపోయారు. ప్రధానద్వారం వద్ద భక్తులు రాకుండా గేట్లకు తాళాలు వేయడంతో భక్తులు వెనుదిరుగాల్సి వచ్చింది.

కల్యాణ వేడుకల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన హిజ్రాలు సందడి చేశారు. ధ్వజారోహణ, ఎదుర్కోళ్ల వద్ద కోలాహలం నెలకొంది. కట్నకానుకల కోసం బేరసారాలు ఆడుకోవడం ఆకట్టుకుంది. ఎదుర్కోళ్ల నుంచి కల్యాణవేదికకు స్వామివార్లను పల్లకిలపై తీసుకవచ్చారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు అంక్షింతలు చల్లారు. చేతిలో త్రిశూలం, గంట, జబ్బుకు సంచి, ఒడిబియ్యం, తలంబ్రాలతో కల్యాణానికి హజరైన శివపార్వతులు, హిజ్రాలు తలంబ్రాలు పోసుకుంటూ, జీలకర్ర బెల్లం పెట్టుకుంటూ ఆకట్టుకున్నారు.

ఆకలి తీర్చిన అన్నదానం

కల్యాణ వేడుకల్లో పాల్గొన్న భక్తుల సౌకర్యార్థం ఆలయ పార్కింగ్ ప్రదేశంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం భక్తుల ఆకలిని తీర్చింది. సుమారు 5 వేల భక్తుల అంచనాతో ఏర్పాటు చేసిన అన్నదానం విజయవంతంగా కొనసాగింది. అన్నదానం కార్యక్రమాన్ని ఆలయ ఏఈవో ప్రతాప నవీన్, పర్యవేక్షకులు మూర్తిలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో 12న వర్కర్ టు ఓనర్ వీవింగ్ పార్క్ సందర్శన

నవతెలంగాణ - సిరిసిల్ల



సిరిసిల్ల పురపాలక పరిధి పెద్దూర్ శివారులో నిర్మిస్తున్న వీవింగ్ పార్కును శుక్రవారం సీఐటీయూ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సిరిసిల్లలో పవర్ లూమ్ కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రతి కార్మికునికి 4 సాంచేలు అందించి వర్క్‌షెడ్ నిర్మించి ఇవ్వాలని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిన ఫలితంగా ప్రభుత్వం పెద్దూరు శివారులో 88 ఎకరాల స్థలాన్ని కేటాయించింది అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసారని, మొదటి విడతగా 1104 మంది కార్మికులకు ఒక్కొక్కరికి నాలుగు పవర్లూమ్స్ మొత్తం 4416 పవర్ లూమ్స్ - 60 మంది వార్పిన్ కార్మికులకు 60 వార్పిన్ మిషన్లను అందించాలనే లక్ష్యంతో దాదాపు రూ.370 కోట్లు కేటాయించి వీవింగ్ పార్కు , వర్క్ షెడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. ప్రస్తుతం వర్క్ షెడ్ల నిర్మాణం చివరి దశకు చేరుకుందని తెలిపారు. అర్హులైన కార్మికులను ఎంపిక చేయడం కోసం ఈ మధ్యనే ప్రభుత్వం చేనేత జౌళి శాఖ అధికారుల ద్వారా రెండు దఫాలుగా సమావేశాలు నిర్వహించారని తెలిపారు. సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న వీవింగ్ పార్కు, వర్క్‌షెడ్‌లను సందర్శించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిరిసిల్లతో పాటు తంగళ్ళపల్లి, చంద్రంపేట, రాజీవ్‌నగర్, టెక్స్టైల్ పార్క్‌లలో పనిచేస్తున్న పవర్లూమ్ కార్మికులు, వార్పిన్ కార్మికులు అందరూ హాజరు కావాలని కోరారు. ఆదివారం ఉదయం 10 గంటలకు బివైనగర్‌లోని సిఐటియు కార్యాలయం వద్దకు కార్మికులందరూ రావాలని, అక్కడినుండి బైక్ లపై ర్యాలీగా వెళ్తామని తెలిపారు.

బిఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ - గోదావరిఖని

రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులుగా పిఎస్.అమరేందర్, నడిపెల్లి మురళీధర్‌రావుకు ఎమ్మెల్యే ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయారెడ్డి, కార్పొరేటర్లు కొమ్ము వేణుగోపాల్, పాముకుంట్ల భాస్కర్, కో అప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు పిటి స్వామి, తోడేటి శంకర్ గౌడ్, బొడ్డు రవీందర్, తదితరులున్నారు.

ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న చల్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ - మంథని



పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన ధర్నాలో సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ ధర్నాలో 18 పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేసినట్టు ఆయన తెలిపారు.

ఇంటర్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ - ధర్మారం



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అలయన్స్ క్లబ్స్ ఆఫ్ ఇంటర్నేషనల్ 258 జిల్లా గవర్నర్, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో రూ.6వేల విలువ గల పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.అనంత రామకృష్ణ, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు తాళ్లపల్లి సురేందర్‌గౌడ్, కార్యదర్శి మామిడిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి గడ్డం శ్రీనివాస్, పిఆర్ఓ అమరపల్లి నారాయణ, బైరి చంద్రమౌళి, కందుల సతీష్, తాళ్ల సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కాలిగ్రఫీ సర్టిఫికెట్ల పంపిణీ

నవతెలంగాణ - సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చేతిరాత శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాలిగ్రఫీ సర్టిఫికెట్లను శుక్రవారం అందించారు. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో 15 రోజులుగా చేతిరాతపై కాలిగ్రఫీ శిక్షకుడు శిక్షణ ఇచ్చారు శిక్షణ పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు పాఠశాల స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయుల సమక్షంలో సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా శిక్షకుడు కసుప వెంకటేశంను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రాములు ఆధ్వర్యంలో సన్మానించారు.

తేలుకుంటలో శివపార్వతుల కల్యాణోత్సవం

నవతెలంగాణ - జూలపల్లి

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలోని భక్త మార్కండేయ దేవాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం శుక్రవారం నిర్వహించారు. స్థానిక జెడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొద్దుల నారాయణ, సిరిపురం కనకయ్య, బూర్ల లక్ష్మయ్య, చిప్ప రమేష్, చిప్ప వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చాతల్ల కాంతయ్య, రైతుబంధు సమితి అధ్యక్షుడు చిగురు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చల్ల నారాయణరెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ - మంథని

మంథని డివిజన్‌లోని జూలపల్లి గ్రామ గౌడ వాసుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవానికి సింగిల్‌విండో చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి హాజరయ్యారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన్ని శాలువాతో సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. గౌడ సంఘం అధ్యక్షుడు బొల్లేపల్లి తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షుడు శివరాం సతయ్య, గూడూరు రవి, బొల్లంపల్లి తిరుపతిగౌడ్, పడాల రాములు, నవీన్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

సావిత్రిబాయి ఫూలేకు ఘన నివాళి



సిరిసిల్ల : నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల

భారత దేశ స్త్రీ అభ్యున్నతికి కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొనియాడారు. సిరిసిల్ల పట్టణం శివనగర్ కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్, టిపిటిఎఫ్, బిటిఎఫ్, పిఈటిఏ టిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పాతూరి మహేందర్‌రెడ్డి, పాకాల శంకర్‌గౌడ్, కొవమ్మరి మల్లేశం, దేవత ప్రభాకర్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.



ముస్తాబాద్ మండలంలో..



మంథనిలో..

నవతెలంగాణ - మంథని

నేటి తరానికి సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే ఆదర్శమని మంథని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆవరణలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మహేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొనరావుపేట

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో కొనరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సావిత్రి బాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ నివాళ్లర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.



కొనరావుపేట : ఆదర్శ పాఠశాలలో..

నవతెలంగాణ - ముస్తాబాద్

మండల కేంద్రంతోపాటు మద్దికుంట, మోహినికుంట, ఆవునూరు, గూడెం, పోతుగల్, తుర్కపల్లి, రామలక్ష్మణ పల్లె, నామాపూర్, పలు గ్రామాల్లో సావిత్రిబాయి పూలే వర్ధంతిని నిర్వహించి ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పిట్ల రాంగోపాల్, బీసీ మండల అధ్యక్షుడు స్వామిగౌడ్, పిట్ల రమేష్, జింక ఎల్లం, జింక తిరుపతి పాల్గొన్నారు.

నవతెలంగాణ - ముత్తారం

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు వప్పు స్వరూప పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో లావణ్య, సంధ్య, రజిత, కోమలత, స్వరూప, మల్లీశ్వరీ, తదితరులున్నారు.



ముత్తారం : నివాళి అర్పిస్తున్న మహిళలు

నీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు

నవతెలంగాణ - ముస్తాబాద్



మండలంలోని గూడెం గ్రామంలో ఇందిరమ్మ కాలనీ వాసులు నీళ్ల కోసం శుక్రవారం రోడ్డుపై బైటాయించి ఆందోళన చేశారు. 25 రోజులుగా నీళ్లు రావడం లేదని వాపోయారు. గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఎండాకాలం ప్రారంభ దశలోనే ఇలా ఉంటే ఇకముందు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్ అక్కడికి చేరుకుని మహిళలకు నచ్చచెప్పి ప్రస్తుతానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పంపిణీ చేస్తామని, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఆందోళన విరమింపచేశారు.

అవగాహన కరువు.. తయారు కాని ఎరువు..

- పంచాయతీల్లో ఎరువుల తయారీకి గ్రహణం
- అలంకారప్రాయంగా సెగ్రిగేషన్ షెడ్లు
- తయారుచేసిన చోట విక్రయించేందుకు తిప్పలు
- అసలు లక్ష్యం పక్కదారి.. ప్రజాధనం వృథా


లక్కారం సెగ్రిగేషన్ షెడ్



నవతెలంగాణ-ముత్తారం

పల్లెల్లో సేంద్రీయ ఎరువుల తయారీ పక్కదారి పడుతోంది. లక్షల రూపాయలు వెచ్చించిన సెగ్రిగేషన్ షెడ్లు అలంకారప్రాయంగా మారాయి. నిర్మాణం పూర్తయ్యేంత వరకు హడావుడి చేసిన అధికారులు.. పూర్తయిన తర్వాత వాటి సంగతి మర్చిపోయారు. ఈ షెడ్లుల్లో సేంద్రీయ ఎరువుల తయారుచేయాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా పంచాయతీ పాలకవర్గాలు పట్టించుకోవడం లేదు. ఫలితంగా లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ షెడ్లు వృథాగా ఉంటున్నాయి. ఉన్నతాధికారులు సైతం అటు వైపు దృష్టిసారించకపోవడంతో అసలు లక్ష్యం నెరవేరడం లేదు. అనేక పంచాయతీల్లో సేంద్రీయ ఎరువుల కోసం వినియోగించాల్సిన ఈ షెడ్లను ఇతర పనులకు వినియోగిస్తున్నారు. వీటితో పాటు సేంద్రీయ ఎరువులు తయారుచేస్తున్న పంచాయతీల్లో మాత్రం ఈ ఎరువును ఎక్కడ విక్రయించాలో తెలియక సర్పంచులు, కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. విక్రయించడం కష్టంగా మారడంతో ఈ ఎరువును స్థానికంగానే హరితహారం, పల్లె ప్రకృతి వనం మొక్కలకు వినియోగిస్తున్నారు. ఫలితంగా పంచాయతీల ఆదాయం పెంచుకోవడానికి ఏర్పర్చిన సెగ్రిగేషన్ షెడ్లు పనికిరాకుండా ఉంటున్నాయి.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పల్లె ప్రగతి పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతోంది. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కల పెంపకంతో పాటు వివిధ రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నారు. పట్టణాల్లో మాదిరిగా పల్లెల్లోనూ చెత్తను సేకరించే పద్ధతిని తీసుకొచ్చింది. ఇందుకు ప్రత్యేకంగా ఇంటింటి చెత్త సేకరణకు పారిశుధ్య కార్మికులు, రిక్షాలతో పాటు ట్రాక్టర్‌ను కూడా అందజేసింది. దీంతో ప్రతి పంచాయతీలో రోజువారీగా కార్మికులు ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను సేకరిస్తున్నారు. ఈ చెత్తను ఒకదగ్గర పోగు చేయడానికి ఉపాధిహామీ నిధుల ద్వారా ప్రత్యేకంగా సెగ్రిగేషన్ షెడ్లను నిర్మాణాన్ని చేపట్టింది. ప్రతి గ్రామంలో నిర్మించిన ఈ షెడ్లలో సేకరించిన చెత్తను వేరు చేయాల్సి ఉంటుంది. తడి, పొడి చెత్తను వేర్వేరు చేసి తడి చెత్తతో సేంద్రీయ ఎరువులు తయారుచేయడం.. పొడి చెత్తలో లభించే ప్లాస్టిక్, ఇనుము, తదితర వస్తువులను విక్రయించాల్సి ఉంటుంది. ఆయా పంచాయతీల్లో చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నా.. అనేక చోట్ల సేంద్రీయ ఎరువులను తయారీ చేయడం లేదు. పొడి చెత్తలో లభించే వస్తువులను పవంచాయతీకి ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. మరోపక్క సేంద్రీయ ఎరువును కూడా స్థానికంగా రైతులకు విక్రయించి ఆదాయం రాబట్టుకోవాలని సూచించింది. కానీ ఈ లక్ష్యం ఎక్కడా నెరవేరడం లేదు.

కనిపించని ఎరువుల తయారీ..

ముత్తారం మండలంలో 14 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటిలో తయారుచేసిన ఎరువును స్థానికంగా రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీలకు అవసరమైన ఆదాయం రాబట్టుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ చాలా చోట్ల సేంద్రీయ ఎరువు తయారుచేయకపోవడంతో అసలు లక్ష్యం నెరవేరడం లేదు. గతంలో మండలంలోని లక్కారం గ్రామంలో జిల్లా కలెక్టర్ వస్తున్నారని తెలియడంతో గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ల తడి చెత్త కంపోస్టు కుండీలో వానపాములు వేసి నింపి ఉంచారు. కానీ ఇప్పటివరకు దాన్ని తీసి విక్రయించలేదు. మరోపక్క పొడి చెత్తలో సేకరించిన ప్లాస్టిక్ వస్తువులు, ఇనుము తదితర వస్తువులను ఎక్కడ విక్రయించాలో తెలియక పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేక గ్రామాల్లోకి రోజువారీగా వచ్చే చిరువ్యాపారులకు విక్రయిస్తున్నారు. దీంతో ఆదాయం కూడా అంతంత మాత్రంగానే వస్తోంది. మరికొన్ని చోట్ల పొడి చెత్తను కూడా వేరుచేయడం లేదని తెలుస్తోంది. ఇంకొన్ని గ్రామాల్లో గ్రామానికి దూరంలో రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో చెత్తను తగలబెడుతున్నట్లు తెలుస్తోంది. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వం ఆశించిన లక్ష్యం అసలు ఉద్దేశం నెరవేరడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మేము పార్టీకి విధేయులమే

రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్

న్యాయం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడికి ఫిర్యాదు


బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ - రామగిరి : తాము బీఆర్ఎస్ పార్టీకి విధేయులమే అని.. తమకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు శుక్రవారం రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్కకొమురయ్యగౌడ్ దంపతులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడితో వారు మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ తమను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ఎంపీపీగా ఎన్నికయింది మొదలు రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ అనే వ్యక్తి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, సామాజిక మాధ్యమాలలో మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్టు రాతలు రాసి పరువుకు భంగం కలిగించాడని అన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇన్‌చార్జి అయినా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. పైగా తాను ఎంపీపీగా ఎన్నికయ్యే ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన కాపురబోయిన శ్రీదేవిభాస్కర్ అనే అభ్యర్థికి తమవద్ద నుంచి పది లక్షల రూపాయలు ఇప్పించి ఆమెకు వైస్ ఎంపీపీ పదవి ఇచ్చారన్నారు. మిగతా బీఆర్ఎస్ పార్టీ ఎంపిటిసిలకు సైతం తలా రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, అందుకోసం తమనుంచి ఖాళీ చెక్కులను ఇప్పించారని తెలిపారు. తమకున్న ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన డబ్బులను వైస్ ఎంపీపీకి ఇచ్చామని, అదేవిధంగా పార్టీ కోసం పనిచేయడానికి కొంత ఖర్చు పెట్టుకున్నామనీ, మిగతా బీఆర్ఎస్ ఎంపీటీసీలకు ఇవ్వడానికి డబ్బు లేదని చెప్పినా వినకుండా ముగ్గురు ఎంపీటీసీలు తమపై చెక్ బౌన్స్ కేసులు వేయించారని తెలిపారు. దీనికి సంబంధించి పార్టీ ఇన్‌చార్జిగా సమస్యను పరిష్కరించాలని ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోలేదని వాపోయారు. వారు కేసు వాపసు తీసుకోకుంటే జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుందని బతిమిలాడగా ఈ విషయంలో జెడ్పీ చైర్మన్ ఫిబ్రవరి 2న మాట్లాడతానని పెద్దపల్లి జిల్లా పరిషత్ కార్యాలయానికి పిలిపించుకొని మహిళా ప్రజాప్రతినిధి అని సైతం చూడకుండా అసభ్య పదజాలంతో తిట్టడమే కాకుండా అన్ని రకాలుగా అణిచివేస్తానని హెచ్చరించారని ఆరోపించారు. ఆయన మాటలతో ప్రాణభయం ఉందనే విషయం అర్థమయయింది కాబట్టే ఈ విషయంలో తమ ఆత్మ గౌరవాన్ని చంపుకోలేక ప్రెస్‌మీట్ పెట్టి పూదరి సత్యనారాయణ, పుట్ట మధుతో మాకు ప్రాణభయం ఉందని ఆవేదనను తెలిపినట్టు చెప్పారు. అంతేకానీ ఎక్కడా పార్టీకి ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడే కదిరి కృష్ణను తీసుకువచ్చి నియోజకవర్గంలో బహుజనవాదం పేరుతో సదస్సులు నిర్వహించి ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకువెళ్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో బ్రాహ్మణిజం, బహుజనవాదం అంటూ ప్రజల్లో చీలికలు తీసుకువచ్చేలా సొంత ఎజెండాతో ముందుకు సాగుతున్నారు అన్నారు. అదేవిధంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలు లేకుండానే సొంత కార్యక్రమాలు అనేకం నిర్వహిస్తున్నారు. ఈ విషయాలన్నీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుడిని కోరారు. తమపై చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, అవసరమైతే పార్టీ పరంగా గానీ, మీరు వ్యక్తిగతంగా గానీ విచారణ చేసి ఏదైనా తప్పు చేశామని తెలిస్తే ఎలాంటి చర్యలైనా తీసుకోవాలన్నారు.

మోడల్ పాఠశాలలో కుక్కల బెడద..



నవతెలంగాణ - కొనరావుపేట

మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో కుక్కల బెడద నెలకొంది. ప్రధాన ద్వారం వద్ద కుక్కలు ఉండటంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. స్కూల్ యంత్రాంగం పర్యవేక్షణ లోపం కనబడుతుందని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 500 మంది విద్యార్థులు ఉండే స్కూల్ ఆవరణలో ఇలా కుక్కలు ఉండడం ప్రమాదం అని తెలిసినా నిర్లక్ష్యం వ్యవరించడం సరి కాదని అన్నారు.

హోంగార్డ్ కుటుంబానికి

రూ.5 లక్షల బీమా చెక్ అందజేత

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ మంథని యూనిట్‌కి చెందిన హోంగార్డ్ ఆర్.దేవేందర్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. సోషల్ సెక్యూరిటీ స్కీమ్‌లో భాగంగా ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 5లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి చేతులమీదుగా హోంగార్డు భార్య ఆర్.వరలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్, హోంగార్డ్స్ ఆర్ఐ విష్ణు ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

నవతెలంగాణ - మంథని



క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం మానసిక ఉల్లాసాన్ని పెంపొ ఒదిస్తాయని మంథని మున్సి పల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణాలు పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ - ముస్తాబాద్

మండలంలోని తుర్కపల్లె గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శుక్రవారం సిరిసిల్ల అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఆయనవెంట ఆర్అండ్‌బీ ఈఈ శ్యామ్‌సుందర్, డిప్యూటీ ఈఈ నాగరాజు, ఏఈ నరేందర్, తహసీల్దార్ మునీందర్, సర్పంచ్ కశోల్లా పద్మదుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో వంటల పోటీలు

నవతెలంగాణ - గోదావరిఖని : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వంటల పోటీలు నిర్వహించారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పలువురు స్వశక్తి మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో చిరు ధాన్యాలతో వివిధ రకాల వంటకాలు తయారు చేశారు. విజేతలను ఎంపిక చేయడానికి రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సుమన్‌రావు, నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారి రాయలింగు, సూపరింటెండెంట్ మనోహర్, అక్కౌంట్స్ అధికారులు అర్చన, నాగరాజు, మెప్మా పెద్దపల్లి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రజనీ మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. వంటల పోటీలలో పాల్గొన్న మహిళలకు మంగళవారం బహుమతులు ప్రదానం చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.

ఓబి కాంట్రాక్టు కార్మికుల బైక్ ర్యాలీ..

నవతెలంగాణ - గోదావరిఖని


మాట్లాడుతున్న జెఎసి నాయకులు

రామగుండం రీజియన్‌లోని సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, సమస్యల పరిష్కారానికి జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం 5వ రోజు కొనసాగింది. కాంట్రాక్ట్ యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరసనగ జెఎసి ఆధ్వర్యంలో 5వ ఇంక్లయిన్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ జీవో ప్రకారం కార్మికులకు న్యాయంగా రావల్సిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు కార్మికులకు మద్దతు తెలపాలన్నారు. సమస్య పరిష్కరించుకుంటే రాష్ట్ర స్థాయిలో అన్ని పార్టీల అధ్యక్షులను కలిసి సమ్మెకు మద్దతు కోరుతామని, కార్మిక జేఏసి ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలతో సమ్మెను ముందుకు తీసుకుపోతామని అన్నారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు కౌశిక హరి, బుర్ర తిరుపతి, వేల్పుల కుమారస్వామి, పూసాల తిరుపతి, ఎ.వెంకన్న, తోకల రమేష్, మద్దెల శ్రీనివాస్, ఎంఎ.గౌస్, శనిగల శ్రీనివాస్ తదితరులున్నారు. కార్మికుల సమ్మెకు బిజెపి పార్టీ నాయకులు పున్నం శశికుమార్, నిమ్మరాజుల రవి, సడవేని రాజు, మేకల మల్లేష్, మేకల శ్రీనివాస్, సంతోష్, సాయి, సందీప్, వినోద్ తదితరులు మద్దతు తెలిపారు.

ముగిసిన సివిల్ సర్వీసెస్ ట్రైనింగ్ అధికారుల టూర్

నవతెలంగాణ - మంథని



మంథని మండలం నాగారం గ్రామంలో వారం రోజులుగా జరుగుతున్న సివిల్ సర్వీసెస్ ట్రైనీ అధికారుల విలేజ్ స్టడీ టూర్ శుక్రవారం ముగిసింది. చివరి రోజు సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ బూడిద మల్లేష్‌కు విలేజ్ విసిట్ రిపోర్ట్ ఇచ్చారు. అన్ని శాఖల పని తీరుపై పరిశీలించిన విషయాలను సమావేశంలో వివరించి సలహాలు సూచనలను అందజేశారు. ముగింపు సమావేశం అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో సివిల్ సర్వీస్ ఆఫీసర్లు అభిషేక్ తివారి, జాగ్రతి గోయల్, అనిషా గోహర్, సుజిత్ పాదన్, లక్ష్మీనారాయణ వర్మ పేర్ల మీద మొక్కలు నాటారు. గ్రామంలోని రైతు వేదిక భవనంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థాయి ఉద్యోగులు, గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ బూడిద మల్లేష్, మంథని ఎంపీడీవో బి.రమేష్, ఎంపిఓ ఆరిఫ్ హుస్సేన్, ఏఈఓ స్రవంతి, కో ఆప్షన్ సభ్యుడు బి.రాజయ్య, పంచాయతీ కార్యదర్శి పల్లె అనిల్, ఉపసర్పంచ్ బెల్లంకొండ భాస్కర్‌రెడ్డి, వార్డు సభ్యులు బూడిద జైపాల్, మద్దెల మల్లేశ్వరి, దాసరి తార, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ప్రమాదకరంగా ముళ్ల పొదలు



నవతెలంగాణ - చదుర్తి : రోడ్ పక్కన ముళ్ల పొదలు ప్రమాదకరంగా మారాయి. రోడ్డుపైకి వస్తుండడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. మండలంలోని మూడపల్లి నుండి తిమ్మపూర్ వెళ్లే పంచాయతీరాజ్ రోడ్ పక్కన పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక పోవడంతో ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి. సంవత్సరం కిందట ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రమాదానికి గురై మరణించాడు. మూడపల్లి క్రాసింగ్ నుండి అనంతపల్లి, నర్సింగాపూర్, తిమ్మాపూర్ వెళ్లే మార్గంలో చెట్లు ఏపుగా పెరగడంతో వాహన దారులు ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

మల్కాపేటలో ఇంటింటా వైద్యం



నవతెలంగాణ - కొనరావుపేట : మండలంలో మల్కపేట గ్రామంలో చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన కళాశాల సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ రక్త పరీక్షలు నిర్వహించి వారికి అవసరం ఉన్న చికిత్స చేయించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ ఆరే లత, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - మంథని : హైదరాబాద్‌లో ఈ నెల 12న నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు పోస్టర్‌ను శుక్రవారం మంథనిలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ముదిరాజ్, సలహాదారు బురుగు శంకర్ గౌడ్, బత్తుల శంకర్, గొగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని కోరారు. మంథని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదులతో వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు డి.విజయ్ కుమార్, శ్రీహరి, జపతి రాజేశం, కట్కం శ్రీనివాస్, రఘోత్తమరెడ్డి, తీర్థాల కొమురయ్య మాట్లాడారు.

ఘనంగా అన్యువల్ డే వేడుకలు



నవతెలంగాణ - మంథని : మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో బిసి సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఘనంగా అన్యువల్ డే వేడుకలను నిర్వహించారు. ఆర్‌సిఓ గౌతమ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన కోసం పట్టుదలతో చదవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజన, డిసిఓ సుస్మిత, స్తంభంపల్లి ప్రిన్సిపాల్ రాజేశం, వెంకటాపూర్ ప్రిన్సిపాల్ నాగలత, ఉపసర్పంచ్ వెంకటస్వామి, సిఆర్‌పి మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ - గోదావరిఖని

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, భారతదేశంలో మహిళలకు మంచి ప్రాధాన్యత ఉందని కళాశాల ప్రిన్సిపాల్ కాజా జహీర్ అహ్మద్ అన్నారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక శారద నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళ అధ్యాపకులు, సిబ్బంది మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. కళాశాల మహిళలు ప్రిన్సిపాల్‌ను శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మహిళా అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు.

కలెక్టర్‌ను కలిసిన సింగరేణి ఆర్జీ-2 జీఎం

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను సింగరేణి ఆర్జీ-2 జీఎం ఏ.మనోహర్ శుక్రవారం కలెక్టరేట్‌లో కలిశారు. ఉపరితల గనుల విస్తరణలో భాగంగా ఏరియా ఓసీపీ-3 గనికి సంబంధించి పెద్దంపేట గ్రామానికి చెందిన భూసేకరణపై చర్చించారు. బొగ్గు అవసరాల దృష్ట్యా గ్రామానికి సంబంధించిన పాఠశాల, మిస్సింగ్ లిస్టకు సంబంధించి వివరాలను త్వరితగతిన పూర్తి చేసి బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని కోరారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జే.సునీత, సురేష్‌బాబు ఉన్నారు.

మహిళా సంఘాల రుణాలపై వడ్డీ రాయితీ చెల్లింపు



నవతెలంగాణ - ఇల్లంతకుంట : ఆదర్శ మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా స్వశక్తి సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న అనుసంధాన రుణాలపై చెల్లించిన వడ్డీ రాయితీ(వీఎల్ఆర్) శుక్రవారం అందించారు. కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్మన్ వేణు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . 2018-19, 2019-20 రెండు ఆర్థిక సంవత్సరాలకి సంబంధించి మండలంలోని 46 గ్రామ సంఘాలు 965 స్వశక్తి సంఘాలకు రూ.కోటీ 70లక్షలు వీవోఏలకు అందించారు. ఎంపీపీ ఊట్కూరి రమణారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, కట్టుబాట్లతో మహిళా సంఘాల నిర్వహణ తీరు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ రవికుమార్, ఎంపీడీవో మీర్జా, ఎంపీటీసీ వొగ్గు నర్సయ్య యాదవ్, ఏపీయంలు రాకేష్, వాణిశ్రీ, సీబీఓ ఆడిటర్లు ఆంజనేయులు, రాజు, హరికృష్ణ, మండల సమాఖ్య అధ్యక్షులు వనజ, మమత, సీసీలు రాంచంద్రారెడ్డి, వెంకటేశం, శంకర్, సదయ్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి

సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ



నవతెలంగాణ - సిరిసిల్ల : టాలెంట్ టెస్ట్‌లు విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. సిరిసిల్ల పట్టణం గీతనగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ బయాలజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్టిక్ లెవెల్ బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని గ్రంథాలయ శాఖ అధ్యక్షుడు ఆకునూరి శంకరయ్య, డీఈఓ రమేష్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ వీరవత్తిని కమలాకర్, విద్యానగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సెక్రటరీ అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యరేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఎస్సై రవిప్రసాద్




నవతెలంగాణ - రామగిరి : రామగుండం కమిషనరేట్ పరిధిలో శుక్రవారం ఎన్టిపిసి మిలీనియం హాల్లో బెస్ట్ వర్టికల్ ఫంక్షనింగ్ జనవరి నెలకు సంబంధించి రివార్డు మేళా రామగుండం సీపీ రెమా రాజేశ్వరి నిర్వహించారు. ఇందులో భాగంగా రామగిరి పోలీస్ స్టేషన్ నుంచి ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫంక్షనల్ వర్టికల్ విభాగంలో ఎస్సై కటికే రవిప్రసాద్ సీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

సిరిసిల్లలో సావిత్రిబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రధాన కూడలిలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సిరిసిల్ల డివిజన్ ఇన్‌చార్జి ఇల్లందుల ప్రకాష్, మండల అధ్యక్షుడు మట్ట నరేష్, పట్టణ అధ్యక్షుడు రుద్రవీణ సుజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన



నవతెలంగాణ - చందుర్తి : మండలంలోని రామన్నపేట గ్రామంలో శుక్రవారం నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య, ఎంపీడీవో రవీందర్, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచ్ దుమ్ము ఆనందం ఉన్నారు.


పోచమ్మ కొలుపు ఉత్సవం

నవతెలంగాణ - గోదావరిఖని : రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ చంద్రబాబు నాయుడు కాలనీలో శుక్రవారం పోచమ్మ కొలుపు కార్యక్రమాన్ని కార్పొరేటర్ సుమలతరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. భూదేవి సహిత బొడ్రాయి మహాలక్ష్మి, మైసమ్మ తల్లి, నాగులమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉత్సవానికి సహకరించిన విరాళా దాతలు మంచికట్ల దయాకర్, సాగి సంతోష్ రావులను కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమాసాంబ మూర్తి, శశికుమార్, రంగు రాయమల్లు, అన్నారపు సంపత్‌రెడ్డి, తదితరులున్నారు.

CHANGE OF NAME

I, **Mohammed Ali Khan Javeed Khan S/O Ayub Khan** R/O 9-6-283, J Circle, Ramnagar, Town & Dist Karimnagar-505001, T.S. Changed My Name As **Mohammed Ali Khan S/O Ayub Khan.**

SAWAN SABOO - 9440560256




కెరీర్ తొలి 100 : కామెరూన్ గ్రీన్ (114)

మొతెరా మైదానంలో సంప్రదాయ టెస్టు క్రికెట్ జోరు నడుస్తుంది!. బ్యాటర్లకు అనుకూలిస్తున్న పిచ్‌పై ఉస్మాన్ ఖవాజ (180), కామెరూన్ గ్రీన్ (114) శతకాల మోత మోగించారు. టెయిలెండర్లు సైతం పరుగుల వేటలో కదం తొక్కగా తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 480 పరుగుల భారీ స్కోరు సాధించింది. బదులుగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 36/0తో ఆడుతుంది. చివరి టెస్టును రక్తి కట్టించటం ఇప్పుడు భారత బ్యాటర్ల చేతుల్లోనే ఉంది. నేడు మనోళ్లు మెరిస్తే.. అహ్మదాబాద్ టెస్టు ఆసక్తికరంగా మారనుంది!.

బ్యాటర్లు మెరిస్తేనే!

- తొలి ఇన్నింగ్స్‌లో 444 పరుగుల వెనుకంజ
- భారత్ తొలి ఇన్నింగ్స్ 36/0
- ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 480/10
- కామెరూన్ గ్రీన్ కెరీర్ తొలి సెంచరీ
- ఆఫ్ స్పిన్నర్ అశ్విన్‌కు ఆరు వికెట్లు
- భారత్,ఆసీస్ నాల్గో టెస్టు రెండో రోజు



మారథాన్ ఇన్నింగ్స్ : ఉస్మాన్ ఖవాజ (180)

నవతెలంగాణ-అహ్మదాబాద్

జీవం లేని పిచ్‌పై ఆస్ట్రేలియా పరుగుల పండుగ చేసుకుంది. స్పిన్, సీమ్, పేస్‌కు ఏమాత్రం అనుకూలించని పిచ్‌పై ఆసీస్ టెయిలెండర్లు సైతం రాణించారు. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజ (180, 422 బంతుల్లో 21 ఫోర్లు) మారథాన్ ఇన్నింగ్స్‌కు తోడు కామెరూన్ గ్రీన్ (114, 170 బంతుల్లో 18 ఫోర్లు) కెరీర్ తొలి సెంచరీతో చెలరేగటంతో తొలి ఇన్నింగ్స్ ఆస్ట్రేలియా 480 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఐదో వికెట్‌కు ఖవాజ, కామెరూన్ 208 పరుగులు జోడించగా.. తొమ్మిదో వికెట్‌కు నాథన్ లయాన్ (34), టాడ్ మర్ఫీ (41) 70 పరుగులు జోడించారు. టీమ్ ఇండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ (6/91) ఆరు వికెట్ల ప్రదర్శనతో మాయ చేశాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 36/0తో శుభారంభం చేసింది. ఓపెనర్లు రోహిత్ శర్మ (17 బ్యాటింగ్), శుభ్‌మన్ గిల్ (18 బ్యాటింగ్) అజేయంగా ఆడుతున్నారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో మరో 444 పరుగుల వెనుకంజలో కొనసాగుతుంది.

తొలి సెషన్ : ఖవాజ, గ్రీన్ దూకుడు

రెండో రోజు తొలి సెషన్లో ఆస్ట్రేలియా ఏకపక్ష జోరు కనిపించింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు ఉస్మాన్ ఖవాజ, కామెరూన్ గ్రీన్ పరుగుల వేటలో దూకుడుగా ఆడారు. కామెరూన్ గ్రీన్ 8 బౌండరీలతో 67 బంతుల్లోనే అర్థ సెంచరీ అందుకున్నాడు. మరో ఎండ్‌లో ఉస్మాన్ ఖవాజ చెక్కుచెదరని ఏకాగ్రత భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలువగా.. కామెరూన్ గ్రీన్ దూకుడు చూపించాడు. తొలి రోజు చివరి సెషన్ ఉత్సాహం కొనసాగించిన ఈ జోడీ ఉదయం సెషన్లో ఏకంగా 92 పరుగులు పిండుకుంది. ఉదయం సెషన్లో సీమ్‌తో వికెట్లపై గురిపెట్టిన రోహిత్‌సేనకు నిరాశ తప్పలేదు. ఉస్మాన్ ఖవాజ సైతం 20 బౌండరీల సాయంతో 346 బంతుల్లో 150 పరుగుల మైలురాయి చేరుకున్నాడు. కామెరూన్ గ్రీన్, ఉస్మాన్ ఖవాజ దూకుడుతో తొలి సెషన్లో భారత్‌కు వికెట్ దక్కలేదు.



అశ్విన్‌కు ఆరు : రవిచంద్రన్ అశ్విన్ (6/91)

రెండో సెషన్ : అశ్విన్ మాయజాలం

లంచ్ విరామం అనంతరం టీమ్ ఇండియా మ్యాచ్‌లోకి వచ్చింది. ట్రంప్‌కార్డ్ అశ్విన్ మాయ చేయటం మొదలెట్టాడు. దీంతో ఈ సెషన్లో ఆస్ట్రేలియా మూడు వికెట్లు కోల్పోయింది. 16 ఫోర్లతో 143 బంతుల్లోనే శతకం బాదిన కామెరూన్ గ్రీన్.. కెరీర్‌లో తొలిసారి మూడంకెల స్కోరు అందుకున్నాడు. 60 ఓవర్ల పాటు క్రీజులో నిలిచిన ఖవాజ, గ్రీన్ జోడి 208 పరుగులు పిండుకుంది. ఈ ఇద్దరి ఇన్నింగ్స్‌లతో ఆస్ట్రేలియా ఓ మోస్తరు స్కోరు నుంచి భారీ స్కోరు సాధించింది. ఆసీస్‌ను ముందంజలో నిలిపిన ఈ జోడీని ఎట్టకేలకు అశ్విన్ విడదీశాడు. ఒకే ఓవర్లో కామెరూన్ గ్రీన్, అలెక్స్ కేరీ (0)లను అవుట్ చేసి భారత్‌కు ఊరట కలిగించాడు. మిచెల్ స్టార్క్ (6) సైతం అశ్విన్ మాయలో పడ్డాడు. రెండో సెషన్లో భారత్ మూడు వికెట్లు పడగొట్టగా, ఆస్ట్రేలియా 62 పరుగులు ఖాతాలో వేసుకుంది.

మూడో సెషన్ : అశ్విన్‌కు ఆరు వికెట్లు

టీ విరామం అనంతరం ఉస్మాన్ ఖవాజ (180) మారథాన్ ఇన్నింగ్స్‌కు తెర పడింది. అక్షర్ పటేల్ ఓవర్లో ఖవాజ ఎల్బీ అప్పీల్‌ను అంపైర్ తిరస్కరించాడు. సమీక్షకు వెళ్లిన భారత్ ఖవాజను డిఆర్‌ఎస్ సాయంతో పెవిలియన్‌కు చేర్చింది. ఖవాజ నిష్క్రమణతో ఆసీస్ కథ ముగిసిందని అనుకుంటే.. టెయిలెండర్లు తలనొప్పిగా మారారు. నాథన్ లయాన్ (34, 96 బంతుల్లో 6 ఫోర్లు), టాడ్ మర్ఫీ (41, 61 బంతుల్లో 5 ఫోర్లు) తొమ్మిదో వికెట్‌కు 70 పరుగులు జోడించారు. లయాన్ క్రీజులో సౌకర్యవంతంగా కనిపించాడు. మర్ఫీ ధనాధన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. ఈ ఇద్దరి కథకు తెరదించిన అశ్విన్.. ఆరు వికెట్ల ప్రదర్శన పూర్తి చేశాడు. 167.2 ఓవర్లలో 480 పరుగుల వద్ద ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది.

ఓపెనర్ల శుభారంభం : రెండో రోజు చివరి సెషన్‌లో సైతం పిచ్ నుంచి బౌలర్లకు ఎటువంటి అనుకూలత కనిపించలేదు. టీమ్ ఇండియా ఓపెనర్లు సహజంగానే స్వేచ్ఛగా, దూకుడుగా ఆడారు. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (18 బ్యాటింగ్, 27 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) దూకుడు ప్రదర్శించాడు. నాథన్ లయాన్‌పై క్రీజు బయటకు వచ్చి భారీ సిక్సర్ బాదాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (17 బ్యాటింగ్, 33 బంతుల్లో 2 ఫోర్లు) సాధికారిక ప్రదర్శన చేశాడు. ఓపెనర్లు నిలకడగా రాణించటంతో తొలి ఇన్నింగ్స్‌లో 10 ఓవర్లలో భారత్ 36 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : హెడ్ (సి) జడేజా (బి) అశ్విన్ 32, ఖవాజ (ఎల్బీ) అక్షర్ 180, లబుషేన్ (బి) షమి 3, స్మిత్ (బి) జడేజా 38, హ్యాండ్స్‌కాంబ్ (బి) షమి 17, కామెరూన్ (సి) భరత్ (బి) అశ్విన్ 114, అలెక్స్ (సి) అక్షర్ (బి) అశ్విన్ 0, స్టార్క్ (సి) అయ్యర్ (బి) అశ్విన్ 6, లయాన్ (సి) కోహ్లి (బి) అశ్విన్ 34, మర్ఫీ (ఎల్బీ) అశ్విన్ 41, కునేమాన్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలటు : 15, **మొత్తం : (167.2 ఓవర్లలో ఆలౌట్) 480.**

వికెట్ల పతనం : 1-61, 2-72, 3-151, 4-170, 5-378, 6-378, 7-387, 8-409, 9-479, 10-480.

బౌలింగ్ : షమి 31-3-134-2, ఉమేశ్ 25-2-105-0, అశ్విన్ 47.2-15-91-6, జడేజా 35-5-89-1, అక్షర్ 28-8-47-1, అయ్యర్ 1-0-2-0.

భారత్ తొలి ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ బ్యాటింగ్ 17, శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ 18, ఎక్స్‌ట్రాలు : 1, **మొత్తం : (10 ఓవర్లలో) 36.**

బౌలింగ్ : మిచెల్ స్టార్క్ 3-1-7-0, కామెరూన్ గ్రీన్ 2-0-11-0, నాథన్ లయాన్ 3-0-14-0, మాథ్యూ కునేమాన్ 2-0-3-0.

వికెట్ల వేటలో మాయగాడు

టీమ్ ఇండియా ట్రంప్‌కార్డ్, ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మరో ఘనత సాధించాడు. ఆస్ట్రేలియాతో అహ్మదాబాద్ టెస్టులో ఆరు వికెట్లు పడగొట్టిన అశ్విన్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల ప్రదర్శనతో అశ్విన్ ఈ ఘనత సొంతం చేసుకున్నాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అశ్విన్ 28.10 సగటు, 2.71 ఎకానమీతో 113 వికెట్లు పడగొట్టాడు. ఈ ట్రోఫీలో అశ్విన్ అత్యుత్తమ గణాంకాలు 7/103. అహ్మదాబాద్ టెస్టులో అశ్విన్ 91 పరుగులకు 6 వికెట్లు పడగొట్టి మరో ఉత్తమ ప్రదర్శన చేశాడు. ట్రావిశ్ హెడ్ (32), కామెరూన్ గ్రీన్ (114), అలెక్స్ కేరీ (0), మిచెల్ స్టార్క్ (6), నాథన్ లయాన్ (34), టాడ్ మర్ఫీ (41) వికెట్లను అశ్విన్ ఖాతాలో వేసుకున్నాడు. ఆసీస్ స్పిన్నర్ నాథన్ లయాన్ సైతం 113 వికెట్లు పడగొట్టినా.. అతడు 26 మ్యాచుల్లో 31.92 సగటు, 3.09 ఎకానమీతో సాధించటంతో రెండో స్థానానికి పరిమితమయ్యాడు. భారత స్పిన్ దిగ్గజాలు అనిల్ కుంబ్లే (111), హర్భజన్ సింగ్ (95), రవీంద్ర జడేజా (85) ఈ జాబితాలో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. టాడ్ మర్ఫీ వికెట్‌తో ఐదు వికెట్ల ప్రదర్శన పూర్తి చేసిన అశ్విన్.. ఆ ఘనతను కెరీర్‌లో 32వ సారి సాధించాడు. స్వదేశంలో 26వ సారి ఐదు వికెట్ల ప్రదర్శనతో అనిల్ కుంబ్లే (25) రికార్డును అధిగమించాడు. తాజా సిరీస్‌లో 24 వికెట్లు కూల్చిన అశ్విన్.. వికెట్ల వేటలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

శ్రీలంక ముందంజ

- న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ 162/5



క్రైస్ట్‌చర్చ్ : న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో లంకేయులు కదం తొక్కుతున్నారు. బ్యాటర్ల సమిష్టి ప్రదర్శనలతో తొలి ఇన్నింగ్స్‌లో 355 పరుగుల భారీ స్కోరు సాధించిన శ్రీలంక.. పేసర్ల మెరుపులతో ఆతిథ్య జట్టుపై ఆధిపత్యం చెలాయిస్తోంది. పేసర్లు ఫెర్నాండో (2/42), లహిరు కుమార (2/34) నిప్పులు చెరగటంతో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 162/5తో ఎదురీదుతోంది. ఓపెనర్లు టామ్ లేథమ్ (67, 144 బంతుల్లో 7 ఫోర్లు), డెవాన్ కాన్వే (30, 88 బంతుల్లో 2 ఫోర్లు) తొలి వికెట్‌కు 67 పరుగులతో శుభారంభం అందించినా.. మిడిల్ ఆర్డర్‌ను లంక పేసర్లు వణికించారు. కేన్ విలియమ్సన్ (1), హెన్రీ నికోల్స్ (2), టామ్ బ్లండెల్ (7)లు స్వల్ప స్కోర్లకే నిష్క్రమించారు. డార్లీ మిచెల్ (40 బ్యాటింగ్, 89 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), మైకెల్ బ్రాస్‌వెల్ (9 బ్యాటింగ్) అజేయంగా ఆడుతున్నారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో మరో 193 పరుగుల వెనుకంజలో నిలిచింది.

నిధులు సమంగా పంచాలి!

- ఐసీసీకి ఎంసీసీ సూచన

దుబాయ్ : అంతర్జాతీయ క్రికెట్‌లో ఆరోగ్యకర వాతావరణం నెలకొల్పేందుకు నిధుల పంపకం సమంగా ఉండాలని ఎంసీసీ (ది మెర్లీబోన్ క్రికెట్ క్లబ్) సూచించింది. దుబాయ్‌లో సమావేశమైన ఎంసీసీ ప్రపంచ క్రికెట్ కమిటీ (డబ్ల్యూసీసీ) ఐసీసీకి సూచనలు చేసింది. సౌరవ్ గంగూలీ, అలస్టర్ కుక్, కుమార ధర్మసేన, జస్టిన్ లాంగర్, రమీజ్ రాజా, కుమార సంగక్కర, గ్రేమ్ స్మిత్‌లు హాజరైన ఈ సమావేశానికి మైక్ గాటింగ్ అధ్యక్షత వహించారు. ' ప్రపంచ క్రికెట్ ఇప్పుడు క్రాస్‌రోడ్స్‌కు చేరుకుందని డబ్ల్యూసీసీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. అంతర్జాతీయ క్రికెట్, ఫ్రాంచైజీ క్రికెట్ మధ్య ఆరోగ్యకర వాతావరణం ఉండేందుకు ఐసీసీ జోక్యం అవసరం. కొన్ని చోట్ల సంప్రదాయ టెస్టు క్రికెట్‌కు విపరీత ఆదరణ ఉండగా.. మరికొన్ని చోట్ల పరిస్థితి భిన్నంగా ఉంది. సంప్రదాయ టెస్టు క్రికెట్, ఆధునిక గ్లోబల్ ఫ్రాంచైజీ క్రికెట్ కలిసి వృద్ధి చెందేందుకు తగిన చర్యలు అవసరమని' ఎంసీసీ డబ్ల్యూసీసీ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రపంచ క్రికెట్‌లో నిధులను సభ్య దేశాలకు సమానంగా పంచాలని సూచించిన కమిటీ.. అది ఏ రూపంలో, ఏ విధానంలో జరగాలనే అంశంలో స్పష్టత ఇవ్వలేదు.

నవచిత్రం



రాహుల్ రామకృష్ణ, నవ్యస్వామి

ప్రతి కుటుంబం చూడాల్సిన సినిమా

నరేష్, రాహుల్ రామకృష్ణ, నవ్య స్వామి, సురభి ప్రభావతి, గంగవ్వ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'ఇంటింటి రామాయణం'. ఈ చిత్రానికి సురేష్ నరెడ్ల దర్శకత్వం వహించారు. సూర్యదేవర నాగవంశీ, మారుతి టీమ్ సమర్పణలో ఐవీవై ప్రొడక్షన్స్ నిర్మించిన కుటుంబ కథా చిత్రమిది. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ యిన్నమూరి నిర్మాతలు. ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.

ఈ నేపథ్యంలో చిత్ర బృందం శుక్రవారం విలేకర్ల సమావేశంలో చిత్ర విశేషాలను షేర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, ' మొదట దీన్ని డిజిటల్ సినిమాగానే ప్రారంభించాం. అవుట్ పుట్ చూసిన తరువాత థియేటర్‌లో ఆడుతుందన్న నమ్మకంతో విడుదల చేస్తున్నాం. నా స్నేహితులు నిర్మాతలుగా పరిచయం అవుతున్న ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.

'దర్శకుడు సురేష్ రాసుకున్న కథ ఇది ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికి కనెక్ట్ అయ్యే కథ. ఇతర భాషల్లో విడుదల చేసినా ఈ సినిమాకి ఖచ్చితంగా ఆదరణ లభిస్తుంది. సినిమా చాలా బాగా వచ్చింది' అని దర్శకుడు మారుతి చెప్పారు.


'ప్రాంతాలకు, భేదాలకు భిన్నంగా ఉన్న సిసలైన కల్మషం లేని సినిమా ఇది. మన మనస్తత్వాలను, మన మనోభావాలను చాలా అలవోకగా, చాలా సులభంగా చూపిస్తూ మా నుంచి మంచి మంచి నటనను రాబట్టుకున్నారు దర్శకుడు' అని రాహుల్ రామకృష్ణ చెప్పారు.

నటి నవ్యస్వామి మాట్లాడుతూ, 'నా కల నిజమైన సమయం ఇది. టెలివిజన్‌లో చేస్తున్నప్పుడు సినిమాలు చేయాలి అనుకునేదానిని. ఇంతమంచి సినిమాలో అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. నన్ను నమ్మి నాకు ఈ అవకాశమిచ్చిన దర్శక,నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ సినిమా ఖచ్చితంగా విజయం సాధిస్తుందనే నమ్మకం నాకుంది' అని అన్నారు.

ఈ చిత్రాన్ని ఆహా ఒరిజినల్ ఫిల్మ్‌గా తీశాం. అయితే ఇంతమంచి సినిమాని ప్రేక్షకులకు థియేటర్ అనుభూతి కలిగిస్తే బాగుంటుందని వంశీ, మారుతి సూచించడంతో ఇది సాధ్యమైంది. ఇది ప్రతి కుటుంబం చూడాల్సిన సినిమా. కళ్యాణి మాలిక్, కాసర్ల శ్యామ్ చాలా మంచి పాటలు ఇచ్చారు. మట్టి వాసన నచ్చే ప్రతి ఒక్కరికీ నచ్చే సినిమా ఇది.

- దర్శకుడు సురేష్ నరెడ్ల

భీష్మ పర్వం మొదలైంది



చేతన్ చేను

'రాజు గారి గది', 'మంత్ర 2', 'విద్యార్థి', 'జెంటిల్‌మేన్ 2 ' ఫేమ్ చేతన్ చేను కథానాయకుడిగా నూతన దర్శకుడు ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం 'భీష్మ పర్వం'. ప్రేమ్ కుమార్, చేతన్ చేను నిర్మిస్తున్న ఈ చిత్ర పూజా కార్యక్రమం శుక్రవారం గ్రాండ్‌గా జరిగింది. ఈ పూజ కార్యక్రమానికి నిర్మాత బెక్కం వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. ఎర్రవెల్లి భాస్కర్, ఎర్రవెల్లి ప్రవీణ్, తరుణ్ భాస్కర్, జయశంకర్ కెమెరా స్విచ్ ఆన్ చేసారు. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం కోసం రామోజీ ఫిలిం సిటీ దగ్గర్లో 40 అడుగుల కాళీ మాత సెట్ వేసి, వంద మంది ఫైటర్లతో భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. పీఎంకే ఇంటెర్నేషనల్స్, చేతన్ చేను ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో రోషిని సహెూతా కథానాయిక. అనూప్ శర్మ విలన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: విష్ణు విహారి, డీఓపీ: ఈశ్వర్ ఆదిత్య, ఎడిటర్: అమర్ రెడ్డి, లిరిక్స్: అనిరుధ్, ఆర్ట్: ఆనంద్, స్టంట్స్: జాషువా మాస్టర్.

సరికొత్త కాంబినేషన్




కమల్‌హాసన్, శింబు

శింబు కథానాయకుడిగా కమల్ హాసన్ రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ ఎస్‌టిఆర్48 చిత్రాన్ని అనౌన్స్ చేసింది. కమల్ హాసన్, ఆర్.మహేంద్రన్ నిర్మించనున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం దేశింగ్ పెరియసామి.

'కన్నుమ్ కన్నుమ్ కొళ్లైయాడితాల్' విజయం తర్వాత పెరియసామి మరో అద్భుతమైన కథతో వస్తున్నారు. ఇది రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ 56వ ప్రొడక్షన్. కమల్ హాసన్ కథానాయకుడిగా, మణిరత్నం దర్శకత్వంలో కెహెచ్ 234, అలాగే రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన శివకార్తికేయన్, సాయి పల్లవి నటిస్తున్న సోనీ పిక్చర్స్‌తో పాటు ఆర్‌ఎఫ్‌ఐ51తో సహా అద్భుతమైన చిత్రాలు వరుసలో ఉన్నాయి.

ఈ సందర్భంగా దర్శకుడు, నిర్మాత కమల్ హాసన్ మాట్లాడుతూ, 'శ్రేష్ఠమైన చిత్రాలను అందించడం రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ లక్ష్యం. గత 40 ఏళ్లుగా మా సామర్థ్యాల మేరకు దీన్ని చేస్తున్నాం. మనలాంటి లక్ష్యాలను సాధించే వ్యక్తుల కోసం మేం ఒక వేదికను అందించాలనుకుంటున్నాం. పరిశ్రమలో విజయం సాధించడం మాకు చాలా ముఖ్యం. శింబు, దేశింగ్ పెరియసామి టీమ్‌కి ఆల్ ది బెస్ట్' అని చెప్పారు.

డబ్బులు తీసుకుని పొగుడుతున్నారా?



కె.రాఘవేంద్రరావు

ఆస్కార్ కోసం 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్ర బృందం రూ.80 కోట్లు ఖర్చు చేసిందని, ఆ బడ్జెట్ తాను కనీసం 8 సినిమాలు తీస్తానంటూ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలపై దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆర్‌ఆర్‌ఆర్' ఆస్కార్ ప్రమోషన్స్‌ను ఉద్దేశిస్తూ తమ్మారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. ప్రపంచ వేదికపై మన తెలుగు సినిమా సత్తా చాటుతున్నందుకు గర్వపడాలన్నారు. సరైన సమాచారం లేకుండా ఖర్చుల గురించి ఎలా కామెంట్స్ చేస్తారని రాఘవేంద్రరావు ప్రశ్నించారు. 'తెలుగు సినిమా, సాహిత్యం, దర్శకుడు, నటీనటులకు మొదటిసారి ప్రపంచ వేదికలపై వస్తోన్న పేరు ప్రఖ్యాతులు చూసి గర్వపడాలి. అంతేకానీ రూ.80 కోట్లు ఖర్చు అంటూ చెప్పడానికి మీ దగ్గర అకౌంట్స్ ఏమైనా ఉన్నాయా?, జేమ్స్ కామెరూన్, స్టీవెన్ స్పీల్‌బర్గ్ వంటి దిగ్గజ దర్శకులు డబ్బులు తీసుకుని మన సినిమా గొప్పతనాన్ని పొగుడుతున్నారని మీ ఉద్దేశమా?' అంటూ దర్శకేంద్రుడు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. తమ్మారెడ్డి వ్యాఖ్యలపై రాఘవేంద్రరావుతోపాటు నాగబాబు, ఇంకా పలువురు సినీ ప్రముఖులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాలయ్య సరసన..!



బాలకృష్ణ



శ్రీ లీల

నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఎన్‌బికె 108 వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

వరుస హిట్లతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ఈ సినిమాలో చాలా కీలకమైన పాత్రను పోషిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్‌లో ఆమె జాయిన్ అయ్యారు.

ఈ సందర్భంగా శ్రీలీల, బాలకృష్ణ చేయి పట్టుకున్నట్లుగా ఉన్న ఓ స్టిల్‌ని మేకర్స్ విడుదల చేశారు మేకర్స్. ఈ షెడ్యూల్లో ప్రధాన తారాగణంపై కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. మునుపెన్నడూ చూడని పాత్రలో బాలకృష్ణ నటిస్తున్నారు. సినిమాలో ఆయన డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. బాలకృష్ణ మార్క్ యాక్షన్, మాస్ ఎలిమెంట్స్, అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి. బాలకృష్ణ గత రెండు సినిమాలకు సంగీతం అందించిన తమన్ ఈ చిత్రానికీ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, నిర్మాతలు: సాహు గారపాటి, హరీష్ పెద్ది, డీవోపీ: సి రామ్ ప్రసాద్, ఎడిటర్: తమ్మి రాజు, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ ఫైట్స్: వి వెంకట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్.కృష్ణ.

మూడు తరాల సంఘర్షణ



మంజీరా రెడ్డి, సాత్విక్ వర్మ

సాత్విక్ వర్మ, జాక్ రాబిన్‌సన్, మంజీరా రెడ్డి, అమీర్తా హాల్డర్ నటీనటులుగా రూపొందుతున్న చిత్రం 'చిక్లెట్స్'. శ్రీనివాసన్ గురు సమర్పణలో యస్ యస్ బి ఫిల్మ్స్ పతాకంపై ముత్తు.యం దర్శకత్వంలో శ్రీనివాసన్ గురు తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, విడుదలకు సిద్ధమైన సందర్భంగా ఈ చిత్రంలోని రెండవ పాట 'నా ఆశే.. వేవే..లు.'ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సినిమాకు బాలమురళి బాలు చక్కని సంగీతం అందించారు. అందరికి అర్థమయ్యే పదాలతో వనమాలి రాసిన లిరిక్స్‌కు సింగర్ సౌమ్య మాధవనన్ చాలా చక్కగా ఆలపించారు. 'నా ఆశే.. వేవే..లు.. వినవా యే..'మిటో.. నే.. వెతికా..ఇన్నాళ్లు..' లాంటి లిరిక్స్ ఖచ్చితంగా యూత్‌ను ఆకట్టుకుంటాయి. ఈ సందర్భంగా నిర్మాత శ్రీనివాసన్ గురు మాట్లాడుతూ, 'నా ఆశే.. పాట వింటుంటే చాలా క్లాసీగా, ఇంట్రెస్టింగా, చాలా కొత్తగా అనిపిస్తుంది. ఈ పాటకు దస్తా అందించిన కొరియోగ్రఫీ అద్భుతంగా ఉంది. డి ఓ పి కోలాంచి కుమార్ ఈ సినిమాకు చక్కటి విజువల్స్ ఇచ్చాడు. ఈ సాంగ్ విడుదలైన అతి తక్కువ సమయంలోనే ప్రేక్షకుల నుండి హ్యూజ్ రెస్పాన్స్ రావడం చాలా సంతోషంగా ఉంది. 90 జనరేషన్ పిల్లలకు, 2కె జనరేషన్ పిల్లలకు ఉన్న డిఫరెన్స్ ఏంటి?, అలాగే పిల్లలకు పేరెంట్స్‌కు మధ్య జరుగుతున్నటు వంటి సంఘర్షణ ఏంటి అనేది మా సినిమాలో చూపించాం. ఇందులో లవ్, ఎంటర్టైన్మెంట్, పేరెంట్స్ ఎమోషన్ ఇలా అన్ని వర్గాల వారికి నచ్చే విధంగా మంచి మెసేజ్ ఉండేలా తెరకెక్కిన ఈ చిత్రం చూసిన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా నచ్చుతుంది' అని తెలిపారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.